శుక్రవారం 14 ఫిబ్రవరి 2025


https://www.telugudesam.org






# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

"ఈ పిల్ల సైకో చాలా పెద్ద తప్పు చేశాడు... దేవాలయం లాంటి గన్నవరం తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై దాడిచేశాడు... ఏకంగా ఆ ఆఫీసును తగలబెట్టాడు, అతని గెలుపుకోసం పనిచేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై దొంగకేసులు బనాయించి జైలుకు పంపాడు... ఆ పిల్ల సైకోకి భయం పరిచేయం చేసే బాధ్యత నాది"

*- గన్నవరం యువగళం సభలో యువనేత నారా లోకేష్ (22-8-2023).*

# మనిషి కాదు... మానవ మృగం!



6లో...




కన్నతల్లి లాంటి తెలుగుదేశం పార్టీ అతడికి రాజకీయ భిక్ష పెట్టి రెండుసార్లు ఎమ్మెల్యేని చేసింది. ఉచ్చనీచాలు మరిచిన ఆ నీచుడు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దాడు. తాడేపల్లి ప్యాలెస్ సైకో అండతో నరరూప రాక్షసుడిగా మారాడు. తనకు రాజకీయ భిక్ష పెట్టిన దేవాలయం లాంటి టిడిపి కార్యాలయంపైనే ముష్కరమూకలతో దాడికి దిగి, పెట్రోలు పోసి తగులబెట్టించాడు. తులసీవనం లాంటి గన్నవరంలో గంజాయి మొక్కగా మారిన ఆ పిల్ల సైకో పాపం పండింది. పార్టీ కార్యాలయంపై దాడి ఘటనలో ప్రధాన సాక్షిగా ఉన్న సత్యవర్ధన్ పైనే బెదిరింపులకు దిగాడు. పక్కా ఆధారాలతో పోలీసులు వలపన్నారు. చేయాల్సిన తప్పుడు పనులన్నీ చేసిన ఆ సైకోకి ఎట్టకేలకు బెజవాడ పోలీసులు అరదండాలు వేశారు. గన్నవరంలో అయిదేళ్లపాటు అరాచక పర్వానికి తెరలేపిన మానవమృగం వల్లభనేని వంశీ అక్రమాల పుట్టను మీ ముందుకు తెస్తోంది చైతన్యరథం.

- దేవాలయం లాంటి పార్టీ ఆఫీసును తగలబెట్టిన నీచుడు
- సెటిల్మెంట్లు, భూదందాలే పెట్టుబడి...
- ఎయిర్ పోర్టు భూములనూ తన్నేసిన ఘనుడు
- బ్రహ్మలింగం చెరువు తవ్వకాలపై హైకోర్టు చీవాట్లు
- పోలవరం కాల్వగట్లను వదలని అక్రమార్కుడు
- భూకబ్జాల నుంచి క్యాసినోల దాకా...
- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వంశీ అరాచకాలు

# పాపం పండింది..!

## అరాచకశక్తి వల్లభనేని వంశీ అరెస్ట్


- ఒక నేరం నుంచి తప్పించుకునేందుకు మరో ఘోర నేరం
- కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు
- హైదరాబాద్‌లో అరెస్ట్, విజయవాడ తరలింపు
- కృష్ణలంక పీఎస్‌లో 8 గంటలు విచారణ
- వైద్య పరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరు



పాపం పండింది. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన రాజకీయ మృగం ఆటకు తెరపడింది. ఏ నీడన రాజకీయ బతుకు వెతుక్కున్నాడో అదే నీడకు నిప్పుపెట్టిన పాపపంకిలం.. అగ్నికీలలై అరెస్ట్‌కు దారితీశాయి. ఔను! మనిషి ప్రవర్తనను మర్చిపోయి.. పెత్తందారును సంతృప్తిపర్చడానికి 'రాజకీయ మృగం' అవతారమెత్తిన వల్లభనేని వంశీ అరెస్టయ్యాడు. మైనింగ్ అక్రమాలు.. మహిళలపై దాడులు.. కేసినో ఘోరాలు వికటించి.. 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) రూపంలో దుర్మార్గుడిపై దాడికి ఉపక్రమించాయి. వంద గొడ్లను తిన్న రాబంధు ఒక్క గాలివానకు కుప్పకూలినట్టు.. అంతలేనన్ని నేరాలకు పాల్పడిన వంశీ - కంప్యూటర్ ఆపరేటర్ పెట్టిన కేసులో అడ్డంగా దొరికిపోయాడు. కిందపడినా మీదమాట మాట్లాడే విషపు తునక వైసీపీ సిద్ధాంతాన్ని పూర్తిగా పుణికిపుచ్చుకున్న వంశీ -పోలీస్ అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికి చివరి వరకూ ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. తల్లిలాంటి తెదేపాకు చేసిన ద్రోహం.. అక్రమార్జన కోసం ప్రజల ఉసురు పోసుకున్న వైనం -వెరసి వంశీ బతుకు జైలు ఊచల వెనక్కెళ్లింది. ఇది భౌతికంగా వంశీ అరెస్టేమోగానీ.. మానసికంగా వైసీపీకి చాచికొట్టిన చెప్పు దెబ్బ! సాగినంతకాలం సాగొచ్చేమోగానీ.. చట్టం కన్నెర్ర చేస్తే కింకరుల కథ ముగిసిపోతుందని చెప్పడానికి వల్లభనేని వంశీ అరెస్ట్ ఫస్ట్ చాప్టర్! ఇంక ఎవరెవరి చాప్టర్లు ఎక్కడెక్కడ ముగుస్తాయో కాలం నిర్ణయించక మానదు!!

>>>5లో..

# కాలహరణాన్ని సహించను



- నిర్దేశిత సమయానికి ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిందే
- అన్ని అనుమతులు, నిధులున్న ప్రాజెక్టుల్లో జాప్యాన్ని సహించను
- 2027జూన్ లక్ష్యంగా పోలవరాన్ని పరుగులు పెట్టించండి..
- అప్పటికి ఉత్తరాంధ్ర సుజల స్రవంతినీ అదుబాటులోకి తేవాలి
- భూగర్భ జలాల పెంపు నా కల..
- సాకార ప్రణాళికకు నాలుగు శాఖల మంత్రులతో కమిటీ
- జాప్యమైన వెలుగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక ఫోకస్ పెట్టండి
- జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

- వివరాలు 2లో...



# ఏపీ.. వెరీ హ్యాపీ!

- పర్యాటకులకు ఇదే భావన కలిగించాలి
- టూరిజంలో 20శాతం వృద్ధి రేటు సాధించాలి
- టెంట్ సిటీలుగా గండికోట, సూర్యలంక, లంబసింగి
- టూరిజం, కల్చరల్ రంగాల్లో ఈవెంట్ క్యాలెండర్ ప్రకారం కార్యక్రమాలు
- పర్యాటకశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

- వివరాలు 3లో..

# కాలహరణాన్ని సహించను

- నిర్దేశిత సమయానికి ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిందే
- అన్ని అనుమతులు, నిధులున్న ప్రాజెక్టుల్లో జాప్యాన్ని సహించను
- 2027జూన్ లక్ష్యంగా పోలవరాన్ని పరుగులు పెట్టించండి..
- అప్పటికి ఉత్తరాంధ్ర సుజల స్రవంతినీ అదుబాటులోకి తేవాలి
- భూగర్భ జలాల పెంపు నా కల..
- సాకార ప్రణాళికకు నాలుగు శాఖల మంత్రులతో కమిటీ
- జాప్యమైన వెలుగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక ఫోకస్ పెట్టండి
- జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో లక్ష్యాలమేర పనులు జరగాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి తీరని ద్రోహం చేసిందని, వాటిని సరిదిద్ది, రైతులకు సాగునీరు అందించాలంటే లక్ష్యాలను చేరుకునేలా వేగంగా పనులు జరగాలన్నారు. ముఖ్యంగా పోలవరం వంటి భారీ ప్రాజెక్టుల్లో ఈ రోజుకు ఎంత పని జరగాలి? ఈ నెలకు ఎంతపని జరగాలనేది? లక్ష్యంగా పెట్టుకుని ఆమేరకు పనులు పూర్తయ్యాయా లేదా అనేది సమీక్షించుకోవాలని సీఎం సూచించారు. నిర్దేశిత లక్ష్యాలమేర పనులు జరగకపోతే ఇటు అధికారులు, అటు కాంట్రాక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. అనుమతులుండి, నిధుల సమస్యలేని ప్రాజెక్టుల్లో జాప్యాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్ శాఖపై గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నిర్మాణంలోవున్న వివిధ సాగునీటి ప్రాజెక్టుల పనులు, కొత్తగా చేపట్టే ప్రాజెక్టులను సీఎం సమీక్షించారు. ముందుగా పోలవరం పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. మొత్తం 1379 మీటర్ల డయాఫ్రం వాల్ నిర్మాణం జరగాల్సి ఉందని... గత నెల ప్రారంభమైన డయాఫ్రం వాల్ పనుల్లో ఇప్పటి వరకు 35 మీటర్లు పూర్తైందని, ఇంకా 1344 మీటర్లు పూర్తి చెయ్యాల్సి ఉందని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ కనెక్టివిటీ పనుల్లో కొంత జాప్యం జరిగిందని అధికారులు చెప్పగా.... పనులు వేగవంతం చేయాలని, వచ్చే సమీక్షనాటికి ప్రోగ్రెస్ కనిపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పోలవరం కాల్వల సామర్థ్యం విషయంలో మొదట ఎంత సామర్థ్యంతో (17500 క్యూసెక్కులు) డిజైన్ చేశారో.. అంత సామర్థ్యంమేర నిర్మాణం చేపట్టాలని సీఎం సూచించారు. అనుమతులు, నిధులున్న పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరగాలని ఆదేశించారు. 2027 జూన్‌నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు జరగాలన్నారు. ఏ కారణాల చేతనైనా 2027 జూన్‌నాటికి పనులు పూర్తి కాకపోతే... 2027 డిసెంబర్‌కు ఖచ్చితంగా పనులు పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసి విశాఖకు జలాలు తీసుకువెళ్లే సమయానికి.... ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు అందుబాటులోకి రావాలని... తద్వారా గోదావరి నీటిని ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు మళ్లించే అవకాశం లభిస్తుందని సీఎం వివరించారు. చింతలపూడి లిఫ్ట్ పనులకు సంబంధించి కోర్టుల్లో ఉన్న సమస్యలు పరిష్కరించి పనులు గాడిన పెట్టాలన్నారు. వెలిగొండ విషయంలో జరుగుతున్న జాప్యంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నా చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని... ఆ ప్రాంత అవసరాలు గుర్తించి 2014-19 మధ్యలో అత్యంత ప్రాధాన్యమిచ్చి పనులు ముందుకు తీసుకువెళ్లానని గుర్తు చేశారు. కానీ తరువాత వచ్చిన ప్రభుత్వం డ్రామాలు చేసి పూర్తికాని ప్రాజెక్టుకు ప్రారంభోత్సవాలు చేసింది.. దీనివల్ల ఆ ప్రాంత వాసులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. 25 ఏళ్ల క్రితం అనుకున్న ప్రాజెక్టు నేటికీ పూర్తికాకపోవడం బాధాకరమని వ్యాఖ్యానిస్తూ.. ప్రాజెక్టుపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన మోసాలను కూడా ప్రజలకు వివరించి... మనం ఎలా న్యాయం చెయ్యబోతున్నామో చెప్పాలన్నారు. అధికారులు ఈ ప్రాజెక్టు పూర్తిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తాను కూడా ఈ ప్రాజెక్టును సందర్శించి త్వరితగతిని ప్రాజెక్టు పూర్తికి చర్యలు చేపడతానని సీఎం అధికారులకు సూచించారు.

## పోలవరం- బనకచర్ల కార్పొరేషన్

రాష్ట్రాన్ని కరవురహితంగా మార్చే పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పట్టాలెక్కించాలని సీఎం అన్నారు. పోలవరం -బనకచర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. దీనిపై కసరత్తు చేయాలని ఆదేశించారు. నిధుల సమీకరణకు కేంద్రంతో చర్చిస్తున్నామని... దీనిపై పలు ఆలోచనలున్నట్లు సీఎం వెల్లడించారు. ఇకపోతే పంట కాలువల ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్‌ను ప్రయివేట్ సంస్థలకు ఇచ్చే అంశాన్ని సీఎం ప్రస్తావించారు. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద ఉన్న వెయ్యికిపైగా చిన్న లిఫ్టలను మళ్లీ అందుబాటులోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా సమీక్షలో చర్చించారు.

## భూగర్భ జలాల పెంపు నా కల

భూగర్భ జలాల పెంపు అంశంపై తాను మొదటి నుంచీ ప్రయత్నం చేస్తున్నానని సీఎం వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం భూగర్భ జలాల పెంపునకు అనేక చర్యలు తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భూమిలో 3 నుంచి 9 మీటర్లలోపు భూగర్భ జాలాల లభ్యత ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వాయర్లలో నీటిని సమృద్ధిగా ఉంచి బెస్ట్ వాటర్ మేనేజ్మెంట్ చేయడంతో పాటు... భూమిలో నీటి లభ్యత పెంపు కోసం కూడా అన్ని శాఖలు కలిసి పని చేయాలని సీఎం అన్నారు.

భూగర్భ జలాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక కోసం పంచాయతీరాజ్, ఫారెస్టు, ఇరిగేషన్, వ్యవసాయ, మునిసిపల్ శాఖ మంత్రులతో కలిసి కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రౌండ్ వాటర్ పెంపు, పచ్చదనం పెంపుపై కమిటీ కసరత్తు చేసి సూచనలు చేస్తుందన్నారు. సమీక్షలో జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# అత్యుత్తమంగా రాణించండి

- విద్యార్థులు గొప్ప విజయాలు సాధించాలి
- మంత్రి నారా లోకేష్ ఆకాంక్ష
- కామన్ ఎంట్రన్స్ పరీక్షల షెడ్యూల్ విడుదల



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరంలో పలు కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. ఈ షెడ్యూల్‌ను రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ 'ఎక్స్'లో షేర్ చేశారు. విద్యార్థులంతా దృఢ సంకల్పంతో, పట్టుదలతో ముందుకు సాగాల్సిన సమయమిది. కామన్ ఎంట్రన్స్ పరీక్షల షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి ప్రకటించింది. అందువల్ల ఈ పరీక్షలపై దృష్టి కేంద్రీకరించి.. బాగా ప్రిపేర్ అవ్వండి. పరీక్షల్లో అత్యుత్తమంగా రాణించేందుకు మీ వంతు కృషిచేయండి. ఈ ప్రయాణంలో మీరంతా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నా.. అని మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

- ఏపీ ఈఏపీసెట్ (ఇంజినీరింగ్) పరీక్ష మే 21 నుంచి 27వరకు
- ఏపీ ఈఏపీసెట్ (అగ్రికల్చర్, ఫార్మా విభాగం) పరీక్ష: మే 19, 20 తేదీల్లో (కన్వీనర్: ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్, జేఎన్‌టీయూ, కాకినాడ)
- ఏపీ ఐసెట్ - మే 7 (ఎంబీఏ, ఎంసీఏ, కన్వీనర్: ప్రొఫెసర్ ఎం శశి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సీఎస్‌ఈ, ఆంధ్రా యూనివర్శిటీ)
- ఏపీ ఆర్సెట్ - మే 2 నుంచి 5వరకు (పీహెచ్‌డీ, కన్వీనర్: ప్రొఫెసర్ పీసీ వెంకటేశ్వర్లు, ఓరియంటల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్, శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీ)
- ఏపీ ఈసెట్ - మే 6 (కన్వీనర్: ప్రొఫెసర్ దుర్గాప్రసాద్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్, జేఎన్‌టీయూ అనంతపూర్)
- ఏపీ లాసెట్ - మే 25 (ప్రొఫెసర్ టీ సీతాకుమారి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ లా, శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం)
- ఏపీ పీజీఈసెట్- జూన్ 5 నుంచి 7 వరకు (కన్వీనర్: ప్రొఫెసర్ పీ మల్లికార్జునరావు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఈఈఈ, ఆంధ్రా యూనివర్శిటీ)
- ఏపీ ఎడ్సెట్- జూన్ 8 (కన్వీనర్: ప్రొఫెసర్ ఏవీవీఎస్ స్వామి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ)
- ఏపీపీజీ సెట్ - జూన్ 9 నుంచి 13 వరకు (కన్వీనర్: ప్రొఫెసర్ పీసీ వెంకటేశ్వర్లు, ఓరియంటల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్, శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీ)
- ఏపీపీఈ సెట్ - జూన్ 25 (కన్వీనర్: ప్రొఫెసర్ పీఎస్ పాల్‌కుమార్, డిపార్‌టమెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ)

# బడ్జెట్ లో విద్యుత్ శాఖకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



అమరావతి (చైతన్యరథం): రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యుత్ శాఖకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కోరారు. బడ్జెట్ కేటాయింపులకు సంబంధించి ఆర్థికశాఖ అధికారులతో గురువారం సచివాలయంలో మంత్రి గొట్టిపాటి సమావేశం అయ్యారు. ఈ క్రమంలో అత్యంత కీలకమైన విద్యుత్ శాఖకు కేటాయింపుల పరంగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

విద్యుత్ శాఖ అనుబంధ విభాగాలకు సంబంధించిన కేటాయింపుల ప్రతిపాదనలను ఈ సందర్భంగా ఆర్థిక శాఖ అధికారులకు అందజేశారు. మేనిఫెస్టో హామీలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలన్న సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం కేటాయింపులు జరగాలని మంత్రి గొట్టిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్, ఆర్థిక శాఖకు సంబంధించిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ.. వెరీ హ్యాపీ!

- పర్యాటకులకు ఇదే భావన కలిగించాలి
- టూరిజంలో 20శాతం వృద్ధి రేటు సాధించాలి
- టెంట్ సిటీలుగా గండికోట, సూర్యలంక, లంబసింగి
- టూరిజం, కల్చరల్ రంగాల్లో ఈవెంట్ క్యాలెండర్ ప్రకారం కార్యక్రమాలు
- పర్యాటకశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు ఏపీ... హ్యాపీ అనుకునేలా ఉండాలని, రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుని పర్యాటకులను ఆకట్టుకోవాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. 2025-26 మధ్య 20శాతం వృద్ధిరేటును పర్యాటక శాఖ సాధించాలన్నారు. సచివాలయంలో పర్యాటకశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం సమీక్షించారు. టూరిజం ఈవెంట్స్, కల్చరల్ ఈవెంట్స్, హోటల్ రూముల నిర్మాణం, పెట్టుబడులు, ల్యాండ్ లీజ్ పాలసీ, హోంస్టేవంటి వాటిపై సమీక్షలో చర్చించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రానికి రూ.1,217 కోట్లు పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నామని, రూ.45 కోట్లతో 11 టూరిజం రిసార్టులు, హోటళ్లు పునరుద్ధరించామని అధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వంనుంచి ప్రసాద్ పథకంలో భాగంగా అన్నవరం దేవాలయం, ఎస్ఎఎస్‌సీఐ కింద గండికోట, అఖండ గోదావరి, స్వదేశ్ దర్శన్ 2.0 కింద అరకు, లంబసింగి, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ కింద అహోబిలం, నాగార్జునసాగర్ ఎంపికైనట్లు అధికారులు వివరించారు.

### పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఈవెంట్లు

పర్యాటకులను ఆకట్టుకునేందుకు 2025-26 ఏడాదికి సంబంధించి టూరిజం ఈవెంట్ల క్యాలెండర్‌ను రూపొందిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఇందులోభాగంగా మొత్తం 37 టూరిజం ఈవెంట్లలో 2 కీ ఇంటర్నేషనల్ ఈవెంట్లు, 12 మెగా ఈవెంట్లు నిర్వహించనున్నట్టు అధికారులు వివరించారు. మెగా ఈవెంట్స్, కీ ఈవెంట్స్ యూనివర్సిటీల్లో నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. మ్యూజికల్ కల్చర్‌ను ఈవెంట్స్‌లో ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి శిల్పారామాల్లో యేడాదిపాటు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. నంది అవార్డుల ప్రదానంపైనా కసరత్తు చేయాలని ఆదేశించారు. వీటితో పాటు ఎంటర్టైన్మెంట్‌కు సంబంధించిన క్యాలెండర్ కూడా రూపొందించాలని సీఎం సూచించారు. చిల్డ్రన్స్, యూత్, మహిళలు, సీనియర్ సిటిజన్స్ వారీగా కార్యక్రమాల కేలండర్ రూపొందించాలన్నారు. కల్చరల్ ఈవెంట్స్ లో భాగంగా స్టేట్ ఈవెంట్, జిల్లా ఈవెంట్, అన్ని జిల్లాల్లో ఈవెంట్స్ నిర్వహించాలని సూచించారు. ఇందులో సంక్రాంతి సంబరాలు, ఉగాది ఉత్సవాలు అన్ని జిల్లాల్లో నిర్వహించనుండగా, 10 జిల్లాల్లో 9 స్టేట్ లెవెల్ ఈవెంట్స్ నిర్వహించనున్నారు.

### గండికోటను బ్రాండింగ్ చేయండి

జల, గిరి, వన దుర్గంగా పేరుగాంచిన గండికోటలాంటి ప్రాంతం దేశంలో ఎక్కడా లేదని, దీన్ని మరింత బ్రాండ్ చేయాలని సీఎం సూచించారు. గండికోటతో పాటు కడప దర్గా, ఒంటిమిట్ట రామాలయం, సోమశిల ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. శ్రీశైలాన్ని శక్తిపీఠంగా మార్చేందుకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీశైలం డ్యాం, అటవీ, మల్లన్న దేవాలయం అన్నీ ఒకేచోట పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందడానికి శ్రీశైలానికి కలిసొచ్చిన అంశమని, ఎకో టూరిజానికి మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలానికి రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పెరుగుతోందని, రోడ్ల వెడల్పునకు చర్యలు తీసుకుని పరిష్కారం చూపాలని ఆదేశించారు. పర్యాటక శాఖకు సంబంధించి ఎంతవిలువ చేసే ఆస్తులున్నాయో అంచనా వేయాలని, ఎక్కడ రెవెన్యూ ఎక్కువగా వస్తుందో అక్కడ ప్రోత్సాహకాలు మరింత పెంచాలన్నారు. పర్యాటకంలో పెట్టుబడులు పెట్టేవారికి ఇచ్చే ప్రోత్సాహకాలను ఎస్క్రో అకౌంట్ ద్వారా వెంటనే మంజూరు చేయాలని సీఎం ఆదేశించారు.

### ప్రకృతిసేద్య ఆహారాన్ని ప్రమోట్ చేయండి

రాష్ట్రంలోని పలు గ్రామాల్లో ఇప్పటికీ సాంప్రదాయక ఇళ్లున్నాయని, వాటిని ఆధునీకరణ చేయాలన్నారు. అదేవిధంగా టూరిజం హోటళ్లలో అందించే ఆహారం విషయంలోనూ మార్పులు తీసుకురావాలన్నారు. ప్రకృతిసేద్య ఆహారాన్ని ప్రమోట్ చేయాలని సూచించారు. తద్వారా పర్యాటకుల ఆరోగ్యం బాగుండటంతోపాటు సాగురైతులకు కూడా మేలు చేకూరుతుందని సీఎం అన్నారు. ఏపీలో నెంబర్-1 ఫుడ్ లభిస్తుందన్న భావం పర్యాటకుల్లో కలిగించాలన్నారు. అవసరమైతే షెఫ్‌లకు ట్రైనింగ్ ఇచ్చి స్కిల్ అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. ప్రపంచంలో హోటల్‌రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, సంప్రదాయ కళాశాలల్లో హోటల్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ ఇవ్వాలన్నారు.

### టెంట్ సిటీలుగా గండికోట, సూర్యలంక, లంబసింగి

తిరుపతి, విశాఖపట్నంలో జూ పార్కులున్నట్లు ఇప్పటికీ చాలామందికి తెలియడం లేదని, ప్రచారం కల్పించి సందర్శకులను పెంచాలని సూచించారు. వాటర్ ఫాల్స్ రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో ఉన్నాయో గుర్తించి ప్రచారం కల్పించాలన్నారు. విశాఖ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, తిరుపతిని పర్యాటకంలో యాంకర్ హబ్‌లుగా అభివృద్ధి చేయాలన్నారు. కోనసీమలో హౌస్ బోట్స్ ప్రవేశపెట్టడంతోపాటు విశాఖ బీచ్‌ను మరింత అభివృద్ధి చేయాలన్నారు. గండికోట, సూర్యలంక, లంబసింగిని టెంట్ సిటీలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ 90 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. రోప్‌వేల నిర్మాణానికి కూడా అవకాశాన్ని బట్టి పీపీపీ విధానంలో ఏర్పాటు చేయాలని సూచించారు. వీటన్నింటికీ 3 నెలల్లోనే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. మరో నాలుగు నెలల్లో ఏపీ హ్యాపీ స్టేట్ అని పర్యాటకులు అనుకునేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమీక్షలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం డెవలెప్మెంట్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, అధికారులు పాల్గొన్నారు.

## పర్యాటక శాఖ ద్వారా తిరుమల శ్రీవారి దర్శనం

అమరావతి (చైతన్య రథం): ఇకపై పర్యాటకశాఖ ద్వారా తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం కల్పించాలని తితిదే నిర్ణయించింది. ఏపీ టూరిజం ఛైర్మన్ నూకసాని బాలాజీ వినతికి సీఎం చంద్రబాబు వెంటనే స్పందించారు. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవారి దర్శన సౌకర్యాలను పర్యాటకశాఖ పునరుద్ధరించ నుంది. గతంలో తితిదే ధర్మకర్తల మండలి ఏపీతోపాటు వివిధ రాష్ట్రాల పర్యాటక ప్యాకేజీలు, ఆర్టీసీలకు రూ.300 టికెట్లను భారీగా జారీచేసింది. రోజుకు ఏపీఎస్ ఆర్టీసీకి వెయ్యి టికెట్లు, ఏపీ పర్యాటక శాఖకు వెయ్యి, గోవా పర్యాటకశాఖకు 100, ఇండియన్ రైల్వేస్‌కు 250, ఇండి యన్ టూరిజం విభాగానికి 100, కర్ణా టక పర్యాటకశాఖకు 500, తెలంగాణ పర్యాటకశాఖకు 350, తెలంగాణ ఆర్టీసీకి 1,000, తమిళనాడు పర్యాటకశాఖకు 1,000, పుదుచ్చేరి పర్యాటక శాఖకు 100కలిపి మొత్తం 5,400 టికెట్లను జారీ చేసింది. ఆయా రాష్ట్రాల నుంచి తిరుమ లకు వచ్చే భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించడంతోపాటు ఆయారాష్ట్రాల పర్యా టక శాఖలను అభివృద్ధిచేసి ప్రజారవాణా కు ఆదాయాన్ని పెంచేందుకు వీటిని



కేటాయించినట్లు అప్పట్లో తితిదే ధర్మకర్తల మండలి ప్రకటించింది.

### ఏజెంట్ల చేతుల్లోకి టికెట్లు..

రూ.300 ఎస్ఈడీ టికెట్లను ఆయా రాష్ట్రాల పర్యాటక శాఖలు, ఆర్టీసీ ఏజెంట్ల ద్వారా భక్తులకు అందించేవారు. ఇక్కడే అసలు దోపిడీ జరిగింది. పర్యాటక శాఖ, ఆర్టీసీలనుంచి టికెట్లు పొందిన ఏజెంట్లు సామాజిక మాధ్యమాల్లో వాటిని విక్రయా నికి ఉంచారు. దర్శన టికెట్లు కావాలని సంప్రదించినవారికి రూ.300 టికెట్‌ను డిమాండ్‌ను బట్టి రూ.1,500నుంచి రూ.2,500 వరకు విక్రయించారు.

### తితిదే విజిలెన్స్ వింగ్ నివేదికతో రద్దు

రూ.300 టికెట్ల అక్రమాలపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. తితిదే విజి లెన్స్ వింగ్ వీజీవో రామ్‌కుమార్ ఆధ్వ ర్యంలోని ప్రత్యేక బృందం ఈఫిర్యాదులపై దర్యాప్తు చేయగా రోజూ పెద్దఎత్తున భక్తు లు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నట్టు గుర్తించారు. సదరు నివేదికపై స్పందించి న తితిదే ధర్మకర్తల మండలి ఏపీతో పాటు, వివిధ రాష్ట్రాల పర్యాటక శాఖలు, ఆర్టీసీలకు కేటాయించే రూ.300 టికెట్ల ను రద్దు చేస్తూ బోర్డు సమావేశంలో నిర్ణ యం తీసుకుంది. ఏపీ టూరిజం ఛైర్మన్ విజ్ఞప్తి మేరకు ఏపీ పర్యాటక శాఖ ద్వారా తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం కల్పించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.





మాజీ మంత్రి ఆళ్ల నాని టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కండువా కప్పి ఆళ్ల నానిని సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మంత్రి పార్థసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, సీనియర్ నేత సుజయ్ కృష్ణ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్ వేర్ రంగాల..

# అభివృద్ధికి తైవాన్ సహకారం

- ఆ దేశ ప్రతినిధి బృందాన్ని కోరిన మంత్రి లోకేష్
- ఈ రంగాల అభివృద్ధితో లక్షలాది ఉద్యోగ అవకాశాలు వస్తాయని వివరణ
- సానుకూలంగా స్పందించిన తైవాన్ బృందం
- తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్ నేతృత్వంలో లోకేష్‌ని కలిసిన బృందం









అమరావతి (చైతన్యరథం): ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం కోరారు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్‌సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్ ఉండవల్లి నివాసంలో గురువారం మంత్రి లోకేష్‌ను కలిశారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్ వేర్ తయారీ రంగాల్లో తైవాన్ అగ్రగామిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ అమలు చేసిన పాలసీలు, తీసుకున్న చర్యల గురించి ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని అడిగి మంత్రి లోకేష్ తెలుసుకున్నారు. ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి తీసుకొచ్చిన పాలసీలు, అనుమతుల దగ్గర నుండి ఉత్పత్తి ప్రారంభం వరకూ ప్రభుత్వం నుండి అందిస్తున్న సహకారం గురించి మంత్రి లోకేష్ వివరించారు. స్పీడ్‌ఆఫ్ డూయింగ్ పద్ధతిలో కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి పలు ఉదాహరణలతో వివరించారు. 2014 - 19 మధ్య తిరుపతిలో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లు ఏర్పాటు చేసి కల్పించిన మౌలిక సదుపాయాలు, అక్కడ ఏర్పాటైన అనేక కంపెనీలు, తద్వారా వేలాదిగా యువతకు లభించిన ఉద్యోగ అవకాశాల గురించి తైవాన్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్ వేర్ రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. లక్షలాది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అందుకే దీనిని ప్రాధాన్యత రంగాలుగా గుర్తించి పనిచేస్తున్నామని లోకేష్ వివరించారు. తైవాన్‌లో ఉన్న అనేక కంపెనీలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలి అనే ప్రణాళికలతో ఉన్నాయి. ఆ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేందుకు సహకారం అందించాలని లోకేష్ కోరారు. ఆయా కంపెనీలు సులభంగా కార్యకలాపాలు ప్రారంభించే విధంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్ వేర్ ప్రత్యేక పార్కులు ఏర్పాటుకు సహకరించాలని లోకేష్ కోరారు.

కాగా మంత్రి లోకేష్ ప్రతిపాదనలకు తైవాన్ బృందం సానుకూలంగా స్పందించి ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపింది. ఈ సమావేశంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్, nexusindo consultancy మ్యానేజింగ్ డైరెక్టర్ ఎరిక్ చాంగ్, ఏపీ ప్రభుత్వం తరపున ఎకనామిక్ డెవెలప్మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.

# కష్టపడితేనే ఉన్నత శిఖరాలకు

- విజయానికి దగ్గరి దారులు ఉండవు
- జేఈఈ టాపర్ మనోజ్ఞను అభినందించిన మంత్రి లోకేష్
- ఏ అవసరం వచ్చినా అన్నలా అండగా ఉంటానని హామీ
- మనోజ్ఞ తల్లికి ప్రత్యేకంగా అభినందనలు



అమరావతి(చైతన్యరథం): జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కష్టపడటం ఒక్కటే మార్గం, ఎటువంటి దగ్గరి దారులు ఉండవని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. జేఈఈ మెయిన్స్-2025లో నూటికి నూరుశాతం మార్కులు సాధించిన గుత్తికొండ మనోజ్ఞను మంత్రి లోకేష్ అభినందించారు. తల్లిదండ్రులతో కలిసి మనోజ్ఞ గురువారం ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్‌ని కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన మనోజ్ఞ మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఏ అవసరం ఉన్నా.. ఒక్క మెసేజ్ పెట్టు అన్నగా అండగా ఉంటానని ఫోన్ నెంబర్ ఇచ్చారు. ప్రతి బిడ్డ విజయంలో తల్లిపాత్ర ఏంటో నాకు తెలుసు అంటూ ఆమె తల్లిని కూడా లోకేష్ సత్కరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న మనోజ్ఞ తండ్రితో కరికులం ప్రక్షాళనపై చర్చించారు. ఇండస్ట్రీకి అవసరమైన కరికులం ఉండాలనేది నా ఆలోచన, జాబ్ రెడీ యూత్‌ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువతను ప్రోత్సహించాలనేది తన ధ్యేయమన్నారు. కేజీ టు పీజీ విద్యలో చేస్తున్న మార్పుల గురించి వివరించారు.

నాలుగేళ్ల ఇంజనీరింగ్ చదివి సాధించలేని ఉద్యోగం... నాలుగు నెలలు అమీర్‌పేట లో కోర్స్ చేసి ఎలా సాధిస్తున్నారనేది నా ప్రశ్న. విద్యార్థి కాలేజీ నుంచి బయటకు రాగానే ఉద్యోగం సాధించేలా తయారు కావాలన్నది తన ఆకాంక్షగా మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## స్వామిమలై శ్రీ స్వామినాథస్వామి వారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్

**- కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి**



తంజావూరు: ఆది ప్రణవనాదం ఓంకార మంత్ర రహస్యాన్ని సృష్టికి అందించిన క్షేత్రం.. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో ఐదవ క్షేత్రం స్వామిమలై. అక్కడ కొలు వైన శ్రీ స్వామినాథ స్వామి వారిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించు కున్నారు. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా గురువారం తమిళనాడులో తంజావూరు సమీపంలోని స్వామిమలైని సందర్శించా రు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కన్నన్ గురుకల్... సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. పంచ హారతులతో హారతి ఇచ్చారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధ్వజస్థంభానికి మొక్కారు. స్వామినాథ స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్‌తో పాటు ఆయన కుమారుడు అకీరా నందన్, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆనంద్ సాయి ఈ క్షేత్రాన్ని దర్శించుకున్నారు.

### శ్రీ సుందరేశ్వరన్, మీనాక్షీ అమ్మన్ దర్శనం

శ్రీ స్వామినాథ స్వామి దర్శనానంతరం ఆలయంలో వెలసిన ఆది దంపతులు శ్రీ సుందరేశ్వరన్ స్వామి, మీనాక్షి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు పవన్‌కళ్యాణ్‌కి డిప్యూటీ కమిషనర్ ఉమాదేవి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

చైతన్యరథం



*పాపం పండింది. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన రాజకీయ మృగం ఆటకు తెరపడింది. ఏ నీడన రాజకీయ బతుకు వెతుక్కున్నాడో అదే నీడకు నిప్పుపెట్టిన పాపపంకిలం.. అగ్నికీలలై అరెస్ట్‌కు దారితీశాయి. ఔను! మనిషి ప్రవర్తనను మర్చిపోయి.. పెత్తందారును సంతృప్తిపర్చడానికి 'రాజకీయ మృగం' అవతారమెత్తిన వల్లభనేని వంశీ అరెస్టయ్యాడు. మైనింగ్ అక్రమాలు.. మహిళలపై దాడులు.. కేసినో ఘోరాలు వికటించి.. 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) రూపంలో దుర్మార్గుడిపై దాడికి ఉపక్రమించాయి. వంద గొడ్లను తిన్న రాబంధు ఒక్క గాలివానకు కుప్పకూలినట్టు.. అంతలేనన్ని నేరాలకు పాల్పడిన వంశీ - కంప్యూటర్ ఆపరేటర్ పెట్టిన కేసులో అడ్డంగా దొరికిపోయాడు. కిందపడినా మీదమాట మాట్లాడే విషపు తునక వైసీపీ సిద్ధాంతాన్ని పూర్తిగా పుణికిపుచ్చుకున్న వంశీ -పోలీస్ అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికి చివరి వరకూ ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. తల్లిలాంటి తెదేపాకు చేసిన ద్రోహం.. అక్రమార్జన కోసం ప్రజల ఉసురు పోసుకున్న వైనం -వెరసి వంశీ బతుకు జైలు ఊచల వెనక్కెళ్లింది. ఇది భౌతికంగా వంశీ అరెస్టేమోగానీ.. మానసికంగా వైసీపీకి చాచికొట్టిన చెప్పు దెబ్బ! సాగినంతకాలం సాగొచ్చేమోగానీ.. చట్టం కన్నెర్ర చేస్తే కింకరుల కథ ముగిసిపోతుందని చెప్పడానికి వల్లభనేని వంశీ అరెస్ట్ ఫస్ట్ చాప్టర్! ఇంక ఎవరెవరి చాప్టర్లు ఎక్కడెక్కడ ముగుస్తాయో కాలం నిర్ణయించక మానదు!!*

# పాపం పండింది..!

## అరాచకశక్తి వల్లభనేని వంశీ అరెస్ట్

- **ఒక నేరం నుంచి తప్పించుకునేందుకు మరో ఘోర నేరం**
- **కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు**
- **హైదరాబాద్‌లో అరెస్ట్, విజయవాడ తరలింపు**
- **కృష్ణలంక పీఎస్‌లో 8 గంటలు విచారణ**
- **వైద్య పరీక్షల అనంతరం న్యాయమూర్తి ముందుకి**

అమరావతి (చైతన్యరథం): అధికారం మాటున మైనింగ్ అక్రమాలు, మహిళలపై దాడులు, ఎన్నో ఘోరమైన నేరాలు చేసిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టయ్యారు. వల్లభనేని వంశీ ఇంతకాలం తప్పించుకు తిరిగాడు. ఇప్పుడు పాపం పండింది. గతంలో చేసిన నేరం నుండి తప్పించుకోవడానికి మరో నేరం చేయడం వైసీపీ నేతలకు అలవాటు. అదే విధంగా, వల్లభనేని వంశీ ఒక నేరం నుంచి తప్పించుకోవడానికి మరో ఘోరమైన నేరం చేసి పోలీసులకు అడ్డంగా దొరికిపోవటంతో వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ రాయదుర్గం లోని మైహోం భుజా అపార్ట్‌మెంట్‌లో ఉన్న వంశీని పోలీసులు అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకొచ్చారు. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బీఎన్ఎస్ సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) కింద వంశీని ఏ-1గా పేర్కొంటూ కేసు నమోదు చేశారు. విజయవాడ కృష్ణలంక పీఎస్‌లో 8 గంటల పాటు వంశీని పోలీసులు విచారించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి, న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు.

వైసీపీ అధికారంలో ఉండగా గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో వంశీ ఏ71గా ఉన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించినట్లు వంశీపై ఆరోపణలు ఉన్నాయి. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడిగా ఉన్న దళిత యువకుడు సత్యవర్ధన్.. ఇటీవల విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరై తనకు ఈ కేసుతో సంబంధం లేదంటూ అఫిడవిట్ సమర్పించారు. ఆ తర్వాత తనను వంశీ బెదిరించి తప్పుడు వాంగ్మూలం ఇప్పించారని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదయింది. దీంతో విజయవాడ అదనపు డీసీపీ కృష్ణ, సిబ్బంది. హైదరాబాద్ చేరుకుని వంశీని అరెస్ట్ చేశారు. రాయదుర్గం పోలీసుల సహకారంతో ఏపీ పోలీసులు వంశీని అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులతో ఆయన వాగ్వాదానికి దిగారు. తనకు ముందస్తు బెయిల్ ఉందని.. ఏ కేసులో అరెస్ట్ చేస్తున్నారో చెప్పాలన్నారు. ఇది వేరే కేసు అని చెప్పి పోలీసులు వంశీని అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకువచ్చారు. మరోవైపు వంశీని అరెస్ట్ చేస్తున్నట్లు ఆయన భార్యకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు ఎలిమినేని శివరామకృష్ణ ప్రసాద్, నిమ్మ లక్ష్మీపతిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

### తల్లిపాలు తాగి, రొమ్ము గుద్దిన చందంగా..

తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ అరంగేట్రం చేసిన వంశీని టీడీపీ అధినాయకత్వం ప్రోత్సహించింది. నియోజకవర్గంలో బలమైన నాయకుడిగా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందించింది. 2019 ఎన్నికల్లో టీడీపీ తరఫున గెలిచిన తర్వాత వంశీ ప్లేటు ఫిరాయించారు. టీడీపీ తరఫున గెలిచి వైసీపీ నేతగా వ్యవహరించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్‌పై అడ్డూ అదుపు లేకుండా తీవ్ర విమర్శలు చేశారు. అఖరికి చంద్రబాబు సతీమణి భువనేశ్వరిపై కూడా దారుణ విమర్శలు చేశారు. ఆ సమయంలో టీడీపీ నేతలే కాకుండా, సామాన్య ప్రజలు కూడా వంశీ తీరును తప్పు పట్టారు. 2024లో కూడా వైసీపీనే అధికారంలోకి వస్తుందనే ధీమాతో వంశీ నియోజకవర్గంలో అరాచకాలకు తెరలేపారు. టీడీపీ తరఫున ఎన్నికైన ఎమ్మెల్యే అయ్యుండి టీడీపీ కార్యాలయంపైనే దాడికి దిగారు. అలాగే నియోజకవర్గంలో మట్టి తవ్వకాల విషయంలో కూడా వంశీ అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో వైసీపీ తరఫున బరిలోకి దిగిన వంశీ దారుణ పరాజయాన్ని మూటగట్టుకున్నారు. ఎన్నికల కౌంటింగ్ రోజున మధ్యలోనే నిరాశతో వెనుదిరిగారు. అప్పట్నుంచి అజ్ఞాతంలోనే గడుపుతున్నారు.

2023, ఫిబ్రవరి 20న గన్నవరం టీడీపీ కార్యాలయంపై అప్పటి ఎమ్మెల్యే వంశీ అనుచరులు దాడికి పాల్పడ్డారు. సుమారు 5 గంటలపాటు టీడీపీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించారు. దీనిపై అప్పట్లో టీడీపీ నాయకులు కేసులు పెట్టినా పోలీసులు విచారణను అటకెక్కించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడంతో మళ్లీ ఈ కేసు ఊపిరిపోసుకుంది. అప్పట్లో విధ్వంసం సృష్టించిన వారిలో 20 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో వంశీ నిందితుడుగా ఉన్నారు. నాడు అధికారం అండతో బాధితులైన టీడీపీ కార్యకర్తలు, నేతలపైనే హత్యాయత్నం, అట్రాసిటీ కేసులు పెట్టి అరెస్టు చేయించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ధైర్యంగా బయటకు వచ్చిన బాధితులు కేసులు పెట్టారు. పార్టీ కార్యాలయం దగ్ధం కేసులో వంశీ ముందస్తు బెయిల్ పొందారు. దాడికి పాల్పడిన వారిలో ఇప్పటికే కొందరు అరెస్టయి రిమాండ్‌లో ఉన్నారు. తనపై కేసు పెట్టిన వారికి భయపెట్టి కేసే లేకుండా చేయాలని కుట్ర పన్నిన వంశీ, ఈ క్రమంలోనే పార్టీ కార్యాలయం దగ్ధం కేసులో ఫిర్యాదు దారు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి, దాడి చేసి కేసు వెన్కక్కి తీసుకునేలా పన్నాగం పన్నాడు. సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి అతడిని బెదిరించి, తనకు ఈ కేసులో ఎలాంటి సంబంధం లేదని కోర్టులో తప్పుడు వాంగ్మూలం ఇప్పించాడు. తనపై కేసే లేకుండా చేయాలనే కుట్ర పన్నిన వంశీ....కొత్త కేసులో ఇరుకున్నాడు. సత్యవర్ధన్‌ను వల్లభనేని వంశీ ఆయన అనుచరులు కిడ్నాప్ చేసి బెదిరించారని ఆయన కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు విజయవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. వంశీ అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించి ఫిర్యాదు వెనక్కు తీసుకొనేలా చేశారని పేర్కొన్నారు. పోలీసుల అభయంతో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ వాస్తవాలు బయటపెట్టారు. సాక్ష్యాలు, ఆధారాలు పక్కాగా సేకరించి వంశీని దర్యాప్తు అధికారులు అరెస్టు చేశారు.

### ఫిర్యాదుదారును బెదిరించడం తీవ్ర నేరం

ఫిర్యాదుదారును బెదిరించడం తీవ్ర నేరం అవుతుంది. సత్యవర్ధన్ అనే టీడీపీ ఆఫీసులో పని చేసే కంప్యూటర్ ఆపరేటర్ .. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ఫిర్యాదు చేశారు. అతనితో ఫిర్యాదు వెనక్కి తీసుకునేలా చేస్తే పని అయిపోతుందని అనుకున్నారు. అతనిని కిడ్నాప్ చేసి.. వీడియో రికార్డు చేయించి.. కోర్టుకు కూడా వారే స్వయంగా కారులో తీసుకెళ్లి.. లాయర్లను పెట్టి వాంగ్మూలం ఇప్పించారు.

గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి దృశ్యాలు ఎదురుగా ఉన్నాయి. ఓ ఫిర్యాదుదారు వెనక్కి తగ్గినంత మాత్రాన కేసు కొట్టేయరు. అతను ఎందుకు ఫిర్యాదును వెనక్కి తీసుకుంటున్నాడో పోలీసులు విచారిస్తారు. అక్కడే అసలు విషయం బయటపడింది. సత్యవర్ధన్‌ను ఐదుగురు కిడ్నాప్ చేసి బెదిరించి ఈ నాటకం ఆడించారు. సులువుగానే దొరికిపోయారు. ఇప్పటి వరకూ ఇతర కేసుల్లో అరెస్టు నుంచి తప్పించుకోవడానికి న్యాయపరమైన వెసులుబాటు లభించింది కానీ నేరుగా ఫిర్యాదుదారుడ్నే బెదిరిస్తే ఊరుకుంటారా?

### పట్టుమని పదిమంది కూడా లేరు..

వల్లభనేని వంశీని అరెస్టు చేస్తే.. కార్యకర్తలు రోడ్లపైకి వస్తారేమో అని పోలీసులు 144 సెక్షన్ విధించారు. తీరా పోలీస్ స్టేషన్ వద్దకు కూడా పది మంది కార్యకర్తలు రాలేదు. మీడియా ప్రతినిధులతో పాటు వంశీ కోసం వచ్చిన ఇద్దరు, ముగ్గురు లాయర్లే కనిపించారు. వంశీ ఓడిపోయిన తరవాత గన్నవరంలో కనిపించడం మానేశారు. అదే సమయంలో ఆయనపై గన్నవరం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. ఆయన చేసిన అక్రమాలకు తోడు.. ఆయన కంటూ క్యాడర్ లేకుండా పోయింది. కొంత మంది రౌడీ మూకల్ని పోగేసుకుని వారే క్యాడర్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. టీడీపీ నుంచి వచ్చినందున ఆయనకు టీడీపీ క్యాడర్ దూరమయింది. వైసీపీలో ముందు నుంచి ఉన్న వారు ఆయనకు మద్దతుగా లేరు. అదే సమయంలో ఆయన రౌడీ అనుచరగణం తమపై పోలీసుల దృష్టి ఎక్కడ పడుతుందోనని కనిపించకుండా పరారయ్యారు. దీంతో వంశీ కోసం ఎవరూ రాలేదు. ఆయన అరెస్టు గురించి మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగినా పెద్దగా పట్టించుకున్న వారు లేరు.

### మరికొన్ని కేసుల్లోనూ..

వల్లభనేని వంశీ మరికొన్ని కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నారు. బాపులపాడు మండలం ఆరుగొలనులో టీడీపీ నాయకుడు వేములపల్లి శ్రీనివాసరావు దుకాణాలను అక్రమంగా కూల్చివేసిన కేసులో ఏ2గా ఉన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలులో ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుపై హత్యాయత్నం కేసు, గన్నవరం మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాసరనేని రంగబాబుపై దాడి కేసు, హనుమాన్ జంక్షన్‌లో నకిలీ ఇళ్ల పట్టాల కేసుల్లో వంశీ నిందితుడిగా ఉన్నారు.

వల్లభనేని వంశీపై మరో రెండు కేసులు నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. గన్నవరం నియోజకవర్గంలో 2019 ఎన్నికల సందర్భంగా నకిలీ పట్టాల పంపిణీ సహా వైసీపీ హయాంలో మట్టి కుంభకోణం పైనా వంశీపై కేసులు నమోదు అయ్యేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. నకిలీ పట్టాల కేసులో వంశీ పాత్ర లేదని పోలీసులు గతంలో తేల్చారు. అయితే అప్పట్లో విచారణ సరిగ్గా జరగలేదంటూ ప్రస్తుతం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు కేసులు రీఓపెన్ చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. దీంతో కేసులు పునఃవిచారణకు వచ్చే అవకాశం కనిపిస్తోంది.

అలాగే వైసీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో మట్టి అక్రమ తవ్వకాలపై కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై విచారణ చేసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రూ.210 కోట్ల మేర అక్రమ తవ్వకాలు జరిగాయని తేల్చింది. రాయల్టీ, సీనరేజ్ చెల్లించకుండానే తవ్వకాలు జరిపారని, అక్రమ తవ్వకాలతోపాటు విధించిన జరిమానా మొత్తం కలిపి ఆ విలువ రూ.210 కోట్లకు చేరిందని అధికారులు నివేదిక రూపొందించారు.

చైతన్యరథం

# మనిషి కాదు మానవ మృగం!



- దేవాలయం లాంటి పార్టీ ఆఫీసును తగలబెట్టిన నీచుడు
- సెటిల్మెంట్లు, భూదందాలే పెట్టుబడి...
- బ్రహ్మలింగం చెరువు తవ్వకాలపై హైకోర్టు చీవాట్లు
- భూకబ్జాల నుంచి క్యాసినోల దాకా...
- ఎయిర్ పోర్టు భూములనూ తవ్వేసిన ఘనుడు
- పోలవరం కాల్వగట్లను వదలని అక్రమార్కుడు
- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వంశీ అరాచకాలు

*కన్నతల్లి లాంటి తెలుగుదేశం పార్టీ అతడికి రాజకీయ భిక్ష పెట్టి రెండుసార్లు ఎమ్మెల్యేని చేసింది. ఉప్పునీచాలు మరిచిన ఆ నీచుడు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దాడు. తాడేపల్లి ప్యాలెస్ సైకో అండతో నరరూప రాక్షసుడిగా మారాడు. తనకు రాజకీయ భిక్ష పెట్టిన దేవాలయం లాంటి టిడిపి కార్యాలయంపైనే ముష్కరమూకలతో దాడికి దిగి, పెట్రోలు పోసి తగులబెట్టించాడు. తులసీవనం లాంటి గన్నవరంలో గంజాయి మొక్కగా మారిన ఆ పిల్ల సైకో పాపం పండింది. పార్టీ కార్యాలయంపై దాడి ఘటనలో ప్రధాన సాక్షిగా ఉన్న సత్యవర్ధన్ పైనే బెదిరింపులకు దిగాడు. పక్కా ఆధారాలతో పోలీసులు వలపన్నారు. చేయాల్సిన తప్పుడు పనులన్నీ చేసిన ఆ సైకోకి ఎట్టకేలకు బెజవాడ పోలీసులు అరదండాలు వేశారు. గన్నవరంలో అయిదేళ్లపాటు అరాచక పర్వానికి తెరలేపిన మానవమృగం వల్లభనేని వంశీ అక్రమాల పుట్టను మీ ముందుకు తెస్తోంది చైతన్యరథం.*

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - విజయవాడ)

ఒక సాధారణ ప్రభుత్వ టీచర్ కుమారుడు రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యే కావడం ఎప్పుడో సినిమాల్లో చూశాం. అక్రమమైనింగ్, ల్యాండ్ సెటిల్మెంట్, క్యాసి నో వంటి అసాంఘిక కార్యకలాపాలే పెట్టుబడిగా వందలకోట్లకు పడగలెత్తిన కృష్ణాజిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే కథ సినిమా స్టోరీని మించిపోయింది. ఎమ్మె ల్యే అయ్యాక సినిమా డైరక్టర్ల ఊహలకు అందని రీతిలో ఓఎమ్మెల్యే అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతి పర్వాన్ని యథేచ్ఛగా సాగించారు. ఎన్టీఆర్, ఎఎన్నార్ వంటి మహనీయులు పుట్టిన తులసీవనంలాంటి కృష్ణా జిల్లాలో పుట్టిన ఓ గంజాయి మొక్క రాజకీయాలకే కళంకంగా మారింది. సొంత పార్టీ నేతలు ఆ ఎమ్మెల్యే అరాచకపర్వం గురించి నెత్తినోరు మొత్తుకుంటున్నా వినకుండా తమ కలెక్షన్ల టార్గెట్ రీచ్ కావాలంటే అటువంటి వాడే కావాలంటూ ముఖ్యమంత్రి జగన్ చేరదీసిన ఆ పెంపుడు కుక్క పేరు గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ. అక్రమమార్జనకోసం ఎయిర్ పోర్టు మట్టి నుంచి పోలవరం కాల్వల దాకా, క్యాసినోల నుంచి క్యాబరే డాన్సుల దాకా దేనిని వదలని అన కొండలా మారిన గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని ఘన చరిత్ర మీ ముందుకు తెస్తోంది చైతన్యరథం.

## ఉభయ తెలుగురాష్ట్రాల్లో సెటిల్ మెంట్ కింగ్!

వంశీ సెటిల్మెంట్ల దందా రాష్ట్ర సరిహద్దులను సైతం దాటిపోయింది. కృష్ణాజిల్లాలోనే గాక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏ ఆస్తి సెటిల్ మెంట్ కు వచ్చినా వెంటనే వల్లభనేని గ్యారేజికి చేరుతుంది. వివాదాస్పదమైన భూముల గొడవల్లోకి దూరి సెటిల్మెంట్ కోట్లు దండుకోవడం వంశీకి వెన్నతో పెట్టిన విద్య. గన్నవరం నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు ఏ అభివృద్ధి పని చేయాలన్నా ముందుగా ఎమ్మెల్యేకు సూట్కేసులు అందాల్సిందే. ప్రజా ప్రతినిధి అర్థమే మార్చేసిన వంశీ దోపిడీనే పరమావధిగా వ్యవహరిస్తున్నారు.

## మండలానికో సబ్ బ్రోకర్ ద్వారా కలెక్షన్లు

ఉభయ తెలుగురాష్ట్రాల్లో కొందరు ప్రముఖ రాజకీయ నేతల అసాంఘిక కార్యకలాపాలకు పవర్ బ్రోకర్గా ఉన్న వల్లభనేని వంశీ తనపరిధిలోని నాలుగు మండలాల్లో నలుగురు సబ్ బ్రోకర్లను నియమించుకున్నాడు. విజయవాడ రూరల్ మండలంలో కొమ్మా కోటేశ్వరరావు, గన్నవరంలో అనగాని రవి, ఉంగుటూరులో తేలప్రోలు రాము (క్యాసినో నిర్వహణలో కీలకవ్యక్తి), బాపులపాడులో చలమలశెట్టి రామాంజనేయులు అనే వ్యక్తుల ద్వారా వంశీ తమ అక్రమ దందాలను కొనసాగిస్తున్నారు.

విజయవాడ రూరల్ మండలాల్లో అనధికార భవనాల సమాచారాన్ని సేకరించి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చి, సంబంధిత భవన యజమానుల నుంచి దందాలు వసూలు చేయడంలో కొమ్మా కోటేశ్వరరావు సిద్ధహస్తుడు. పోలవరం కాల్వలు, కొండలు, చెరువుల్లో అక్రమమైనింగ్ కార్యకలాపాల పర్యవేక్షణకు కాట్రు శేషు, వరుసుమిల్లి రంగా అనే మరో ఇద్దరు బ్రోకర్ల నియమించుకున్నారు.

## ఆయనను ప్రసన్నం చేసుకుంటేనే సాఫీగా వ్యాపారం

గన్నవరం నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు,వ్యాపారస్తులు, భూయజమానుల మధ్య పరిష్కారానికి వంశీ ఒక ప్రత్యేకమైన నెట్వర్క్నే మెయింటెయిన్ చేస్తున్నా రు. బార్లు, విద్యా సంస్థల అధినేతలు, పారిశ్రామి కవేత్తలు వంశీని ప్రసన్నం చేసుకున్న తర్వాతే పనులు మొదలుపెట్టాలి. లేకుండా పనులు ఆగిపోవడం, దుకాణాలు బంద్ కావడం ఇక్కడ కామన్. ప్రసాదం పాడులో నూతనంగా ఏర్పాటుచేద్దామనుకున్న ఓ బార్ యాజమాన్యాన్ని జె ట్యాక్స్ కోసం బెదిరించి లొంగక పోవడంతో ఆ బార్ పార్టనర్ల మధ్య చిచ్చుపెట్టి చివర కు తమదారికి తెచ్చుకొని సెటిల్ చేశారు.

## బ్రహ్మలింగం చెరువును మింగిన ఘనుడు

శతాబ్దాల చరిత్ర కలిగిన గన్నవరం బ్రహ్మలింగం చెరువులో యథేచ్ఛగా అక్రమమైనింగ్ చేసి వందల కోట్ల రూపాయల మట్టిని తరలించారు. బ్రహ్మలింగం చెరువు అక్రమ మైనింగ్పై ఏపీ హైకోర్టు సైతం ఇటీ వల ఆగ్రహం వ్యక్తంచేసింది. అక్రమ మైనింగ్ కోసం దేవాలయాన్ని, దేవుడి విగ్రహాన్ని తరలిస్తుంటే మీరేం చేస్తున్నారు? అని ప్రభుత్వ న్యాయవాదిని న్యాయస్థా నం ప్రశ్నించింది. అక్రమ మైనింగ్ నిలిపివేయాలని, కాదని కొనసాగిస్తే కోర్టు ధిక్కరణ పిటిషన్ వేయాలని హైకోర్టు అధికారులను ఆదేశించింది.

## వి-ట్యాక్స్ కోసం కాంట్రాక్టర్లకు బెదిరింపులు

గన్నవరం పరిధిలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరగాలన్నా ముందుగా వి.ట్యాక్స్(వంశీ ట్యాక్స్) చెల్లించాల్సి ఉంటుంది. లేకుంటే అదిఎంత పెద్దదైనా అంగుళం కూడా ముందుకుసాగదు. సాధారణంగా ఇటువంటి వ్యవహారాలకు రాయలసీమ వైసిపి నేతలుపెట్టింది పేరు. గన్నవరంలో వంశీ రాయలసీమ ఫ్యాక్షనిస్టులను మించి పోయారు.

జాతీయరహదారిపై హనుమాన్ జంక్షన్ వద్ద ఫ్లైవోవ్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్ వి.ట్యాక్స్ చెల్లించడంలో జాప్యం చేశారనే ఉద్దేశంతో పనులు జరగకుండా అడ్డు పడ్డాడు. చివరకు సూట్కేసులుకు ముట్టిన తర్వాత సంబంధిత పనులు ముందుకు సాగలేదు. చినఅవుటుపల్లి,గొల్లపూడి ఔటర్రింగ్రోడ్డు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ను కూడా డబ్బులకోసం బెదిరించారు. నియోజకవర్గంలో నిబంధనలకు విరుద్ధంగా నామినేషన్ పద్ధతిపై పనులు కట్టబెట్టి భారీ ఎత్తున కమీషన్లు దండుకున్నారు. కాలువ నిర్వహణ పనులను అనుచరులకు అప్పగించి పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. నాసిరకం పనులతో రైతు ప్రయోజనాలు దెబ్బతీశారు.

## బ్యాంకులను కూడా వంశీమార్కు టోకరా!

వివాదాస్పద భూములను బ్యాంకుల్లో తనఖా పెట్టి కోట్ల రూపాయలు రుణాలు తీసుకున్నారు. వివాదాస్పద భూముల్లో బినామీలను అడ్డుపెట్టుకుని హైదరాబాద్, విజయవాడలోని బ్యాంకుల్లో రూ.230 కోట్లకు పైగా రుణాలను పొందాడు. తప్పుడు పత్రాలతో లోన్లు ఇచ్చిన బ్యాంకర్లు ఇతని బాగోతాలు తెలిసి ఆందోళ నకు గురవుతున్నారు.

## యథేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు

గన్నవరం నియోజకవర్గంలోఅక్రమమైనింగ్ కోసం ప్రభుత్వ భూములు, కొండలు, గుట్టలు, వాగులు, వంకలు..చివరకు పోలవరం కాల్వగట్లతో సహా దేనిని కూడా ఎమ్మెల్యే వంశీ వదల్లేదు. అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేస్తూ వందలకోట్ల రూపాయలను పోగేసుకుంటున్నారు .బాపులపాడు మండలం, మల్ల వల్లిలో 100 ఎకరాల్లో, గన్నవరం మండలం, సూరంపల్లి, కొండపాడులో 100ఎకరాల్లో, ముస్తాబాద్లో 80 ఎకరాల్లో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు సాగించారు. రేయింబవళ్లు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు నిర్వహిస్తూ రెండేళ్లలోరూ.300కోట్లకు పైగా సంపాదించారు.

## చెరువులనూ వదల్లేదు..

కొండపావులూరులోని సర్వే నెంబర్ 44/1లో 23.26 ఎకరాల చెరువును అక్రమార్కులు అడ్డగోలు గా తవ్వేస్తున్నారు. ఈ చెరువు విస్తీర్ణం మొత్తం 50.30 ఎకరాలు. ఇందులో పోలవరం కాల్వకు పోను ప్రస్తు తం 23.26 ఎకరాలు మిగిలి ఉంది. ఈ భూముల్లో చెరువు చాలావరకు ఎండిపోయింది. ఎండిన ప్రాం తంలో రాత్రివేళల్లో ఎక్స్కవేటర్లతో ఎర్రమట్టిని తవ్వేస్తు న్నారు. ప్రస్తుతం చెరువులో నీరున్న ప్రాంతం ఎకరం కూడా లేదు. మిగిలిన భాగం అంతా దాదాపు తవ్వేశారు. ఈ ప్రాంతాన్ని మూడు భాగాలుగా విభజించి, మట్టిని తవ్వేస్తున్నారు. చెరువును ఆనుకుని ఉన్న మొదటి వరుసలో సుమారు ఐదు అడుగుల లోతు తవ్వారు. దీనిని అనుకుని చెట్ల వెనుక ఉన్న ప్రాంతంలో రెండు ప్యాకేజీ బిట్లను దాదాపు ఎనిమిది నుంచి పది అడుగుల లోతున తవ్వేస్తున్నారు. ఈ చెరువును ఆనుకుని ఉన్న మామిడి తోటల్లోనే ఎక్స్క వేటర్లను దాచి ఉంచుతున్నారు. విజిలెన్స్ బృందాలు రంగంలోకి దిగినా అక్రమ మైనింగ్ మాత్రం ఆగటం లేదు. ఈగ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 33,34ల్లోని అసైన్డ్ భూముల్లో కూడా అనుమతులు లేకుండానే మట్టిని తవ్వేస్తున్నారు. ఈఅసైన్డ్ భూములు సర్వే నెంబర్ ఆరు పరిధిలోని కొండ భూములకు దగ్గర్లో ఉంటాయి. ఇవన్నీ సమతలంగా ఉన్న మంచి ఎర్రమట్టి భూములు. ఈ భూముల్లో రాత్రికి రాత్రి భారీ యంత్రాల సాయంతో తాటిచెట్టు లోతున తవ్వేశారు. మధ్యలో విద్యుత్ స్తంభం ఉంది. దానిని తొలగిస్తే.. తమ అక్రమ వ్యవహారం బయట పడుతుందనే భయంతో ఆ స్తంభం వరకు వదిలేసి, మిగిలిన మట్టిని లోతుకంటా తవ్వేశా రు. విజిలెన్స్ అధికారులు మంగళవారం కొన్ని ఎక్స్క వేటర్లను సీజ్చేశారు. అయినా తవ్వకాలు ఆగలేదు. అర్ధరాత్రి నుంచి యథావిధిగా అక్రమ తవ్వకాలు సాగుతూనే ఉన్నాయి.

## పేదల ఇళ్లస్థలాలను వదలని రాబందు!

జగనన్న కాలనీల పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని సైతం తన అక్రమార్జనకు మార్గంగా మలుచుకున్నారు వల్లభనేని వంశీ. పోరంబోకు, లోతట్టు ప్రాంతాల్లోని భూములను అతితక్కువ ధరకు అనుచరులతో కొనుగోలు చేయించి నాలుగైదు రెట్లకు ప్రభుత్వానికి అంటగట్టి సుమారురూ.170 కోట్ల మేర ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. ఎకరా రూ.10లక్షలు కూడా విలువచేయని భూమిని రూ.50లక్షలు చొప్పున ప్రభుత్వం తో కొనుగోలు చేయించి పెద్ద మొత్తంలో అక్రమాలకు పాల్పడ్డారు. ఈ దందా ఇంతటితో ముగియలేదు. ఆ పనికిమాలిన స్థలాల లెవలింగ్కోసం ఎకరానికి రూ.10లక్షలు చొప్పున వ్యయంచేయడానికి తమ బినామీలకుచెందిన క్వారీలను నుంచి వేలాదిలారీల గ్రావెల్ తవ్వకాలు నిర్వహించి కోట్ల రూపాయలు గడించారు.

## ఆయన కన్నుపడితే కబ్జానే!

నియోజకవర్గంలో విలువైన భూములను కబ్జా చేయడం, ఎవరైనా అడ్డుపడితే ఎమ్మెల్యే కార్యాలయా నికి తీసుకువెళ్లి చితకబాదడం నిత్యకృత్యమయ్యాయి. ఎమ్మెల్యే అనుచరుల కన్నుఏ భూమ్మీద అయినా పడిం దంటే రాత్రికి రాత్రే పత్రాలు సృష్టించి, అసలు యజ మానిని ఖాళీ చేయించి అక్కడే టెంట్ వేయడం, అడ్డుకున్న వారిపై దాడికి దిగడం ఇక్కడ సర్వసాధా రణం. ఇష్టానుసారంగా అనధికారికంగా లేఅవుట్లు వేయడం, రాత్రికి రాత్రే లీజు పత్రాలు సృష్టించడానికి ప్రత్యేక బృందాన్ని నడిపిస్తున్నాడు. గన్నవరం విమానాశ్రయానికి సమీపంలో జ్యూయల్ కంట్రీ అపార్ట్ మెంట్ కోసం దళితుల ఇళ్లను సైతం ఖాళీ చేయించి రోడ్డు వేయించారు. ఇందులో పెద్ద మొత్తంలో చేతులు మారాయి. గన్నవరం మండలం సఫారీగూడెంలో 4 ఎకరాలు, కేసరపల్లిలో 15 ఎకరాలు, సూరంపల్లిలో 23 ఎకరాలు, గన్నవరంలో 40 ఎకరాలు... ఇలా నియోజకవర్గం మొత్తం మీద 1000 ఎకరాల భూమి ఎమ్మెల్యేలు చేతుల్లో ఉంది.

## తెలంగాణా భూదందాల్లోనూ వంశీపాత్ర!

కేవలం ఆంధ్రప్రదేశ్ లోనేగాక తెలంగాణా భూదందాల్లో సైతం వంశీ పాత్ర కీలకంగా ఉంది. ఈయన దందాల బాధితులు కక్షగట్టడంతో ఏక్షణాన ఏం జరుగుతుందోనని తనకు రక్షణగా ఓ ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటుచేసుకున్నారు వల్లభనేని వంశీ. తెలంగాణలోని మియాపూర్ భూములు, అక్రమ లావాదేవీల్లో వంశీ తలదూర్చారు. మంచిర్యాల జిల్లాలో 207 ఎకరాల అసైన్డ్ భూముల అక్రమ పట్టాల వ్యవహారంలో ఈయన పాత్ర కీలకంగా ఉంది. బిల్లుల చెల్లింపుల్లో కమీషన్లు, పోస్టింగుల్లో వసూళ్లు భూముల సెటిల్మెంట్లు... ఇలా చెప్పుకుంటే పోతే వంశీ అరాచకాలు అన్నీ ఇన్నీ కాదు.

## క్యాసినో నిర్వహణతో జిల్లాపరువు గంగలో!

అక్రమ సంపాదనకోసం వంశీ ఎంతకైనా తెగిస్తారన్నది ఉభయరాష్ట్రాల్లో పెట్టింది పేరు. అందులో భాగంగానే ఈ ఏడాది సంక్రాంతి సందర్భంగా తన ప్రాణమిత్రుడు కొడాలి నానితో కలసి గుడివాడలో మూడురోజులపాటు నిషేధిత క్యాసినో, క్యాబరేల నిర్వహణకు తెగబడ్డాడు వల్లభనేని వంశీ. గుడివాడలో మూడురోజులపాటు నిర్వహిం చిన క్యాసినోలో ఎంట్రీ టికెట్ ద్వారానే 200కోట్లు చేతులు మారాయి. హైదరాబాద్కు చెందిన తన స్నేహితుడు చీకోటి ప్రవీణ్తో కలిసి మన దేశంలోనే కాక నేపాల్, శ్రీలంక, థాయ్లాండ్లలోనూ 'బిగ్ డాడీ' పేరుతో క్యాసినోలను నడిపారు. ప్రవీణ్తో కలిసి కొడాలి నాని, వల్లభనేని వంశీ అనేక సార్లు నేపాల్ వెళ్లారు. ఇక్కడ కొందరు వైసిపి నేతలు సంపాదించిన పాపపు సొమ్మును నేపాల్ తరలించి అక్కడ తెల్లధనంగా మార్చి తిరిగి మన దేశానికి తేవడంలో వంశీ మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నారు. చీకోటి ప్రవీణ్ బృందం నేపాల్లో నిర్వహించే మనీ లాండరింగ్ వంటి చీకటివ్యాపారాల్లో వల్లభనేని వంశీ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

అక్రమ కార్యకలాపాలే పెట్టుబడిగా వందలకోట్లకు పడగలెత్తిన వల్లభనేని వంశీ తమ వ్యవహారాలు బయటకొస్తాయని భావించినప్పుడు ప్రతిపక్షనేతలపై ఎదురుదాడికి దిగి వ్యవహారాన్ని డైవర్ట్ చేయడం నిత్య కృత్యంగా మారింది. మహనీయులు పుట్టినగడ్డలో ఇటువంటి చీడపురుగులు పుట్టి యావత్ రాజకీయాలను భ్రష్టుపట్టిస్తూ కృష్ణాజిల్లాకే తలవంపులు తెస్తున్నారు. ప్రజాస్వామ్యంలో అంతిమంగా ప్రజలే ప్రభువులు. చట్టంలో లొసుగులను, అధికారాన్ని అడ్డుపెట్టుకొని సమాజంలో పెద్దమనుషులుగా చెలామణి అవుతున్న ఇటువంటి నేరప్రవృత్తిగల నేతలకు బుద్ధి చెప్పాల్సింది చైతన్యవంతులైన ప్రజలే.

## 'ఎమ్మెల్సీ' బరినుంచి తప్పుకున్న స్వామి



విజయవాడ (చైతన్య రథం): ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సత్తిరాజు ఎస్.వి.యు.వి.ఆర్.ఎస్. స్వామి పోటీనుండి వైదొలిగారు. గురువారం ఏలూరు కలెక్టరేట్‌లో స్వామి తన నామినేషన్ విత్ డ్రా చేసుకున్నారు. ఎమ్మెల్సీ పోటీనుండి వైదొలగి టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతుగా పని చేయాలని టీడీపీ అధిష్ఠానం కోరడంతో స్వామి ఈ నిర్ణయం తీసుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ కోసం గత నాలుగు నెలలుగా స్వామి ఉభయ గోదావరి జిల్లాలలో విస్తృతంగా పర్యటించారు. స్వామి వృత్తిరీత్యా న్యాయవాది కావడంతో వివిధ బార్ అసోసియేషన్ల మద్దతు కూడగట్టారు. బ్రాహ్మణ సామాజిక వర్గం నుండి కూడా స్వామికి పెద్దఎత్తున ఆదరణ లభించింది. ఎన్నికలలో స్వామి సర్వశక్తులు కూడగట్టుకుంటున్న తరుణంలో టీడీపీ నుంచి ఆహ్వానం రావడంతో తెలుగుదేశం అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతుగా స్వామి పోటీ నుండి విరమించు కున్నారు. టీడీపీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్‌బాబు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, బిజెపి నాయకులు ఉపద్రష్ట నాగార్జున వెంటవుండి స్వామితో నామినేషన్ విత్ డ్రా చేయించారు.

## టీడీపీ గూటికి సత్తిరాజు స్వామి

**రాష్ట్ర అధ్యక్షులు పల్లా చేతుల మీదుగా పార్టీలో చేరిక**



విజయవాడ (చైతన్య రథం): ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ పోటీ నుంచి విరమించుకున్న రాజోలుకు చెందిన సత్తిరాజు స్వామి తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం ఎమ్మెల్సీ నామినేషన్ విత్ డ్రా చేసుకున్న అనంతరం స్వామి తన మిత్రులతో కలిసి విజయవాడకు వచ్చి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిశారు.

సత్తిరాజు స్వామికి పల్లా శ్రీనివాసరావు పసుపు కండువా కప్పి తెలుగుదేశంలో చేర్చుకున్నారు. టీడీపీలో కష్టించి పని చేసే ప్రతి నాయకుడికీ తగిన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా పల్లా వ్యాఖ్యానించారు.


**అచ్చెన్నను మర్యాదపూర్వకంగా కలిసిన స్వామి**

రాజోలుకు చెందిన ప్రముఖ న్యాయవాది సత్తిరాజుస్వామి అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ పిలుపు మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ పోటీ నుండి విరమించుకున్నందుకు సత్తిరాజు స్వామిని అచ్చెన్న అభినం దించారు. టీడీపీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్‌బాబు, టీడీపీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, బిజెపి నాయకులు ఉపద్రష్ట నాగార్జున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రాష్ట్రోత్సవంగా.. కోనసీమ ప్రభల తీర్థం

**సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేసిన తేజస్వి**





అమరావతి (చైతన్య రథం): కోనసీమ ప్రభల తీర్థాన్ని రాష్ట్రోత్సవంగా ప్రకటించాలని సీఎం చంద్రబాబుకి రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి విజ్ఞప్తి చేశారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఈమేరకు అభ్యర్థించారు. 400 ఏళ్ల చరిత్ర కలిగిన మహోత్సవానికి ఏటా 4 లక్షలమంది భక్తులు హాజరవుతారని, కోనసీమ ప్రాంత సంప్రదాయాలు, సంస్కృతికి ఈ ఉత్సవం ప్రతిబింబంగా నిలుస్తోందని సీఎం దృష్టికి తీసుకెళ్లినపుడు, సాను కూలంగా స్పందించారన్నారు. ఈమేరకు మీడియాకు ప్రకటన విడుదల చేస్తూ.. ఉత్సవాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, భారత ప్రభుత్వ సంస్కృతి మంత్రిత్వ శాఖ ప్రశంసించిన విషయాన్నీ సీఎం దృష్టికి తీసుకెళ్లానన్నారు. అలాగే, పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్‌కు విజ్ఞప్తి చేస్తే.. సానుకూలంగా స్పందించారని తేజస్వి పేర్కొన్నారు. కోనసీమ ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడంపట్ల పూర్తి అంకితభావంతో ఉన్నట్టు చెప్పారన్నారు. కోనసీమ ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండువగా గుర్తించడం వల్ల తెలుగు సంస్కృతి పునరుద్ధరణే కాకుండా.. స్థానికంగా ఘనంగా జరుపుకునే సంప్రదాయాలకు మరింత గౌరవం చేకూరుతుందని తేజస్వి పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

- **ఘన విజయమే మన లక్ష్యం**
- **టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు**
- **ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు, ముఖ్యనేతలు, కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్**



అమరావతి (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ నెల 27వ తేదీన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేలా మార్గ నిర్దేశం చేసేందుకు గురువారం తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, కృష్ణ, విజయవాడ జిల్లాల నాయకులు, కార్యకర్తలతో పల్లా శ్రీనివాసరావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా, ఆయన 20,000 మందికి పైగా కార్యకర్తలు, ఇన్‌ఛార్జిలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలకు ఎమ్మెల్సీ ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తనూ తప్పనిసరిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములుగా చేసుకోవాలని నాయకులకు సూచించారు. ఇందుకోసం, కార్యకర్తలు.. ఎంపిక చేయవలసిన 1వ, 2వ ప్రాధాన్య ఓటు పద్ధతులను వివరించి, ప్రతి ఓటర్‌ను చైతన్యపరుస్తూ, కమిటీల రూపంలో పని చేయాలని సూచించారు. అలాగే, మానిటరింగ్ సిస్టమ్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఎప్పటికప్పుడు పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. రాబోయే రెండు వారాలు పార్టీకి అత్యంత కీలకమైన సమయమని పేర్కొంటూ, గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని కూడా స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్ ద్వారా, కాంపెయిన్ ప్రక్రియలో ఎదురైన సమస్యలను గమనించి, వాటిని సర్దుబాటు చేసే విధంగా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు, మంత్రులు కలిసి పని చేయాలని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 3 నుండి 4 సార్లు సమావేశాలు నిర్వహించి, స్థానిక నాయకులు, కార్యకర్తలు అందరూ ఎన్నికల ప్రక్రియలో పాలుపంచుకునే విధంగా దృష్టి పెట్టాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా, నిబద్ధతతో పనిచేసి ఘన విజయాన్ని సాధించాలని పిలుపు ఇచ్చారు.

## ప్రోత్సాహంతోనే క్రీడల్లో సత్ఫలితాలు

**- శాప్ ఛైర్మన్ రవినాయుడు**

విజయవాడ (చైతన్యరథం): క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించి వారిని ప్రోత్సహిస్తే క్రీడల్లో సత్ఫలితాలు సాధించవచ్చనేది సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన అని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వివరించారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్‌ను ఏపీకి చెందిన అంతర్జాతీయ టెన్నికాయిట్ క్రీడాకారులు పి.రామారావు, వి.వినయ్‌కుమార్, ఆర్.మౌనికలు ఏపీ టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.డి.రామారావుతో కలిసి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ టెన్నికాయిట్ ఛాంపియన్‌షిప్‌లో వారు సాధించిన పతకాలు, విజయాల గురించి వివరించారు. పారా స్పోర్ట్స్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు వై.సత్తిబాబు ఏపీ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ రామస్వామితో కలిసి శాప్ ఛైర్మన్‌ను వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ క్రీడాకారులందరినీ సత్కరించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ప్రోత్సహించారు. క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేదిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.



# కక్ష సాధించాలనుకుంటే..

# అప్పుడే తేల్చేసేవాళ్లం!

- అక్రమ కేసుల సంస్కృతి వైసీపీదే
- చట్టబద్ధంగానే వంశీ అరెస్ట్
- అతని పాపాలకు అంతే లేదు..
- గన్నవరాన్ని దోచుకున్న గజదొంగ అతను
- నిప్పులు చెరిగిన మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే యార్లగడ్డ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల







అమరావతి (చైతన్యరథం): గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చేసిన పాపాలు పండాయి కాబట్టే పోలీసులు అరెస్ట్ చేశారని మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు ధ్వజమెత్తారు. టీడీపీ నుంచి గెలిచి వైసీపీలోకి ఫిరాయించిన వంశీ చేసిన అరాచకాలకు లెక్కే లేదన్నారు. అసభ్య పదజాలంతో రాయటానికి వీల్లేని బూతులతో టీడీపీ నేతలను దూషించిన, పార్టీ కార్యకర్తలపై, సామాన్య ప్రజలపై దాడులకు పాల్పడిన వంశీ అరెస్ట్ కావటంతో గన్నవరం ప్రజలు సంతోషిస్తున్నారన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం టీడీపీ నేతలు మీడియాతో మాట్లాడారు.

## చట్టబద్ధంగానే వంశీ అరెస్ట్: మంత్రి కొల్లు రవీంద్ర

తెలుగుదేశం పార్టీ కక్ష సాధింపులకు పాల్పడే పార్టీ కాదని, ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగించే పార్టీ అని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. జగన్ హయాంలో రాజారెడ్డి రాజ్యంగం అమలు చేసి అనేకమందిపై తప్పుడు కేసులుపెట్టారు. గన్నవరంలో టీడీపీ కార్యాలయం తగలబెట్టిన కేసులో ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్‌ని కిడ్నాప్ చేసి బెదిరించి భయపెట్టి తప్పుడు స్టేట్మెంట్ ఇప్పించారు. కిడ్నాప్ వ్యవహారంపై కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై వంశీని అరెస్ట్ చేశారు. ఏనాటికయినా ప్రజాస్వామ్యమే గెలుస్తుంది. జగన్‌ని నమ్మి తప్పులు చేసిన వారు ఏదోక రోజు అరెస్ట్‌కాక తప్పదు. అధికారం ఉంది కదా అని విర్రవీగితే ఏం జరుగుతుందన్న దానికి వంశీ అరెస్ట్ నిదర్శనం. వంశీకి రాజకీయ బిక్ష పెట్టి శాసనసభ్యుడిగా గెలిచేందుకు కారణం తెలుగుదేశం పార్టీ. కన్నతల్లిలాంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని వంశీ తగలబెట్టించాడు. వైసీపీ నాయకులు చేసిన అక్రమాలు, పాపాలపై విచారణ జరుగుతుంది. చట్టంనుంచి ఎవరూ తప్పించుకోలేరు. రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన కృష్ణా జిల్లాని వైసీపీ నాయకులు భ్రష్టు పట్టించారు. ఒక నాయకుడు క్యాసినో పెట్టిస్తాడు. నోటికొచ్చినట్టు బండ బూతులు తిడతాడు. ఒక మాజీ మంత్రి తీరప్రాంతంలో భూములు కొట్టేసాడు. ఇంకో మాజీ మంత్రి తన భార్యనే రేషన్ బియ్యం కేసులో ఇరుక్కునేలా చేసిన దుర్మార్గుడు. దాడులు చేసి, బూతులు తిట్టి జగన్ దగ్గర మెప్పు పొందాలని చూస్తే ఏమవుతుందో ఇప్పుడు చూస్తున్నాం. ఫిర్యాదు ఇచ్చిన దళితుడిపై బెదిరింపులకు, దుర్మార్గాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదు. జగన్‌రెడ్డి ఈ రాష్ట్రాన్ని ఏరకంగా దోచుకున్నారో సొంత బాబాయిని ఏరకంగా హత్య చేసారో అన్నీ బయటికొస్తున్నాయి. విచారణ వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నాం. కక్షపూరితంగా చేయాలనుకుంటే మా ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే అందరినీ జైల్లో పెట్టేవాళ్ళం. కూటమి ప్రభుత్వం ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడదు. ప్రజాస్వామ్యబద్ధంగానే ముందుకెళ్తుంది. అవినీతి, అరాచకాలకు పాల్పడినవారెవరూ శిక్షలనుంచి తప్పించుకోలేరని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## కబ్జాకోరు, బూతులరాయుడు వంశీ: ఎమ్మెల్యే యార్లగడ్డ

ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించాల్సినవారే చీడ పురుగుల్లా తయారయ్యారని, నాయకుడు మంచోడైతే సమాజానికి మంచి జరుగుతుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు అన్నారు. మహానుభావులు పుట్టిన నేలపై వల్లభనేని వంశీ పుట్టి ఈ నేలను అపవిత్రం చేశాడని దుయ్యబట్టారు. గత పదేళ్లనుంచి గన్నవరంలో మట్టిని అక్రమంగా తవ్వి తరలించారు. తెలుగుదేశం ప్రభుత్వం గన్నవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే వంశీ వాటిని దుర్వినియోగం చేశారు. సభ్య సమాజం తలదించుకునేలా వంశీ ప్రవర్తన ఉంటుంది. వంశీలో ఏంచూసి జగన్ పార్టీలోకి తీసుకున్నాడో తెలియదు. చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా తీసేయాలనే కుట్రతోనే వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నాడు. చేసిన పాపాలకు నేడు జగన్ ప్రతిపక్ష హోదాకు కూడా తగడని ప్రజలు తిరస్కరించారు. చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా పోగొట్టడానికి రాజీపడమంటే నేను రాజీ పడలేదు. నాకు క్యారెక్టర్ ముఖ్యమని చెప్పాను. జగన్ ఇలాంటి విష సంస్కృతినే ప్రోత్సహిస్తారు. 2014, 2019లో పోటీచేసిన డాక్టర్ దుట్టా రామచంద్రరావుగానీ, నేనుగానీ ఎప్పుడూ బూతులు మాట్లాడలేదు. దుట్టా, నేను పోటీ చేసినప్పుడు ఎలాంటి అక్రమాలు జరగలేదు. నాపై అనేక నిరాధార నిందలు మోపారు. గన్నవరంలో 400మంది వైసీపీ నాయకుల మీద కేసులు పెట్టించినా అన్నీ మరిచిపోయి వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నాడు. వైసీపీలో అవమానాలు భరించలేక నేను పార్టీ మారాను. జగన్‌కు రౌడీలంటే ఇష్టం. వల్లభనేని వంశీ కూడా ఒక రౌడీ కాబట్టి ఆయనను జగన్ తన పార్టీలోకి చేర్చుకున్నాడు. వంశీ అక్రమ లే అవుట్లతో కామన్ సైట్లన్నీ అన్యాక్రాంతం చేశాడు. విజయవాడ రూరల్ మండలంలో రోడ్లకు ఆనుకొని ఉన్న భూములను కార్పొరేషన్‌లో లేకుండా చేశారు. రూరల్ మండలంలో ఉన్న 9 గ్రామాల్లో ఒక్క లే అవుట్‌లో కూడా కామన్ సైట్ వాడుకోలేని పరిస్థితి తీసుకొచ్చి అన్నింటినీ కబ్జా చేశారు. బ్రహ్మలింగం చెరువు, పోలవరం మట్టిని అమ్ముకున్న పాపం ఊరికే పోదని, అది శాపంలా వెంటాడుతుందని వంశీకి నేను పలుమార్లు చెప్పాను. పోలవరం మట్టిని తవ్వడం వల్లనే అంబాపురం వద్ద ఇటీవల బుడమేరు పొంగి విజయవాడను ముంచేసింది. ఎయిర్‌పోర్టు భూముల్లో కూడా వంశీ అవినీతికి పాల్పడ్డారు. వైసీపీ నాయకుడైన తోట వెంకయ్య అనే డాక్యుమెంట్ రైటర్‌ను అడ్డం పెట్టుకొని అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడాడు. ఆయన అవినీతి చరిత్ర గురించి పుంఖాను పుంఖాలుగా చెప్పుకోవచ్చు. గత పదేళ్లుగా ఎమ్మార్వోలుగా పనిచేసిన వారిమీద విచారణ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని కోరుతున్నాను. మాధురి, పాత ఎమ్మార్వో నరసింహులు వీరిద్దరూ ట్యాంపరింగ్ చేయని రికార్డులు లేవు. తెలుగుదేశం పార్టీలో ఉన్నపుడు వంశీ కోసం పనిచేసిన వారి మీదనే వంశీ అక్రమ కేసులు బనాయించారు. నరసయ్య ఇంటిపై దాడి చేసిన మాట వాస్తవం కాదా? రంగబాబు కాళ్లు విరగ్గొట్టిన మాట వాస్తవం కాదా? అని ఎమ్మెల్యే యార్లగడ్డ నిలదీశారు.

## అక్రమ కేసుల సంస్కృతి వైసీపీదే: ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల

అరాచకశక్తి వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తే కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందంటూ వైసీపీ నాయకులు గగ్గోలు పెడుతున్నారని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ తప్పుబట్టారు. అక్రమ అరెస్టులకు, కక్ష సాధింపులకు పాల్పడటంలో వైసీపీ నాయకులకు సాటి ఎవరూ లేరన్నారు. చంద్రబాబు, కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడుపై అక్రమ కేసులు బనాయించి అధికార దుర్వినియోగం చేసిన పార్టీ వైసీపీ. 2023లో గన్నవరం టీడీపీ ఆఫీసులో సమావేశం జరుగుతుంటే వంశీ నాయకత్వంలోని అల్లరి మూకలు పార్టీ ఆఫీసుపై దాడి చేసి కార్లు తగలబెట్టి, కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం చేస్తే సత్యవర్ధన్ అనే వ్యక్తి ఫిర్యాదు ఇస్తే నాటి వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. పైగా ధ్వంసం చేసింది తెలుగుదేశం పార్టీ ఆఫీసునయితే, తిరిగి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపైన అక్రమ కేసులు బనాయించారు. ఇంతకన్నా అన్యాయం ఉంటుందా? మహిళలపైనా కేసులు బనాయించి నిర్బంధంలో ఉంచిన దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీ. ఆఫీసులో పనిచేసే షెడ్యూల్ కులానికి చెందిన సత్యవర్ధన్ దాడిపై కంప్లైంట్ ఇస్తే దానిని బలహీనపరిచేందుకు అతన్ని కిడ్నాప్ చేసి బెదిరించి సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారు. కిడ్నాప్‌పై సత్యవర్ధన్ కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదుపై వంశీని పోలీసులు అరెస్ట్ చేసారు. దళితుడిని కిడ్నాప్ చేసి బెదిరించి, లొంగదీసుకుని కేసుని తారుమారు చేయాలని చూసింది వాస్తవం కాదా? ఐపీసీ సెక్షన్ 506 ప్రకారం సాక్షుల్ని బెదిరించడం తీవ్రమైన నేరం. అక్రమ కేసులని మాట్లాడుతున్న వైసీపీ నాయకులు వారినిమించిన అక్రమార్కులు ఎవరూ లేరన్న వాస్తవాన్ని తెలుసుకోవాలి. గన్నవరం నియోజకవర్గంలో వంశీ సాగించిన దుర్మార్గాలకు అంతే లేదు.

పోలవరం కాల్వపై లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వేసి, బ్రహ్మలింగం చెరువులోని మట్టిని తవ్వేసి అమ్ముకుని ఎయిర్పోర్ట్ భూముల్ని కూడా వదలకుండా తవ్వేశాడు. నకిలీ పట్టాలిచ్చి ప్రజలని మోసం చేసిన దుర్మార్గుడు వంశీ. ఆయన హయాంలో గన్నవరంలో రూ.4వేల కోట్ల దోపిడీ జరిగింది. వంశీ చేసిన దుర్మార్గాలు, అక్రమాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి. తప్పుచేసిన ప్రతి ఒక్కరూ చట్టం ముందు సమానమే. చేసిన తప్పులకు చట్టప్రకారం శిక్ష అనుభవించాల్సిందే. వైసీపీ నాయకులు అక్రమ అరెస్టులని మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. లోకేష్ ప్రజాస్వామ్య పద్ధతిలో పాదయాత్ర చేస్తుంటే అడుగడుగునా ఆటంకాలు సృష్టించి నాపై, కొల్లు రవీంద్ర, యార్లగడ్డ వెంకటరావులపై తప్పుడు కేసులు పెట్టారు. అక్రమ కేసులు పెట్టే సంస్కృతి వైసీపీదే అని కొనకళ్ల దుయ్యబట్టారు.

## వంశీకి తగిన శాస్తి

**- టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం**

అమరావతి (చైతన్యరథం): వల్లభనేని వంశీలాంటి అరాచకశక్తులను వేటాడే ఆట మొదలైందని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వంశీ, దేవినేని అవినాష్, కొడాలి నాని చీడపురుగులుగా అభివర్ణించారు. కన్నతల్లిలాంటి పార్టీ కార్యాలయంపై దాడి చేసిన దుర్మార్గులని మండిపడ్డారు. ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరిగింది. వంశీ అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. నారా లోకేష్ రెడ్‌బుక్ ఓపెన్ అయితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలుస్తుంది. వంశీ, అతడి అనుచరులు నా ఇంటిపైన దాడికి వచ్చిన సందర్భంలో ఆనాడు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. ఈ ఫిర్యాదుపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలని బ్రహ్మం కోరారు.

# మృగాలు ఉండాల్సింది జైల్లోనే!

- మరో నాలుగైదు జంతువులూ ఊచలు లెక్కపెట్టాల్సిందే
- రాష్ట్రంలో జగన్‌రెడ్డిని మించిన చీటర్ లేరు
- వంశీలాంటి వాళ్లను ప్రోత్సహించే జగన్‌కు పార్టీ నడిపే అర్హత లేదు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి మండిపాటు

అమరావతి (చైతన్యరథం): వల్లభనేని వంశీలాంటి పశువు బయట ఉండకూడదని, జైల్లో ఉండాలని ప్రజలందరూ కోరుకున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ దేశంనుంచి పారిపోయే ప్రయత్నం చేసిన వంశీ చివరకు జైలులో ఊచలు లెక్కబెడుతున్నాడన్నారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన వ్యక్తి... వంశీ వాడిన భాషకు ఫ్యాక్షన్ ఏరియాలో అయితే ప్రాణాలతో ఉండేవాడు కాదన్నారు. 'అరెస్టు తర్వాత కూడా రకరకాల నాటకాలకు తెరలేపాడు. మా పార్టీ కార్యాలయంపై దాడి కేసులో ఒక పేద వ్యక్తిని ప్రాణాలు తీస్తానని భయపెట్టి కేసు వెనక్కి తీసుకుంటున్నట్టు చెప్పించి కొత్త నాటకానికి తెరలేపాడు. వల్లభనేని వంశీ చేసిన పాపాలు ఒకటీ రెండూ కాదు.. లెక్క లేనన్ని. అతడి భాషకు అడ్డూఅదుపు లేదు. అధికారంలో లేనప్పుడు చంద్రబాబు ఏం పీకుతాడంటూ అసభ్యకరంగా దూషించాడు. లోకేష్ గురించి అనుచిత వ్యాఖ్యలతో రెచ్చిపోయాడు.వంటినిండా కొవ్వు పెంచుకుని పెద్దపుడింగిలా నోటికొచ్చినట్టు పిచ్చి కూతలు కూస్తూ చెలరేగాడు.వంశీది అసలు మనిషి జన్మేనా..? అతనిలో మానవత్వముంటే అలాంటి మాటలు మాట్లాడడు. క్రూరమృగంలాంటి వంశీని మొదట ఆయన కుటుంబసభ్యులే శిక్షించాలి. అతడు క్షమించాల్సిన వ్యక్తి కాదు. మా నాయకులను ఏం పీకుతారంటూ కూసిన వంశీ.. ఎన్నికల ఫలితాల సమయంలో మొదటి రౌండ్‌లోనే అమెరికాకు పారి పోయాడు. ఇండియాను వదిలి పారిపోయే ప్రయత్నం చేసిన పిరికిపంద వల్లభనేని వంశీ. వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగా క్రూరమైన పాలన ఇప్పుడు లేదని గ్రహించి తిరిగి ఇక్కడే ఉంటున్నాడు. వల్లభనేని వంశీ పేరు చెబితేనే జగత్ కిలాడీ చార్లెస్ శోభారాజ్ గుర్తుకొస్తాడు' అంటూ సోమిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎవరు మోసగాడు?

చంద్రబాబు చీటర్ అంటూ సాక్షిలో జగన్మోహన్‌రెడ్డి ప్రకటనలు చూశాం. మద్యపాన నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి, ప్రతి నెలా రూ.350 కోట్లు చొప్పున రూ.20 వేల కోట్లు దోచుకోవడంతోపాటు నాసిరకం మందుతో ప్రజల ప్రాణాలు తీసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. ఇక్కడ చీటర్ జగన్మోహన్ రెడ్డా? ప్రజా సంక్షేమం కోసం అహరహం పనిచేస్తున్న చంద్రబాబు నాయుడా? చెప్పాలి. అధికారంలోకి వచ్చిన వారంలో సీపీఎస్ రద్దు అన్నాడు. ఏటా జాబ్ క్యాలెండర్‌తో పోస్టుల భర్తీ అన్నాడు. ఏటా డీఎస్సీ నోటిఫికేషన్ అని ప్రగల్భాలు పలికాడు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని ప్రజలను



మోసం చేసింది జగన్మోహన్ రెడ్డి కాదా? మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి అసలు రాజధానే లేకుండా చేసిన చీటర్ ఎవరు? ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేసి ఈరోజు మా నాయకుడిని చీటర్ అంటావా? మీరెంత... మీ బతుకెంత? అని సోమిరెడ్డి మండిపడ్డారు.

## చట్టానికి లోబడే..

తల్లిని, చెల్లిని దూరం చేసుకున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి. వైసీపీలో ఒక్క జగన్‌రెడ్డే కాదు. పైనుంచి కింది వరకు అందరూ అలాగే ఉన్నారు. ప్రధానంగా వంశీలాంటి నలుగురైదుగురు చేయగూడని నేరాలు చేశారు. వారెవరూ చట్టానికి అతీతులు కాదు. మా కార్యకర్తల్ని కొట్టడం, చంపడం, దోచుకోవడం లాంటివి చేసిన జంతువులన్నీ కచ్చితంగా ఊచలు లెక్కపెట్టాల్సిందే. రాష్ట్రంలో ప్రజలతోపాటు టీడీపీ కార్యకర్తలు కొంచెమైనా తృప్తిగా ఉండాలంటే గత ఐదేళ్లు అరాచకాలకు పాల్పడిన వారికి శిక్ష పడాలి. మేము చేయని తప్పులకు అక్రమ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం. అర్ధరాత్రుల వరకూ పోలీసు స్టేషన్లలో కూర్చోబెట్టారు. మా నాయకుడు చంద్రబాబు నాయుడుతోపాటు సామాన్య కార్తకర్తలెందరినో జైలులో పెట్టారు. మా ప్రభుత్వం చట్టానికి లోబడి ముందుకు సాగుతూ అరాచకాలకు పాల్పడిన వారిని శిక్షించడం ద్వారా ప్రజల్లో భరోసా నింపుతుందని సోమిరెడ్డి ఉద్ఘాటించారు.

## వంశీని సమర్థించటం సిగ్గుచేటు

బొత్స, భూమనలు బ్లడ్ టెస్ట్ చేయించుకోవాల్సిన అవసరముంది. వారిలో మనుషులకు ఉండాల్సిన రక్తం ఉందా? అని పరిశీలించాలి. వంశీ అరెస్ట్‌పై మీడియా ముందు చిలక పలుకులు పలకడం కాదు. తప్పు చేసిన రోజే చెక్కతో కొట్టుండాలి. మనుషులు వాడకూడని భాష వాడిన వంశీని సమర్థించడం సిగ్గుచేటు. ఆయనను అరెస్ట్ చేయకుండా ఏంచేయాలో చెప్పండి. ఏ తప్పు చేయకపోతే మొదటి రౌండ్ ఫలితం తర్వాతే ఎందుకు పారిపోయాడు. ఇలాంటి వారిని సమర్థించి, ప్రోత్సహించే జగన్మోహన్ రెడ్డికి ఒక రాజకీయ పార్టీని నడిపే అర్హతే లేదు. జగన్మోహన్‌రెడ్డిని చూసి అందరూ అలాగే తయారవుతున్నారు. జైలుకు పోతే ముఖ్యమంత్రి కావొచ్చని నాయకులను ప్రోత్సహించే నాయకుడిని గతంలో ఎప్పుడూ చూడలేదు. వల్లభనేని వంశీ అరాచకాలు, దోపిడీలు, దుర్మార్గాలపై సీఐడీతో సమగ్ర విచారణ జరిపించాలని సోమిరెడ్డి డిమాండ్ చేశారు.

# వంశీ.. ఓ అరాచక శక్తి

- అతని అరెస్ట్‌తో గన్నవరం పండగ చేసుకుంటోంది
- వంశీ అరెస్ట్‌ను నరకాసురుడి వధగా భావిస్తున్న ప్రజలు
- అతనొక అర్గనైజ్డ్ క్రిమినల్, పెద్ద దోపిడీదారు
- అరాచకాలకు పాల్పడినవారికి ఎప్పటికైనా శిక్ష తప్పదు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజం

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో అరాచకానికి, అక్రమాలకు, దౌర్జన్యాలకు, దోపిడీలకు కేరాఫ్‌గా గన్నవరం నియోజకవర్గాన్ని మార్చేసిన మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌ను నరకాసురుని వధగా భావించి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. గత వైసీపీ పాలనలో విచ్చలవిడిగా రెచ్చిపోయి పేదలు, ఎస్సీలు, ఎస్టీలతో పాటు సామాన్య ప్రజలపై దాడులు చేసి దౌర్జన్యాలకు పాల్పడిన వైసీపీ నేతల పాపాలు ఒక్కొక్కటిగా పండుతున్నాయన్నారు. ఆ కోవలోనే అరాచకాలకు పాల్పడి అధికారం పోయిన వెంటనే చేసిన పాపాలకు కటకటాల్లోకి వెళ్లాల్సి



వస్తుందన్న భయంతో కలుగులోకి వెళ్లి దాక్కున్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని నేడు పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారని వర్ల తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియాతో వర్ల రామయ్య మాట్లాడుతూ వంశీ అరెస్ట్‌పై గన్నవరం ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. అరాచక పాలకులు, అరాచకానికి పాల్పడిన వ్యక్తులు ఎక్కడ ఉన్నా.. ఎప్పటికైనా శిక్ష అనుభవించి తీరాల్సిందే. విజయవాడలో ఉన్న మరో ఆరాచక శక్తి వంశీని అమాయకుడని చెప్పడం హాస్యాస్పదం. వంశీ ఒక అర్గనైజ్డ్ క్రిమినల్ అని గన్నవరం ప్రాంత ప్రజలే ఆరోపిస్తున్నారు. మూడో కంటికి తెలియకుండా హత్యలు చేయించగలడని అనుకుంటున్నారు. నేరం చేయడంలో ఇంత ఘనాపాటి అయిన వంశీని అరెస్ట్ చేస్తే వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్నారు. టీడీపీ కార్యాలయాన్ని తగలపెట్టి.. టీడీపీ నేతలపై దాడులు చేసి తిరిగి టీడీపీ నేతలపైనే అక్రమ కేసులు పెట్టించిన వ్యక్తి వల్లభనేని వంశీ. చివరకు మహిళలను కూడా 50 రోజులు జైలుకు పంపిన సైకో మనస్తత్వం కలిగిన వ్యక్తి. ఇలాంటి అరాచక ఆర్గనైజ్డ్ క్రిమినల్‌పై సెక్షన్ 111 కింద కూడా కేసు పెట్టాలి. పట్టిసీమ కాలువ కట్టలపై మట్టిని అక్రమంగా తవ్వేసి అమ్ముకున్న పెద్ద దోపిడీదారుడు. దొంగపట్టాలు పంపిణీ చేసిన చీటర్. బాపులపాడులో హత్యాయత్నంతోపాటు ఎన్నో అక్రమాలకు వంశీ కేరాఫ్‌గా ఉన్నాడు. ఈ దుర్మార్గాలపై ప్రశ్నించిన మా నేతలపై నోరుంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడాడు. కంసుడిలా మా పార్టీ నుండి వెళ్లి మా పార్టీపైనే విషం చిమ్మాడు. అక్రమాలు, దోపిడీలతో లెక్కలేనంతగా ఆస్తులను పోగేసుకుని ప్రశ్నిస్తే దౌర్జన్యం చేశాడు. ఆలస్యమైనా చట్టం ముందు దోషికి శిక్ష పడాల్సిందే. ఇటువంటి అరాచక శక్తులు గన్నవరంతోపాటు విజయవాడ, గుడివాడ, మచిలీపట్నం, మాచర్ల, విజయనగరం, పులివెందుల, రాజంపేటల్లో కూడా ఉన్నారు. వంశీతోపాటు వారికీ చిప్పకూడు తప్పదని వర్ల రామయ్య హెచ్చరించారు.

# వంశీ పాపం పండింది!

- జగన్ అండతో రెచ్చిపోయి.. ఇప్పుడు జైలుకు
- వందల కోట్లు దోచుకున్న దోపిడీదారు
- తప్పు చేసిన వారు తప్పించుకోలేరు..
- మంత్రి వాసంశెట్టి సుభాష్



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ పాలనలో జగన్ మోహన్‌రెడ్డి అండతో అప్పటి గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రెచ్చిపోయి లెక్కలేనన్ని అరాచకాలకు పాల్పడ్డారని రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. ఈనాటికి పాపంపండి జైలుకు వెళ్లారన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ తరపున రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన వంశీ తదుపరి సొంత పార్టీకి ద్రోహం చేసి తన స్వార్థ ప్రయోజనాల కోసం జగన్‌తో చేతులు కలిపి విధ్వంసాలు సృష్టించాడని మండిపడ్డారు. అనుచరులతో వేలాది ఎకరాల కబ్జా చేసిన ఇతడు లీడర్ కాదు, పొలిటికల్ బ్రోకర్ అని దుయ్యబట్టారు. సాధారణ ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా ఉంటూ 2014లో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారని, తదుపరి 2019లో కూడా తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొంది అనంతరం స్వార్థ ప్రయోజనాల కోసం జగన్‌తో జతకట్టి ఎమ్మెల్యేగా కోట్లకు పడగలెత్తాడని విమర్శించారు. ప్రముఖ రాజకీయ నాయకుల అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు బ్రోకర్ వంశీ అంటూ విమర్శించారు. తన ప్రయోజనాల కోసం దేవాలయాలను, దేవుడి విగ్రహాలను తరలించి, వందల కోట్ల మట్టిని అక్రమంగా తవ్వుకున్నాడని వంశీపై మంత్రి వాసంశెట్టి నిప్పులు చెరిగారు. జగనన్న కాలనీలకి భూమి అభివృద్ధి పేరుతో ఎకరాకు పది లక్షల రూపాయలు చొప్పున రూ.170 కోట్లు నొక్కేసిన వంశీ నీతిమంతుడు ఎలా అవుతాడని ప్రశ్నించారు. ఏపీలోనేకాకుండా తెలంగాణలోనూ సెటిల్మెంట్ రాజుగా గణతికెక్కారన్నారు. తనకు భవిష్యత్తునిచ్చిన తెలుగుదేశంపట్లగాని, ఎన్టీ రామారావు పట్లగాని, చంద్రబాబు పట్లగాని ఏమాత్రం విశ్వాసం లేని స్వార్థపరుడు వంశీ అన్నారు. ఇతడికి తగిన శాస్తి జరగాల్సిందేనని చెబుతూ ఇన్నాళ్లకు పాపం పండి జైలుకి వెళ్లారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఇంకా అనేకమంది ఇలాంటి వ్యక్తులు ఉన్నారని వారిపై కూడా అధికారులు దృష్టి సారించి తగు బుద్ధి చెప్పాలని సూచించారు. వల్లభనేని అరెస్ట్ నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని మంత్రి వాసంశెట్టి కోరారు.

# బర్డ్ ఫ్లూ పై ఆందోళన వద్దు

- నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నాం
- నియంత్రణకు పటిష్టమైన చర్యలు
- మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ




అమరావతి (చైతన్యరథం): బర్డ్ ఫ్లూపై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్థక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ సమస్యపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే అప్రమత్తమై కేంద్ర ప్రభుత్వ పశుసంవర్థక శాఖ జాయింట్ సెక్రటరీతో పాటు భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్ శాస్త్రవేత్తలతో కూడా చర్చించారన్నారు. కేంద్రం నుండి ఇప్పటికే పలు బృందాలు రాష్ట్రానికి వచ్చాయని, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్థక శాఖ జాయింట్‌సెక్రటరీ కూడా శుక్రవారం రాష్ట్రానికి రానున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బర్డ్ ఫ్లూ విషయంలో ప్రజలు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఎటువంటి భయం లేకుండా బాగా ఉడికించిన గుడ్లను, మాంసాన్ని నిరభ్యంతరంగా తినవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలు, సమాచారంతో గందరగోళానికి గురికావొద్దన్నారు. ప్రజలు బయాందోళనలకు గురయ్యేలా బర్డ్ ఫ్లూ పై తప్పుడు వార్తలు, సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### అప్రమత్తంగా యంత్రాంగం

బర్డ్ ఫ్లూ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను చేపట్టిందన్నారు. ఏలూరు జిల్లా బాదంపూడి, పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు, కానూరు, కృష్ణా జిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు పౌల్ట్రీల్లో ఈ వ్యాధి సోకినట్లుగా గుర్తించి ఆయా ప్రాంతాలను బయో సెక్యూరిటీ జోన్లుగా ప్రకటించి, అధికారులను, సిబ్బందిని ఆయా ప్రాంతాలకు పంపించి వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిలో రాకపోకలను, దాణా రవాణాను నియంత్రిస్తున్నామని, ఒకటి నుండి తొమ్మిది కిలోమీటర్ల పరిధిలో ముందస్తు జాగ్రత్తలను కూడా తీసుకుంటున్నామని, ఈ పరిధికి బయటనున్న ప్రాంతాల్లో ఎటువంటి ప్రభావం ఉండదని మంత్రి తెలిపారు. ఇతర ప్రాంతాల్లో ఈ వ్యాధి సోకిన దాఖలాలు ఇప్పటి వరకూ ఏమీ కనిపించలేదని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, పశు సంవర్థక శాఖ, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారన్నారు.

### సైబీరియన్ పక్షుల రెట్టల ద్వారా..

రాష్ట్ర పశు సంవర్థక శాఖ సంచాలకులు డా.టి.దామోదర నాయుడు మాట్లాడుతూ సైబీరియన్ వలస పక్షులు రెట్టల వల్ల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందిందన్నారు. ఆయా ప్రాంతాలను రెడ్ జోన్‌లుగా ప్రకటించి వ్యాధి నియంత్రణా చర్యలను తీసుకుంటున్నామన్నారు. ఇప్పటి వరకూ 14 వేల కోళ్లను కాల్చేయడంతో పెద్దసంఖ్యలో గుడ్లను ధ్వసం చేశామన్నారు. మరో రెండు, మూడు పౌల్ట్రీల్లో 1.40 లక్షల కోళ్ల వరకూ ఉన్నాయని, వాటిని కూడా కాల్చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## చట్టం మా చేతులు కట్టేసింది...

### లేకపోతే వంశీ పని ఎప్పుడో అయిపోయేది

**- మాజీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు**



అమరావతి (చైతన్యరథం): వల్లభనేని వంశీ లాంటి ఒక ఆకు రౌడీ, చీప్ పర్సన్, దద్దమ్మని కక్షపూరితంగా అరెస్ట్ చేయాలంటే కౌంటింగ్ రోజే కౌంటింగ్ స్టేషన్ దాటకుండానే బొక్కలో వేసేవాళ్లమని... మా నాయకులకి వ్యవస్థల మీద చట్టాల మీద గౌరవం ఉంది కాబట్టి అటువంటి పనులు ఈ రోజు వరకు చేయలేదని మాజీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చట్టాలు వ్యవస్థలోకి లోబడి చర్యలు తీసుకోవాల్సి వచ్చినప్పుడు ఇటువంటి పశువులకి బుద్ధి చెప్పడానికి కొద్దిగా ఆలస్యం అవుతుందే కానీ... చట్టం నుంచి వారు తప్పించుకోలేరనే విషయం తెలుసుకుంటే బావుంటుందని వైసీపీ నాయకులను హెచ్చరిస్తున్నామన్నారు. తల్లిలాంటి పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. ఆ రోజే మీ అంతు చూసేవాళ్లం... మా అధినేత సహనం మమ్మల్ని మా కార్యకర్తలను ఆపిందని గుర్తుచేసుకోవాలి. గన్నవరం గజదొంగను నేడు అరెస్ట్ చేయడంతో నియోజకవర్గ ప్రజలు నేడు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు వల్లభనేని వంశీ, తన అనుచరులు గన్నవరం నియోజకవర్గంలో చేయని అరాచకం లేదు. వల్లభనేని వంశీ పీడ ఎప్పుడు పోతుందా అని ప్రజలు ఎదురుచూశారు. 2024 ఎన్నికల్లో టీడీపీ విజయంతో గన్నవరం ప్రజలకు కొంత ఉపశమనం, ఇప్పుడు అరెస్ట్‌తో మరింత ఉపశమనం పొందారు. ఒక పాపాత్ముడు ప్రజలను పీడించి దోచుకొని దౌర్జన్యాలకు పాల్పడినా సైకో జగన్ రెడ్డికి పట్టలేదు. ఐదేళ్ల పాటు రాష్ట్రంలో నేడు అరాచకాలు చేస్తాను... మీ మీ నియోజకవర్గాల్లో మీరు రెచ్చిపోండని ఆంబోతులను వదిలినట్టు నియోజకవర్గాల్లో వైసీపీ ఎమ్మెల్యేలను వదిలేశాడు. ఐదేళ్ల నరకంతో రాష్ట్ర ప్రజలు ఎంతో మానసిక వేదనకు గురయ్యారు. వేల మందిని చంపేశారు. దౌర్జన్యాలను ప్రశ్నిస్తే దాడులు చేసి హతమార్చారు. ఇదేంటని ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్‌లు ప్రశ్నిస్తే... కుటుంబాలను రాజకీయాల్లోకి లాగి నానా బూతులు తిట్టారు. జగన్ రెడ్డి అండ చూసుకొని రెచ్చిపోయిన గన్నవరం కేటుగాడి పని నేడు పోలీసుల అరెస్ట్‌తో వాడి ఆటలు ముగిశాయి. నియోజకవర్గంలో పందికొక్కులా దోచుకుతిన్నదంతా కక్కిస్తాం. కొండలు, చెరువులు, గుట్టలు, కాలువలు ఒక్కటేమిటి కమీషన్ రాజా జగన్ రెడ్డికి ఇవ్వాల్సిన ముడుపులు అందజేసి...అందినకాడికి దేన్నీ వదలకుండా దౌర్జన్యకాండ మోగించాడు. వల్లభనేని వంశీ పాపం పండింది. తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారని అంటున్న వైసీపీ నేతలు వాస్తవాలు చూడలేని గుడ్డివాళ్లు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ సైకోలపై ఎలాంటి కక్షసాధింపు చర్యలకు పాల్పడకుండా.. వారు చేసిన అవినీతి, అరాచకాలపై చట్టం ప్రకారమే ముందుకు వెళ్తుందని సత్యనారాయణ రాజు గుర్తుచేశారు.

## బర్డ్ ఫ్లూ వ్యాధి నివారణకు

# కట్టుదిట్టమైన చర్యలు

**వదంతులు నమ్మవద్దు - జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ విజయానంద్**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో రెండు మూడు జిల్లాల్లో కోళ్ళకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ వ్యాధిని నివారించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కే విజయానంద్ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన రాష్ట్ర పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, చనిపోయిన కోళ్ళను సక్రమంగా పూడ్చిపెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లు, పశుసంవర్ధక శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేసిందని వాటిని కలెక్టర్లకు పంపామని తెలిపారు. ఆ స్టాండర్డ్ ప్రోటోకాల్ మార్గదర్శకాలను తూచ తప్పక పాటించాలన్నారు.ఈ మార్గదర్శకాల ప్రకారం వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిని రెడ్ జోన్ గా ప్రకటించి అక్కడ రాకపోకలను, దాణా రవాణాను నియంత్రించాలని స్పష్టం చేశారు. ఒకటి నుండి తొమ్మిది కిలోమీటర్ల పరిధిలో ముందస్తు జాగ్రత్తలను చేపట్టాలని ఈ విషయంలో పశు సంవర్ధక శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సీఎస్ ఆదేశించారు.

ఈ విషయంలో ఎక్కడైనా ఏవైనా ప్రసార మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రసారం చేసినా వాటిని నమ్మి ఆందోళన చెందవద్దని, అదే సమయంలో అలాంటి వార్తలు, వదంతులు ప్రసారం చేసే వారి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ విజయానంద్ స్పష్టం చేశారు. బర్డ్ ఫ్లూ సోకిన ఏలూరు జిల్లా బాదంపూడి, పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు, కానూరు, ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు పౌల్ట్రీల్లో చేపట్టిన చర్యలను కలెక్టర్లను అడిగి తెల్సుకున్నారు. కోళ్ళ ఫారాల యజమానులకు కూడా దీనిపై పూర్తి అవగాహన కల్పించాలని చెప్పారు.

రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిన కిలో మీటరు పరిధిని రెడ్ జోన్‌గా ప్రకటించి అక్కడ కోళ్ళు, దాణా రవాణాను పూర్తిగా నియంత్రించాలన్నారు, ఆపై 10 కి.మీల పరిధిని సర్వైలెన్స్ జోన్‌గా ప్రకటించిన పర్యవేక్షించాలని చెప్పారు. చనిపోయిన కోళ్ళను సక్రమంగా పాతిపెట్టేలా చూడాలని దీనిపై ఆయా కోళ్ళ ఫారాల యజమానులకు తగిన అవగాహన కల్పించాలన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు మాట్లాడుతూ ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా అనే ఈ వైరస్ రాష్ట్రంలో మనుషులకు సోకినట్టు ఇప్పటి వరకూ రిపోర్టు కాలేదని స్పష్టం చేశారు. అంతేగాక అత్యంత అరుదుగా ఇది మనుషులకు సోకే అవకాశం ఉందని, గత ఐదేళ్ళలో దేశంలో మహారాష్ట్ర, హర్యానా, పశ్చిమ బెంగాల్ వంటి 5 రాష్ట్రాల్లో ఈ వైరస్‌కు సంబంధించి కేవలం నాలుగు కేసులు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు.

ఢిల్లీ నుండి కేంద్ర పశుసంవర్ధకశాఖ కమిషనర్ డా.అమిత్ మిత్రా వర్చువల్ గా పాల్గొని మాట్లాడుతూ ప్రతి జిల్లా, మండలంలో ఏర్పాటు చేసే కోళ్ళ ఫారాలను తప్పనిసరిగా రిజిష్టర్ చేయించాలని చెప్పారు. వ్యాధి సోకిన కిలోమీటరు పరిధిలో రెడ్ జోన్‌గా ప్రకటించి అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి శాంపిల్స్ నివేదికలు సమర్పించాలని చెప్పారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండ్యన్, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ దామోదర నాయుడు పాల్గొనగా కాకినాడ, తూర్పు, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు వర్చువల్‌గా పాల్గొన్నారు.

చైతన్యరథం

# చంపుతామని బెదిరించి ఇల్లు కబ్జా

- తురకా కిషోర్ అనుచరుల అరాచకాలపై బాధితుల ఫిర్యాదు
- తమకు న్యాయం చేయాలని విన్నపం
- అర్జీలు స్వీకరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రుడా చైర్మన్ బొద్దు వెంకటరమణ చౌదరి



అమరావతి (చైతన్యరథం): మాచర్లకు చెందిన వైసీపీ నాయకుడు తురకా కిషోర్ పేరు చెప్పి తమను చంపుతామని బెదిరించి తన కుమార్తెకు తాను ఇచ్చిన ఇంటిని కూల్చి కబ్జా చేశారని.. తమకు న్యాయం చేయాలని బాధితుడు చల్లా శివకుమార్.. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన ప్రజావేదిక కార్యక్రమంలో వినతి పత్రం ఇచ్చి వేడుకున్నారు.

ఈ దుర్మార్గానికి ఒడిగట్టిన పెద్దిరాజు, కృష్ణ, యండూరి వంశీ, ధనావత్ రమాదేవి, ఆమె భర్తపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేసి కబ్జా నుండి తమ ఇంటిని విడిపించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రుడా చైర్మన్ బొద్దు వెంకటరమణ చౌదరిలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

బాపట్ల జిల్లా భర్తిపూడిలో తమ గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా సర్వే నెంబర్ 65/2 లో అక్రమ లేఅవుట్లు వేసి విక్రయిస్తున్నారని.. దీంతో పంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోందని.. దీనిపై అధికారులు దృష్టి పెట్టి అక్రమ లేఅవుట్లను రద్దు చేయాలని ఆచంట అమరేష్ గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

వైసీపీ అధికారంలోకి వచ్చాక టీడీపీకి చెందిన ఎస్కే రమణారెడ్డిపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించి తనను సాక్ష్యం చెప్పాలని ఆ పార్టీ నేతలు ఒత్తిడి చేయగా తాను దానికి అంగీకరించకపోవడంతో తనను శ్రీశ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో పని నుండి తొలగించి ఉపాధి లేకుండా చేశారని చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన ఈ. రత్తమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు తిరిగి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణానికి చెందిన గంధం శ్రీధర్ గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. మైలవరం మండలం వెల్వడం గ్రామానికి చెందిన గూడూరు రవీంద్రారెడ్డి అనే వ్యక్తి తనకు ల్యాండ్ అగ్రిమెంట్ చేసి డబ్బులు తీసుకున్నాక మరోకరికి మళ్లీ పొలాన్ని అమ్మి తనను మోసం చేశాడని.. తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమంటే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని.. ఈ మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని.. దయచేసి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం కరాలపాడ గ్రామానికి చెందిన చల్లా మంగమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా వచ్చిన భూమిలోకి వెళ్లకుండా దారిలేదంటూ పై పొలం వారు తమను పొలంలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని.. దీనిపై సర్వే చేసి తమ పొలంలోకి వెళ్లేందుకు దారి కల్పించాలని వేడుకున్నారు.

మున్సిపల్, ఎండోమెంట్ అధికారుల అండతో మైదుకూరు టౌన్‌లోని ప్రొద్దుటూరు రోడ్డులో ఉన్న శ్రీమాధవాంజనేయస్వామికి చెందిన ఎండోమెంట్ భూములను కబ్జాదారులు అక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారని.. కబ్జాదారుల నుండి ఆ భూములను విడిపించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కడప జిల్లా చాపాడు మండలం చియ్యపాడు గ్రామానికి చెందిన శ్రీయపురెడ్డి రాజారామిరెడ్డి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.

వీఆర్వో ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్‌కు చెందిన పలువురు సభ్యులు గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు రావాల్సిన పీఎఫ్ బకాయిలను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని వేడుకున్నారు.







# బద్ధలైన వంశీ పాపాల పుట్ట

- అధికారం అండతో పేట్రేగి అరాచకాలు
- పెద్ద సైకో డైరెక్షన్‌లో నడిచిన చిన్న సైకో
- కక్ష సాధింపు కాదు, చట్టబద్ధంగానే అరెస్ట్
- వంశీ దోపిడీ మొత్తం బయటకు రావాలి
- మీడియాతో మాజీమంత్రి దేవినేని

అమరావతి (చైతన్యరథం): జగన్ కనుసన్నల్లో పని చేస్తున్న బ్రోకర్ వంశీ కటకటాల పాలయ్యాడు. పెద్ద సైకో డైరెక్షన్‌లో నడిచిన చిన్న సైకో జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వచ్చిందని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. దివంగత నాయకడు బచ్చుల అర్జునుడు గన్నవరం ఇంచార్జ్‌గా పనిచేస్తున్న సమయంలో, చావు బతుకుల్లో హాస్పిటల్లో ఉన్న సమయంలో వైసీపీ సైకో బ్లేడ్ బ్యాచ్ వందలాదిమందితో గన్నవరం టీడీపీ కార్యాలయం మీద వంశీ దాడి చేయించాడని, అంతేకాకుండా దగ్గరుండి కార్యాలయాన్ని, కార్లను తగలబెట్టించాడని దేవినేని దుయ్యబట్టారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియాతో దేవినేని మాట్లాడుతూ అనేక అఘాయిత్యాలకు పాల్పడిన వంశీని.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలకు పరిచయం చేస్తూ మంచివాడు, సౌమ్యుడు,మంచి స్నేహితుడంటూ చెప్పటానికి జగన్‌రెడ్డికి నోరెలా వచ్చిందని ప్రశ్నించారు. విజయవాడ ఎంపీగా పోటీచేసి ఓడిపోతే గన్నవరం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయించి వల్లభనేని వంశీకి రాజకీయ భిక్ష పెట్టింది టీడీపీనే. అన్నం పెట్టిన పార్టీ, కన్నతల్లిలాంటి పార్టీకే వంశీతీరని ద్రోహం చేశాడు. గన్నవరంలో నాయకులు, కార్యకర్తల శ్రమతో రెండు సార్లు గెలిచి అదే నాయకులకు, కార్యకర్తలకు వెన్నుపోటు పొడిచిన వంశీ శ్రీరంగ నీతులు చెప్పటం హాస్యాస్పదం. గన్నవరంలో వంశీ చేసిన అరాచకాలు, దోపిడీలు, భూ కబ్జాలకు లెక్కేలేదు. విమానాశ్రయం బాధితులకు అక్కడ భూములు ఇస్తే ఆ భూములను కూడా కొల్లగొట్టి గ్రావెల్ అమ్ముకున్నారు. సెంటు పట్టా పేరుతో పేదవాడికి ఇచ్చిన పొలం కూడా 10లక్షల విలువ చేసే దానిని 50లక్షలకు ప్రభుత్వానికి అంటకట్టి మళ్ళీ మెరక పేరుతో వందల కోట్లు దోచుకున్నాడు. బ్రహ్మలింగం చెరువులో, పట్టిసీమ కాలువ కట్టలపై మట్టిని పంది కొక్కులాగా వంశీ, ఆయన అనుచరులు దోచుకున్నారు. వీటిపై విజిలెన్స్ విచారణ జరిపించి త్వరితగతిన కేసులు నమోదు చేయాలి. ఇటువంటి అరాచక శక్తులు, సైకోలు, దోపిడీదొంగలు చేసేవాళ్ళు ప్రజా జీవితంలో ఉండటానికి అనర్హులని దేవినేని ధ్వజమెత్తారు.



## చట్టబద్ధంగానే అరెస్ట్

వంశీ పాపం పండి ఫిర్యాదుదారుడినే కిడ్నాప్ చేసి తప్పుడు వాంగ్మూలం ఇప్పించాడు. చట్టం అంటే గౌరవం లేదు. వ్యవస్థలు అంటే గౌరవం లేదు. పెద్ద సైకో జగన్ అయితే చిన్న సైకో వంశీ. ఆ పాపాల ఫలితమే ప్రస్తుత అరెస్ట్. వైసీపీ పాలనలో మాదిరిగా అర్ధరాత్రి వేళ పోలీసులు గోడలు దూకి అరెస్ట్ చేయలేదు. కొల్లి రవీంద్రను అరెస్ట్ చేసి తప్పుడు కేసులు పెట్టి 70-80 రోజులు జైల్లో పెట్టారు. నరేంద్రని కరోనా టైంలో అరెస్టు చేయించారు. పైల్స్ ఆపరేషన్ చేయించుకున్న అచ్చెన్నాయుడిని చేయించారు. తొమ్మిది నెలలుగా ప్రతి కార్యకర్త, నాయకుడు కూడా ఈ అరెస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడకుండా పోలీసులు చట్టబద్ధంగానే వంశీని అరెస్ట్‌చేశారు.పాపం బద్దలై,చేసిన దుర్మార్గానికి, కిడ్నాప్ కేసులో మూల్యం చెల్లించుకొని 2.0జగన్‌రెడ్డి డైరెక్షన్‌లో వంశీ కటకటాల పాలయ్యాడని దేవినేని అన్నారు..

## దోపిడీ మొత్తం బయటకు రావాలి

పుచ్చలపల్లి సుందరయ్య ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం గన్నవరం. అటువంటి నియోజకవర్గంలో వంశీ చేసినపాపాలు,కుట్రలు, కుతంత్రాలు, దందాలు, భూ సెటిల్మెంట్లు, వందల కోట్ల దోపిడీ, హైదరాబాద్ సహా రెండు రాష్ట్రాల్లోని భూదందాలు అన్నీ బయటికి రావాలి. మట్టి మాఫియాలో ఎంత దోపిడీ జరిగిందో బయటికి రావాలి. ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క దళారి,ఎక్కడికక్కడ భూ సెటిల్మెంట్లు, ఎక్కడికక్కడ అరాచకాలు. ఎక్కడెక్కడ ఎన్ని వందల కోట్లు దోచుకున్నారో బయటకి రావాలి. బ్రహ్మలింగం చెరువు అవ్వచ్చు.. ఎయిర్పోర్టు భూములకు సంబంధించిన దందాలు, భూకబ్జాలు, క్యాసినోలు,దందాలు మొత్తం బయటకు రావాలి. సంకల్ప సిద్ధి..ఎన్నికోట్ల కుంభకోణం అది. మొత్తం వివరాలు బయటికి రావాలి. రంగబాబు అనే టీడీపీ నాయకుడి మీద దాడిచేయించి కేసులుపెట్టావు. లోకేష్ బాబు పాదయాత్రలో రంగన్నగూడెంలో మేము వెళ్తా ఉంటే పాదయాత్రలో ఫ్లెక్సీలు కట్టి మా మీద దాడి చేయించే ప్రయత్నం చేసి మా మీదే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించావు. యార్లగడ్డ వెంకట్రావు,కొనకళ్ల నారాయణ, కొల్లు రవీంద్ర, నాపై, మొత్తం మా నాయకులు అందరి మీద ఎస్సీ, ఎస్టీ కేసులు, 307 కేసులు పెట్టించావు. అలాగే గన్నవరంలోని మా పార్టీ కార్యాలయం మీద దాడి చేసి, కార్లు తగలబెట్టి మళ్ళీ మా నాయకులు 27 మంది మీద ఎస్సీ, ఎస్టీ కేసులు, 307కేసులు, అడ్డగోలు సెక్షన్లు పెట్టి జైల్లో పెట్టించావు. ఒక మహిళా నాయకురాలు ఇంట్లో బట్టలు మార్చుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా పోలీసులు అరెస్ట్ చేసి, హనుమాన్ జంక్షన్‌లో లాక్కెళ్లారు. మహిళలని కూడా చూడకుండా అర్ధరాత్రి సమయంలో అరెస్ట్ చేయించి ఇబ్బందులు పెట్టావు. పోలీసులతో నువ్వు చేయించిన దుర్మార్గాలు, నీ బ్లేడ్ బ్యాచ్‌తో చేయించిన దాడులు, పట్టాభిని పోలీస్ స్టేషన్ తీసి తీసుకెళ్లి చేసిన అరాచకాలు ఒకటా రెండు ఎన్నని చెప్పాలి. జగన్‌రెడ్డి, వంశీ చేసిన అరాచకాలన్నింటికీ శిక్ష పడాలి.ఇటువంటి అరాచకాలు చేసిన ప్రతి ఒక్కరు శిక్షారులే. ఇటువంటి వాళ్ళందరికీ కూడా కటకటాలు లెక్కపెట్టే సమయంవచ్చింది.ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తిలేదని మాజీ మంత్రి దేవినేని స్పష్టంచేశారు.

# లోక్‌సభ స్పీకర్ కలిసిన ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఢిల్లీలో లోక్సభస్పీకర్ ఓం బిర్లాకు ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావును పరిచయం చేశారు. ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే ఈశ్వరరావులు విజయనగరం పార్లమెంట్ ఎచ్చెర్ల నియోజకవర్గంలో కొన్ని విషయాలపై ఓం బిర్లాకు వివరించారు. ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేస్తున్న సేవలను అప్పలనాయుడు స్పీకర్ కు వివరించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 22,493 మంది



విశాఖపట్నం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి మొత్తం 22,493 మంది ఓటర్లుగా నమోదయ్యారు. వీరిలో పురుషులు 13,508, మహిళలు 8,985 మంది ఉన్నారు. అత్యధికంగా విశాఖపట్నం జిల్లాలో 5,529 మంది ఓటర్లు ఉండగా, అతి తక్కువగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 568 మంది ఉన్నారు. కాగా ఈనెల 27వ తేదీన జరగనున్న ఎన్నికకు సంబంధించి ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ పూర్తయ్యింది. పది మంది నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణకు గురువారం వరకూ గడువు ఉంది. పోలింగ్ కోసం 123 కేంద్రాలు ఎంపిక చేశారు. వచ్చే నెల మూడో తేదీన ఓట్ల లెక్కింపు జరగనున్నది.

# వంశీ అరెస్ట్‌ను నరకాసురుడి వధగా ప్రజలు భావిస్తున్నారు : యార్లగడ్డ వెంకట్రావ్



విజయవాడ (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్‌ను గన్నవరం నియోజకవర్గంలో ప్రజలు నరకాసురుడి వధగా భావిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. వంశీ అరెస్ట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. అక్కడికి వచ్చిన ఎమ్మెల్యే యార్లగడ్డను పార్టీ కార్యకర్తలు ఎత్తుకుని హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... 2024 ఎన్నికల్లో వల్లభనేని వంశీ ఓటమి లక్ష్యంగా కూటమి నేతలంతా పనిచేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నుండే పోటీ చేసి గెలిచి ఆ కార్యాలయంపైనే దాడి చేయించారని మండిపడ్డారు. తాను వైసీపీలో ఉండగా అలాంటి పనులను ఎన్నడూ ప్రోత్సహించలేదని గుర్తు చేశారు. అంబటి రాంబాబు లాంటి వ్యక్తులు రాజ్యాంగం గురించి, ప్రజాస్వామ్య హక్కుల గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. శాసనసభలో మాట్లాడకూడని భాష మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న జగన్ కూడా ప్రోత్సహించిన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు 164 స్థానాలు ఇచ్చిన తమ ప్రభుత్వం ఎప్పుడు ప్రతికార రాజకీయాలకు చేయలేదని చెప్పారు. ప్రతీకర రాజకీయాలకు వెళ్లుముంటే అధికారంలోకి వచ్చిన వెంటనే వంశీపై చర్యలు ఉండేవన్నారు. రాజ్యాంగం గురించి మాట్లాడుతున్న వైసీపీ నేతలు వంశీ పార్టీలో చేరినప్పుడు ఎందుకు అతని చేత రాజీనామా చేయించలేదని నిలదీశారు. తెలుగు భాష మీద దాడి చేసే మాజీ మంత్రులను మాజీ ఎమ్మెల్యేలను జగన్ అదుపులో ఉంచుకోవాలని లేని పక్షంలో కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని జోస్యం అని చెప్పారు. నిండు సభలో తల్లి లాంటి భువనేశ్వరిని గన్నవరం మాజీ ఎమ్మెల్యే, గుడివాడ మాజీ ఎమ్మెల్యే అవమానించినప్పుడు జగన్ ఎందుకు మాట్లాడలేదని వైసీపీ ప్రశ్నించారు. జగన్‌కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని సవాల్ చేశారు. తామేమీ మీ నేతల మాదిరి సభలో అసభ్యపదజాలం వాడమని సభ మర్యాదలను గౌరవిస్తామని చెప్పారు. రాజ్యాంగంపై గౌరవం ఉంటే జగన్ అసెంబ్లీకి రావాలన్నారు.

# సిక్కోలు వాసుల్ని కలవరపెడుతున్న వింత వ్యాధి

• గిల్లన్ బ్యారే సిండ్రోమ్ (జీబీఎస్) అరుదైన వ్యాధి




శ్రీకాకుళం (చైతన్యథం): గిల్లన్ బ్యారే సిండ్రోమ్ (జీబీఎస్) అరుదైన వ్యాధి. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండల పరిధిలో పదేళ్ల బాలుడు ఈ వ్యాధి లక్షణాలతో ఇటీవల మరణిం చాడనే ప్రచారంతో... కలకలరం రేగుతోంది. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అప్రమత్తమై బుధవారం ఆ గ్రామంలో పర్యటించింది. బాలుడి తల్లిదండ్రులను ఆరా తీసింది. సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పరీక్షలు చేశారు. అయితే ఇది అంటు వ్యాధి కాదని, భయపడాల్సిన అవసరం లేదని దండుగోపాలపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.బి.సుధీర్ చెబుతున్నారు. కాపుగోదాయవలసలో వాతాడ యువంత్ (10) అనే బాలుడు ఈ వ్యాధితో మృతి చెందాడనే అనుమానంతో గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఇటువంటి వ్యాధి ఐదు లక్షల మందిలో ఒకరికి వస్తుందని తెలిపారు. శరీరంలో సోకిన ఇన్‌ఫెక్షన్ రోగిని కృంగదీస్తుందన్నారు. ముందుగా గొంతు నొప్పి, దగ్గు, డయేరియా, జ్వరంతో ప్రారంభమవుతుందని తెలిపారు. శరీర కణజాలాలను నిర్వీర్యం చేసి ఊపిరి ఆడకుండా చేస్తుందని తెలిపారు. దీనిపై గ్రామంలో అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ఇంకా ఎవరికైనా ఇటువంటి లక్షణాలు ఉన్నాయేమోననే విషయమై గ్రామంలో వైద్య సిబ్బందితో సర్వే చేశామని వివరించారు. జిల్లా కేంద్రం నుంచి వచ్చిన ఇద్దరు చిన్నపిల్లల వైద్య నిపుణులు ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారని ఆయన తెలిపారు. విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని సూచించామన్నారు. ఈ వ్యాధి సోకిందని గుర్తించడానికి మూడు రకాల వైద్య పరీక్షలు చేయాల్సి ఉందని వివరించారు. ఒక్క రకం వైద్య పరీక్ష మాత్రమే చేసినందున యువంత్ ఈ వ్యాధితో మృతి చెందాడని నిర్ధారణకు రాలేకపోతున్నామని వివరించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్రామంలో వైద్య పరీక్షలు చేశామని వైద్యాధికారి సుధీర్ తెలిపారు.

ఈ వ్యాధి వస్తే నరాల పనితీరుపై ప్రభావం చూపుతుంది. నరాల బలహీనత, తిమ్మిర్లు, కొన్నిసార్లు పక్షవాతానికి కారణమవుతుంది. చేతులు, కాళ్లు బలహీనమవుతాయి. ఈవ్యాధి సోకడానికి గల కచ్చితమైన కారణాలను వైద్యులు గుర్తించలేకపోతున్నారు. మూడింట రెండొంతుల మందికి సంక్రమణ లక్షణాలు కనిపిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇన్ఫెక్షన్, కొవిడ్-19 లక్షణాలైన గొంతు నొప్పి, జ్వరం, తలనొప్పి, జలుబు, దగ్గు, ఒంటి నొప్పులతో పాటు ఊపిరితిత్తుల పైన ప్రభావం చూపుతుంది. జీర్ణాశయానికి సంబంధించిన ఇబ్బందులు తలెత్తుతాయి. తరచుగా కాళ్లు, పాదాల్లో జలదరింపు ఉంటుంది. శరీరం, చేతులకు వ్యాపిస్తుంది. నడవడం, బరువులు ఎత్తడం కష్టమవుతుంది. కొంతమందికి చేతులు, ముఖంలో ముందుగా ఈ లక్షణాలు కనిపిస్తాయి. చేతి వేళ్లు, కాలి వేళ్లు, చీలమండలు (మణికట్టు)లో సూదులతో గుచ్చినట్లు ఉంటుంది. శరీరమంతా బలహీనపడుతుంది. సరిగా నడవలేకపోవడంతో పాటు మెట్లు ఎక్కేందుకు ఇబ్బందులు పడతారు. మాట్లాడడం, నమలడం (మింగడం) వంటి పనులు చేయలేకపోవడం, ప్రేవుల పనితీరులో సమస్యలు, గుండె అత్యంత వేగంగా కొట్టుకోవడం, రక్తపోటులో తేడా (ఎక్కువ, తక్కువ) ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. సాధారణంగా లక్షణాలు కనిపించిన రెండు వారాల లోపే నిస్సత్తువ ఆవరిస్తుంది.

# కూటమి ప్రభుత్వంలో దుర్మార్గాలకు తావులేదు : వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంలో దుర్మార్గాలకు తావులేదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ప్రజల ఎదురుచూపులు త్వరలో నెరవేరుతాయని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో గుడివాడ దుర్మార్గాలు, అవినీతిపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. తప్పు చేసిన వారు కూటమి ప్రభుత్వంలో తప్పించుకోలేరని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజల ఎదురుచూపులు నేడు ఫలించాయని, దుర్మార్గుడు వల్లభనేని వంశీ అరెస్టు అయ్యారంటూ సంచలన కామెంట్లు చేశారు. తప్పులు కప్పిపుచ్చుకునేందుకు మరిన్ని నేరాలు చెయ్యడం వైసీపీ మూర్ఖత్వానికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి దృశ్యాలను ప్రజలందరూ కల్లారా చూశారని తెలిపారు. అయినా సిగ్గు లేకుండా సినిమాల్లో మాదిరి బాధితుడిని కిడ్నాప్ చేసి భయభ్రాంతులకు గురి చేయడం దారుణమని ఎమ్మెల్యే మండిపడ్డారు. అరాచక వాదులపై సత్వర చర్యలు తీసుకోవడం అభినందనీయమని పోలీసులను కొనియాడారు. చట్ట ప్రకారమే కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే చెప్పారు. అన్యాయాలు చేసిన వారిపై ఆధారాలతోనే పోలీసులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వైసీపీ హయాంలో గుడివాడ మట్టిదోపిడి, భూముల ఆక్రమణ వంటి అంశాలపై విచారణ జరుగుతోందని వెల్లడించారు. గుడివాడ అరాచకాలు, అవినీతిపై త్వరలోనే చర్యలు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే రాము చెప్పుకొచ్చారు.

# విధ్వంసం సృష్టించి ప్రతి ఒక్కరూ ఊచలు లెక్క పెట్టాల్సిందే : పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని చూసుకుని రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి, విర్రవీగిన ప్రతి ఒక్కరూ ఊచలు లెక్క పెట్టాల్సిందేనని, వంశీ లాంటి వారిని వేటాడే ఆట ఇప్పుడే ప్రారంభమైందని, తెలుగుదేశంపార్టీ కార్యాలయాలపై దాడి చేసిన వారిని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జగన్‌ను రాష్ట్ర ప్రజలు పాతాళానికి తొక్కేసి సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన చంద్రబాబుకు పట్టం కట్టిన జగన్‌కి ఇంకా సిగ్గు రాలేదని, జగన్ చూసుకుని విర్రవీగిన వైసీపీ నేతలు అంతా జైలుకు వెళ్లాల్సిందేనని ఆయన తెలిపారు. ఎవరైనా చట్టానికి లోబడి నడుచుకోవాలని అయితే సభ్య సమాజం తలదించుకునేలా వల్లభనేని వంశీ వ్యవహరించాడని ఆయన విమర్శించారు. దళితులపై దాడులు చేసి బెదిరించాడని గన్నవరం ప్రాంతంలో మట్టి తవ్వకాల్లో ఎవరు చేశారో వంశీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పు చేసిన ఏఒక్కరు చట్టం నుంచి తప్పించుకోలేరని చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయాంపై దాడి చేసి, దగ్నం చేసిన వారిని, మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంపై దాడి చేసిన వారిని వదిలేది లేదని అలాంటి ఉన్మాదులు జైలుకు వెళ్లటం ఖాయమని ఆయన తెలిపారు. వల్లభనేని వంశీ తెలుగుదేశం పార్టీలో ఉండి పక్క పార్టీకి వెళ్లి సభ్య సమాజం సిగ్గుపడేలా మహిళలను సైతం అవమానకరంగా వంశీ మాట్లాడటం దుర్మార్గమన్నారు. దేవినేని అవినాష్, కొడాలి నాని వంటి చీడపురుగులు మహెూన్నత చరిత్ర కలిగిన నందమూరి తారకరామారావు కుమార్తె, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చానిక్యుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వంశీకి తగిన శాస్తి జరిగిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## పేరాబత్తులకే మొదటి ప్రాధాన్యత ఓటేయండి

**●పిలుపునిచ్చిన మాజీ మంత్రి కె.ఎస్ జవహర్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : ఈ నెల 27వ తేదిన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్ పిలుపునిచ్చారు. గురువారం రాజమహేంద్రవరం పార్లమెంట్ కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు పట్టణంలోని ఆయన నివాసంలో నియోజకవర్గ దళిత నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాత్తుల రాజశేఖరంకే మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. రాజశేఖరం గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని జవహర్ కోరారు. ఎన్డీయేతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న మాజీ కార్పొరేటర్, స్టేట్ టీడీపీ ఎస్సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ యార్లగడ్డ శేఖర్, కొత్తపల్లి రఘు, మద్దాల ఏసుపాదం, బోయినపల్లి కరుణాకరణ్, చాపల చినరాజు, తుత్తరపూడి రమణ, కొమ్ము సత్తిబాబు, బోయినపల్లి సుందరయయ్య, చిడిపి స్టాలిన్, నేకూరి రవి కుమార్, రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వహక కార్యదర్శి పసలపూడి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన రంగంలో అత్యవసర సవాళ్లను అధికమించడంపై దృష్టిసారించాలి : ఎంపీ పుట్టా



ఢిల్లీ / ఏలూరు (చైతన్యరథం): ఇంధన రంగంలో అత్యవసర సవాళ్లను అధికమించడంపై దృష్టి సారించాల్సి ఉందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. భారత పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పెట్రోలియం ఇండస్ట్రీ (%ఖీ×ఖూ×), ఐవీ+% ఈవెంట్స్ సంయుక్తంగా ఆధ్వర్యంలో భారత ఇంధన వారోత్సవం ఢిల్లీలో ఫిబ్రవరి 11 నుంచి 14 వరకు జరిగే భారత ఇంధన వారోత్సవాల్లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఇంధన రంగంలో అత్యవసర సవాళ్లను ఎదుర్కొనడానికి భారత ఇంధన వారోత్సవాలను ఒక ప్రభావవంతమైన వేదికగా నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. కొత్త ఆవిష్కరణల ద్వారా ఇంధన రంగం భవిష్యత్తును రూపుదిద్దే అవకాశాన్ని ఇది కల్పిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ఇండియా ఎనర్జీ వీక్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల నిర్వహకులు, ఔత్సాహికులు, నిపుణులను ఏకం చేసే అతి ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎనర్జీ ఈవెంట్‌గా నిలుస్తుందని ఎంపీ మహేష్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల డైనమిక్ వేదికలో ఉన్నత స్థాయి చర్చలు, వ్యాపార నెట్‌వర్కింగ్, వంటివి ఎనర్జి రంగంలో సహకారాన్ని ప్రోత్సహిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు. ఇండియా ఎనర్జీ వీక్ కాన్ఫరెన్స్‌లు ప్రపంచ స్థాయి ఎనర్జీ ప్రతినిధులు, విధాన నిర్ణయకర్తలు, నిపుణులు నడిపించే ఆలోచనాత్మక సమావేశాలను అందిస్తాయని, ఇందులో ఎనర్జీ భద్రత, సుసంస్కరణ, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, తక్కువ కార్బన్ భవిష్యత్తుకు మార్పు వంటి కీలక అంశాలు ఈ వార్షికోత్సవాల్లో చర్చించారని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. 700 కంటే ఎక్కువ గ్లోబల్ ఎగ్జిబిటర్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించగా, 70 వేలకు పైగా ప్రతినిధులు హాజరై తాజా ఆవిష్కరణలను అన్వేషించేందుకు, వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పరచుకునేందుకు ప్రపంచ స్థాయిలో ఎనర్జీ భవిష్యత్తును రూపుదిద్దేందుకు అద్భుతమైన అవకాశాన్ని అందిస్తోందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

## ఆదివాసి హక్కులను పరిరక్షించాలని ఆందోళన

విశాఖపట్నం (చైతన్యరథం): ఆదివాసి హక్కులు పరిరక్షించాలని పౌర హక్కుల సంఘం నాయకులు పి. లక్ష్మి అన్నారు. గురువారం గాంధీ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అడవుల్లో ఉన్న నిక్షేపాలను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కేంద్రం ప్రయత్నాలు చేస్తుందని వాటిని విరమించాలని కోరారు

## పేరాబత్తులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపించండి

**●9వ డివిజన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం... ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్‌కు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పట్టభద్రులను కోరారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని 9వ డివిజన్‌లో ఆయన నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండిప్రియ తదితర నాయకులతో కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సదరు డివిజన్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి ఓట్లు వేసి గెలుపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖరానికి ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఏడేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లింపులు, వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 2023లో టీడీపీ గెలిచిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేశాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి రాజశేఖరానికి విజయం చేకూర్చాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో పార్టీ సింబల్ ఉండదని.. క్రమ సంఖ్యలో నెంబర్లు ఉండి పేర్లు మాత్రమే ఉంటాయని... కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదురుగా ఉన్న గడిలో 1వ నెంబర్ వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని ఓటర్లను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన సత్తిరాజు స్వామి



విజయవాడ (చైతన్యరథం): ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ పోటీ నుండి విరమించుకున్న రాజోలుకు చెందిన సత్తిరాజు స్వామి తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం నాడు ఎమ్మెల్సీ నామినేషన్ విత్ డ్రా చేసుకున్న అనంతరం స్వామి తన మిత్రులతో కలిసి విజయవాడకు వచ్చి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిశారు. సత్తిరాజు స్వామికి పల్లా శ్రీనివాసరావు పసుపు కండువా కప్పి తెలుగుదేశంలో చేర్చుకున్నారు. టిడిపిలో కష్టించి పని చేసే ప్రతి నాయకుడికి తగిన గుర్తింపు ఉంటుందని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం సత్తిరాజుస్వామి అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఆలపాటిని భారీ మెజార్టీతో గెలిపించండి : దేవినేని ఉమామహేశ్వరరావు

పొన్నూరు (చైతన్యరథం): కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను పొన్నూరు నియోజకవర్గ ఓటర్లు భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కోరారు. గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన పొన్నూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయమైందని, అయితే అత్యధిక మెజార్టీ రావడం కోసం కృషి చేయాలన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో సుమారు 7వేలపై చిలుకు గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని, క్లస్టర్ యూనిట్, పోలింగ్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు అందరినీ పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చి ఓటు వేసేలా చూడాలన్నారు. ఎన్డీయే కూటమి నాయకులు,



కార్యకర్తలు ఓటర్ వెరిఫికేషన్, ఐడెంటిఫికేషన్ వంటి సమాచారాన్ని సేకరించి ప్రచారంపై దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికలు తేలికగా తీసుకోకుండా, ఎన్నికల్లో ఓటింగ్ విభిన్నంగా ఉంటుందని మొదటి ప్రాధాన్యత ఓటును రాజేంద్ర ప్రసాద్‌కే వేయాలని సూచించారు. అనంతరం తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ నాయకులు రూపొందించిన డైరీని ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ మరియు కూటమి నేతలతో కలిసి ఆవిష్కరించారు.

## పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు కృషి చేద్దాం : అరిమిల్లి రాధకృష్ణ



తణుకు (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గొదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు కృషి చేయాలని ఆరుకు పార్లమెంట్ అధ్యక్షులు తణుకు నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, తణుకు నియోజక వర్గంలో ఇరగవరం మండలంలో రేలంగి పంచాయతీలో ఇంటిటికీ తిరుగుతూ పట్టభద్రుల ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందని, అందుకే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు మేధావులు గెలిపించాలని కోరారు. ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఉంచి కూటమి అభ్యర్థి అయిన పెరబత్తుల రాజశేఖరాం ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఇంటింటా తిరిగి రాష్ట్ర జిసిసి ఛైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో తణుకు నియోజకవర్గ శాసన సభ్యులు ఆరిమిల్లి రాధ కృష్ణ, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ శ్రావణ్ కుమార్ వెంట తణుకు నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రణాళికతో ముందుకు వెళ్దాం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో పట్టభద్రుల ఎన్నికలకు ప్రణాళికతో ముందుకు వెళదామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పార్టీ నేతలను కోరారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, కోవెలమూడి రవీంద్రలతో కలిసి కార్పొరేటర్లు, క్లస్టర్, డివిజన్ అధ్యక్షులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్సి ఓట్లు అత్యధికముగా ఉన్నాయని, వారందరినీ డోర్ టూ డోర్ కలిసి ప్రచారం చేయటంతో పాటు, ఓటు ఎలా వేయాలన్న దాని మీద అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలోని మంచి పాలనకు తోడ్పాటునందించాలని కోరుతూ ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. గత ప్రభుత్వం దెబ్బకు రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోయిందని, దీనిని అధిగమించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్ళే సత్తా ఎన్డీయే కూటమికి ఉందని, శాసనసభకు అత్యధిక సీట్లు గెలిపించిన మాదిరిగానే, శాసనమండలి అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, ఈరంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, ఆడక పద్మావతి, శ్రీవల్లి, మానం శ్రీనివాస్,సుఖవాసి శ్రీనివాస్ రావు, కసుకుర్తి హనుమంతరావు, రావిపాటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మూడోకంటికి తెలియకుండా నేరాలు చేయడంలో వంశీ దిట్ట

- అతని అరెస్ట్‌తో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు : మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం) ఎప్పుడెప్పుడా అని ఇన్నాళ్లు ప్రజలంతా ఎదురుచూసిన వల్లభనేని వంశీ అరెస్ట్‌పై నేడు రాష్ట్రమంతా సంబరాలు చేసుకుంటున్నారని, ఒక క్రిమినల్‌ను, నేరస్తుడిని ఇప్పటికైనా అరెస్ట్ చేశారని సంతోషంగా ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే సత్యవర్ధన్, కార్యాలయంపై దాడిజరిగినప్పుడు వంశీ, అతని అనుచరులపై ఫిర్యాదుచేశాడని, ఆ కేసులో అరెస్ట్ అవుతాననే భయంతో వంశీ సత్యవర్ధన్‌ను బెదిరించి ఫిర్యాదు వెనక్కు తీసుకునేలా చేశాడని పుల్లారావు చెప్పారు. నిజంగా వంశీ ఏ తప్పుచేయకుంటే, ఒక సాధారణ వ్యక్తిని బెదిరించి అతనిచ్చిన ఫిర్యాదును వాపస్ తీసుకునేలా చేయాల్సిన అవసరమేంటని ప్రత్తిపాటి ప్రశ్నించారు. వంశీ అసలు మనిషా, మృగమా అని రాష్ట్రప్రజలు చర్చించుకుంటున్నారని, తనకు రాజకీయభిక్ష పెట్టిన తల్లిలాంటి పార్టీ కార్యాలయంపై దాడిచేయించాడని, ఎన్టీఆర్.. చంద్రబాబు కుటుంబాలపై అనుచిత వ్యాఖ్యలకు తెగబడ్డాడని పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశీ లాంటి వారు సభ్యసమాజంలో ఉండటానికే అనర్హులన్నారు. మూడోకంటికి తెలియకుండా నేరంచేయడంలో వంశీని మించినవారు రాష్ట్రంలోనే ఉండరని పుల్లారావు తెలిపారు. ఇటీవల కొందరు వైసీపీనేతలు తమ అధినాయకుడి ప్రోద్భలం ప్రోత్సాహంతో, అల్లర్లు సృష్టించాలి.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలనే దురుద్దేశంతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని పుల్లారావు తెలిపారు. 30 ఏళ్లు అధికారంలో ఉంటాము.. మీ సంగతి చూస్తామంటూ కోతలు కోస్తున్నారన్నారు. ఎందుకూ పనికిరానివారు, సమాజం వెలివేసినవారు నోటికొచ్చినట్టు మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. వైసీపీ నేతల విషయంలో కూటమిప్రభుత్వం చట్టప్రకారమే వ్యవహరిస్తోందని, తప్పులు.. నేరాలు చేసిన వారు సమాజంలో తిరుగుతూ ప్రజల్ని రెచ్చగొడుతుంటూ చట్టం చూస్తూ ఊరుకోదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# ఆలపాటి గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలి : కన్నా

సత్తెనపల్లి (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్‌లోని జెడ్పీటీసీ గర్ల్స్ హై స్కూల్, సుగాలి కాలనీ జెడ్పీటీసీ హైస్కూల్ టీచర్లతో సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నాలక్ష్మీనారాయణ, పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్న ఆయన... ఉపాధ్యాయులు ప్రతిభావంతులు మేధావులు అందరుకూడా జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతోటి గెలిపించాలని అభ్యర్థించారు. గత ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం ఉపాధ్యాయుల పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తామని కన్నా లక్ష్మీనారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆటోనగర్‌కి పునర్వైభవం తీసుకువచ్చేందుకు కలిసి కృషి చేద్దాం

●ఆటోమొబైల్ ఇండస్ట్రీ పారిశ్రామికవేత్తలతో ఎంపీ కేశినేని శివనాథ్ సమావేశం



విజయవాడ (చైతన్యరథం): ఆటోనగర్‌లోని ఆటోమొబైల్ ఇండస్ట్రీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీ అసోసియేషన్ సభ్యులతో గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం సమావేశం నిర్వహించారు. ఆటోనగర్‌లోని ఆటోమొబైల్ రంగంలో ఉపాధి పొందుతున్న లక్షమంది వర్కర్స్ మారిన టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్య పరంగా అప్‌గ్రేడ్ చేయాలంటే ఏలాంటి వసతులు, సుదుపాయాలు కావాలో అడిగి తెలుసుకున్నారు. యువతకు ఉద్యోగావకాశాలు, ఆటోమొబైల్ రంగంలో వ్యాపార అవకాశాలు అభివృద్ధి చెందటానికి పారిశ్రామికవేత్తల నుంచి సూచనలు తీసుకున్నారు. ఆటోమొబైల్ ఇండస్ట్రీయల్‌లో మారిన సాంకేతికతను అందిపుచ్చుకుని అప్‌గ్రేడ్ అయ్యేందుకు ఆటోనగర్‌లో స్కిల్‌డెవలప్మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చెప్పిస్తానన్నారు. ఆటోనగర్ పూర్వవైభవం తీసుకువచ్చేందుకు, పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కలిసి పనిచేద్దామన్నారు. ప్రతిఇంటి నుంచి ఒకఎంటర్ ప్రెన్యూర్ వుండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో యువతకు లక్షల ఉద్యోగావకాశాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీ అసోసియేషన్ సహకారం అందించాలని ఎంపి కేశినేని శివనాథ్ కోరారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించుకుందాం

●శ్రేణులకు టీడీపీ ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు పిలుపు



నరసరావుపేట (చైతన్యరథం): ఈ నెల 27వ తేదీన జరగబోయే కృష్ణా-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం నరసరావుపేటలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపును అందరు ప్రతిష్టాత్మకంగా తీసుకొని సమన్వయంతో పనిచేయాలని, నియోజకవర్గ కూటమి నేతలను కోరారు. నరసరావుపేట నుండే ఆలపాటి రాజాకు గెలుపును అందించే విధంగా కార్యాచరణ రూపొందించుకొని ప్రతి ఒక్క ఓటర్‌ను వ్యక్తిగతంగా కలిసి గత ప్రభుత్వ పాలనలో అప్పుల ఉబిగా మారిన రాష్టాన్ని కేవలం 7 నెలలలో పెట్టుబడులు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రజా కూటమి ప్రభుత్వ పాలన గురించి పట్టభద్రుల ఓటర్లను కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు ఓటు వేసే విధంగా వివరించాలన్నారు. కూటమి అభ్యర్థి గెలుపుకు క్లస్టర్ యూనిట్ బూత్ స్థాయి నుండి కూటమి నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నరసరావుపేట పరిశీలకులు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్‌కృష్ణ, ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.

# వంశీ లాంటి వారిని శిక్షిస్తేనే సమాజానికి మంచిది

●ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




నందిగామ (చైతన్యరథం): వంశీ అరెస్ట్ అంశంపై ఏపీ ప్రభుత్వ విప్, టీడీపీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పందించారు. వంశీ మనిషి కాదని, ఆయన ఒక మృగమని మండిపడ్డారు. వంశీ వాడిన భాషకు ఫ్యాక్షన్ ఏరియాలో అయితే చంపేసేవారని... ఇక్కడ కాబట్టి బతికిపోయాడని అన్నారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే వ్యక్తి వంశీ అని అన్నారు. పోలీసులు అరెస్ట్ చేసేందుకు వెళ్లిన సమయంలో కూడా వంశీ డ్రామాలు ఆడాడని... డ్రెస్ మార్చుకుంటానని లోపలకు వెళ్లి ఫోన్లు చేసి, అల్లర్లకు పాల్పడేందుకు ప్రయత్నించాడని, కానీ పోలీసులు అతనికి ఆ అవకాశం ఇవ్వలేదన్నారు. నాడు అధికార మదంతో గన్నవరం టీడీపీ కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేశారని, కార్లు తగులబెట్టారని, మనుషులను చంపేందుకు కూడా యత్నించారని అన్నారు. కేసు పెట్టిన కంప్యూటర్ ఆపరేటర్‌ని భయపెట్టారని, వంశీ బతుకు ఇప్పుడు బయటపడిందని అన్నారు. ఇలాంటి వారిని శిక్షిస్తేనే సమాజానికి మంచిదని తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు.

# నాగార్జునసాగర్ ఎడమకాలువకు సాగునీరు విడుదల చేయాలి


●రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడుకు ఆళ్ళ విజ్ఞప్తి

విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్‌లో ఆయకట్టుదారులు సాగుచేసిన ఆరుతడి పంటలను రక్షించడానికి వెంటనే సాగర్ జలాలలను విడుదల చేయాలని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు కోరారు. గురువారం విజయవాడ ఎం.జి రోడ్డులోని జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడుని డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు పామర్తి శ్రీనివాసరావు, కొమ్మారెడ్డి రాజేష్, దేవినేని సత్యనారాయణ, కఠారి కోటేశ్వరరావు తదితరులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆళ్ళ మాట్లాడుతూ... నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఆంధ్ర ప్రదేశ్ కు తెలంగాణ ప్రభుత్వం నుంచి 12 టి.ఎం.సి లు విడుదల చేయాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు గత డిసెంబరులో ఉత్తర్వులు ఇచ్చినప్పటికి ఇప్పటివరకు 7 టి.ఎం.సి లు మాత్రమే విడుదల చేసి 3వ జోన్‌కు అరకొరగా 500, 600 క్యూసెక్కులు మాత్రమే ఇవ్వటం వలన 3వ జోన్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా గన్నవరం నూజివీడు, తిరువూరు, మైలవరం, నందిగామ నియోజకవర్గాల్లో 2.36 లక్షల ఎకరాల్లో రైతులు నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంటలను రక్షించటానికి వెంటనే చర్యలు తీసుకుని సాగర్ 3వ జోన్‌కు కనీసం 15రోజులపాటు 1,700క్యూసెక్కులు నిరాటంకంగా సాగునీటిని విడుదల చేయించాలని మంత్రి నిమ్మలకు విజ్ఞప్తి చేశామని తెలిపారు.



# నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

**- రాజంపేట టీడీపీ ఇంచార్జ్ సుగావాసి**



రాజంపేట, (చైతన్యరథం): సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో నిరుపేదల ఆర్థికంగా నిలబడుతున్నాయి అని రాజంపేట టీడీపీ ఇంచార్జ్ సుగావాసి బాల సుబ్రహ్మణ్యం" అన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.25,524 విలువైన చెక్కును బాధితునికి పంపిణీ చేసిన ఇంచార్జ్ బాల సుబ్రహ్మణ్యం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనమందరం చూసాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు,నిరుపేద కుటుంబాలకు డబ్బులను అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నారు. అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకోగలరని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# ఎరిక్షన్ బాబు ఆదేశాలతో తీరనున్న నీటి కష్టాలు

**- ఇందిరమ్మ నగర్, ఎన్టీఆర్ కాలనీ, బలపాల ఫ్యాక్టరీకి నూతన పైప్ లైన్**



ఒంగోలు, (చైతన్యరథం): యర్రగొండపాలెం పట్టణంలోని ఇందిరమ్మ నగర్, ఎన్టీఆర్ కాలనీ, బలపాల ఫ్యాక్టరీ కాలనీలలో ఇటీవల నీటి యద్దడితో అలమటిస్తున్న ప్రజల కష్టాలను తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు వెంటనే స్పందించి పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డికి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే స్పందించిన అధికారులు, సిబ్బంది ఇందిరమ్మ నగర్, ఎన్టీఆర్ కాలనీ, బలపాల ఫ్యాక్టరీ కాలనీలకు 3 లక్షల రూపాయలతో పంచాయతీ నీటి పైప్ లైనుకు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ నగర్, ఎన్టీఆర్ కాలనీ, బలపాల ఫ్యాక్టరీ కాలనీల ప్రజలు ఎరిక్షన్ బాబుకి, అధికారులకు ధన్యవాదములు తెలిపారు.

## ఉదయగిరి అభివృద్ధే ధ్యేయంగా

# కాకర్ల మరో ముందడుగు..!

**- ఐదు కోట్ల నిధులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శంకుస్థాపన**
**- మెట్ట ప్రాంతంలో విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత**
**- తాగునీటికి ప్రత్యేక ప్రణాళిక..!**
**- ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**





ఉదయగిరి, చైతన్యరథం: ఉదయగిరి అభివృద్ధిలో ధ్యేయంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మరో ముందడుగు వేశారు. మొదటి అడుగు వింజమూరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, చేసి వైద్యానికి మొదట ప్రాధాన్యతనిచ్చారు. రెండో అడుగుగా ఉదయగిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు కోట్లు నిధులు మంజూరు చేయించి గురువారం ఉదయం, ఎమ్మెల్యే కాకర్ల చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే కాకర్లకి కళాశాల ప్రిన్సిపాల్, స్థానిక నేతలు విద్యార్థిని విద్యార్థులు, ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ కార్యక్రమాన్ని చాస్త్రోక్తకంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 8 నెలల కాలంలో నా దృష్టికి వచ్చిన అనేక సమస్యలను పరిష్కరించాలని ఇంకా పరిష్కరించాల్సినవి ఉన్నాయని తెలిపారు. పాలకుడిగా కాకుండా సేవకుడిగా నిరంతరం అందుబాటులో ఉంటూ ఉదయగిరి అభివృద్ధి ప్రజల సంక్షేమం వైపు దృష్టి సాధిస్తున్నట్లు తెలిపారు. నేను ఎక్కడ ఉన్నా నియోజకవర్గాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయాలన్న తపనతో ఉన్నట్లు తెలియజేశారు. మొదటి అడుగు వింజమూరులో డయాలసిస్ సెంటర్ రెండవ అడుగు ఉదయగిరి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు కోట్లు నిధులు మంజూరు చేయించి భూమి పూజ చేశానని తెలిపారు. ఇందులో మూడు కోట్ల 50 లక్షలు భవనాలకు 75 లక్షలు పాత భవనాల మరమ్మతులకు మరో 75 లక్షలు ల్యాబ్ టెక్నికల్ వర్క్ లాంటి వాటికి ఉపయోగించి విద్యకు ఆర్థిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని 30 మినరల్ వాటర్ ప్లాంట్స్ ను అవసరమైనచోట్ల ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటిని కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సీనియర్ నాయకులు, జర్నలిస్టులు పూర్తిగా సహాయ సహకారాలు అందించి అభివృద్ధికి తోడ్పాటున అందించాలని తెలిపారు. మీకు తెలిసిన విలువైన సమాచారం ఇవ్వడంతో పాటు, సూచనలు సలహాలు అందజేయాలన్నారు. అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లి పార్టీలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మాజీ హౌసింగ్ సొసైటీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి ఉదయగిరి బిజెపి ఇంచార్జ్ కదిరి రంగారావు, ఉదయగిరి జనసేన ఇంచార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు మండల కన్వీనర్ సిహెచ్ బయన్న ఏపీయి డబ్ల్యూ ఐ డి సి నెల్లూరు ఈ ఈ పి సుబ్బరాయుడు ఉదయగిరి మాజీ సర్పంచ్ ఎస్ కే రియాజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ నారాయణస్వామి పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య ఎస్ డి సందాని మేకపాటి మాల్యాద్రి కాంట్రాక్టర్ గడ్డం శ్రీనివాసులు నల్లిపోగు రాజా బొజ్జ నరసింహులు తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే టీడీపీ లక్ష్యం

***- పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్***



పూతలపట్టు, (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలోని 1వ వార్డు ముత్యరేవుల గ్రామాన్ని చిత్తూరు నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ సందర్శించారు. గురువారం మధ్యాహ్నం ముత్యరేవుల గ్రామానికి చేరుకున్న పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి వారు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వారి నుండి అర్జీలు స్వీకరించారు. తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చిత్తూరు నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్య, శ్మశానస్థలం, దారి కేటాయింపు, ఓవర్ హెడ్ ట్యాంక్, సీసీ రోడ్లు, వంటి సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల వినతులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను వెంటనే ప్రతిపాదనలు పంపించి నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి, అవసరమైన నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపిస్తానని తెలిపారు. అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందించేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# పూతలపట్టులో ఘనంగా మహా కుంభాభిషేకం

**- ముఖ్యతిథిగా పాల్గొన్న పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి**



పూతలపట్టు, (చైతన్యరథం): చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, కొత్త వెంకటాపురం గ్రామంలో మాజీ జెడ్పీటీసీ వనజా బాబురావు, వాసుల చేత నూతనంగా నిర్మించబడిన శ్రీ బాల వినాయక, శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి లిపూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న వీరికి ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా వేద పండితులు అందజేసిన పవిత్రమైన అభిషేక జలాలతో మురళీమోహన్, పులివర్తి స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గణపతి హోమం, మహా అభిషేకం, లక్షార్చన వంటి పూజాకార్యక్రమాల్లో వీరు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి హారతి సేవలో పాల్గొని, భక్తులతో కలసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ..."ఆధ్యాత్మికత మన జీవితంలో కీలక భాగమని, ఇలాంటి పవిత్ర ఆలయాలు భక్తుల ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. "శ్రీ బాల వినాయక, శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి అనుగ్రహంతో గ్రామం సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఆలయ నిర్మాణం కోసం కృషి చేసిన మాజీ జెడ్పీటీసీ వనజా బాబురావులను అభినందనలు తెలిపారు.



భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి మేము మద్దతుగా ఉంటాం" అని మురళీమోహన్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొరబాబు చౌదరి, మాజీ జెడ్పీటీసీ వనజా బాబురావు, ఆలయ నిర్మాణ కర్త వాసు, మండల నాయకులు, కార్యకర్తలు, వెంకటాపురం గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

జోన్-5 (నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప) చైతన్యరథం

# వైద్యపరంగా ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోంది

- **పార్టీలకతీతంగా సీఎంఆర్ఎఫ్‌ను అందిస్తున్నాం**
- **సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత**
- **నలుగురు లబ్ధిదారులకు 9లక్షల 74వేల చెక్కులు అందజేత**

రాప్తాడు (చైతన్యరథం): వైద్యపరంగా ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని.. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో పలువురికి ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లికి చెందిన చీమల తిప్పన్నకు ఒక లక్ష 76వేలు 683 రూపాయలు, మేడాపురంకి చెందిన రాజేంద్రప్రసాద్ కు 3లక్షల 99వేలు, పెద్ద మొగలాయపల్లికి చెందిన లింగమయ్యకు 2లక్షల 55 వేల 524రూపాయలు, రామగిరి మండలం కలికివాండ్లపల్లికి చెందిన యనుమల పోతులయ్యకు ఒక లక్షా 43 వేల 760 రూపాయలు చొప్పున మొత్తం 9లక్షల 74 వేల 982రూపాయల చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ప్రజలకు అత్యవసరమైన విద్యా, వైద్యసేవల్లో రాజకీయాలు ఉండవని.. అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వం పథకాలు తప్పనిసరిగా అందిస్తామన్నారు.





ఢిల్లీలో గురువారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాద పూర్వకంగ కలిసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలా ప్రియ దంపతులు



కడప అభివృద్ధి లక్ష్యంగా ప్రకాష్ నగర్‌లో డ్రైనేజ్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి



# ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష హాల్ టికెట్ల విడుదల



ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) జారీ చేసింది. త్వరలో నిర్వహించనున్న గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను గురువారం విడుదల చేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను అభ్యర్థులు ముందుగానే డౌన్‌లోడ్ చేసుకుని అందులోని సూచనలను పాటించాలని పేర్కొంది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష జనవరి 5వ తేదీన నిర్వహించవల్సి ఉంది. కానీ అప్పట్లో మెగా డీఎస్సీ హడావిడిలో ఈ పరీక్ష నిర్వహణ సాధ్యంకాదని కమిషన్ వాయిదా వేసింది. అయితే నాటకీయ పరిణామాల దృష్ట్యా మెగా డీఎస్సీ ప్రకటన వెలువడకపోగా మరింత ఆలస్యమైంది. ఇందుకోసం వాయిదా వేసిన గ్రూప్ పరీక్ష కూడా చాలా రోజుల వరకు వాయిదా పడింది. మరోవైపు టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాలన్నీ బిజీగా మారనున్నాయి. అందుకే ఈ పరీక్షలన్నింటికంటే ముందుగానే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని భావించిన కమిషన్.. ఆ మేరకు ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించాలని నిర్ణయించింది. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ఫిబ్రవరి 23న మొత్తం 13 జిల్లా కేంద్రాల్లో జరగనున్నాయి. పేపర్ 1 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, పేపర్ 2 పరీక్ష సాయంత్రం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనుంది. కాగా గత ప్రభుత్వ హాయంలో గతేదాది డిసెంబర్ 7న గ్రూప్ 2 నోటిఫికేషన్‌ను విడుదల చేయగా.. అనంతరం రెండు నెలల వ్యవధిలోనే అంటే ఈ ఏడాది ఫిబ్రవరి 25న ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షకు 4,83,535 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,04,037 మంది పరీక్షకు హాజరయ్యారు. ఏప్రిల్ 10న గ్రూప్ 2 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. ఇందులో 92, 250 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఇప్పటి వరకూ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష తేదీని రెండు సార్లు వాయిదా పడింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 23వ తేదీన మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. కాగా మొత్తం 905 పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే.

# పల్లె సమక్షంలో 15న ఓడి చెరువులో ప్రజా గ్రీవెన్స్... 16న మెగా జాబ్ మేళా

పుట్టపర్తి (చైతన్యరథం): ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 15న ఓడి చెరువు మండల కేంద్రంలోని ఐటిఐ కేంద్రంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పిఆర్ఓ సంతోష్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఓడి చెరువు మండలంతో పాటు ఆమడగూరు, నల్లమాడ మండలాలకు సంబంధించిన ప్రజలు, పార్టీల కుటుంబసభ్యులు ఈ ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి ఆయా మండలాల స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రభుత్వ అధికారులు కూటమి పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు హాజరై ప్రజల సమస్యలను విన్నవించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. గ్రీవెన్స్‌కు హాజరయ్యే ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ నెల 16న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 50కి పైగా ప్రముఖ కంపెనీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పిఆర్ఓ సంతోష్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి యువకుల కోసం సుమారు 50 ప్రముఖ కంపెనీల సహకారంతో ఈ జాబ్ మేళా ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ఉద్యోగ నియామకాలకు ప్రముఖ కంపెనీలు ముందుకు వచ్చాయని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని పొందాలని కోరారు. జాబ్‌మేళా హాజరయ్యే నిరుద్యోగులకు,ప్రముఖ కంపెనీ ప్రతినిధులకు పల్లె రఘునాథ్‌రెడ్డి ప్రత్యేక సహకారంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు

# ఉద్యోగులు సమయపాలన పాటించాలి

- **విధులలో ఆలసత్వం వహిస్తే సహించేది లేదు మంత్రి సవిత**
- **పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష**



పెనుకొండ (చైతన్యరథం): అభివృద్ధి ధ్యేయంగా అధికారులు పనిచేయాలని అధికారులకు మంత్రి సవిత ఆదేశించారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నందు అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత అధికారులకు తెలియచేస్తూ, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సాగుతుందన్నారు. అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి పెట్టాలని, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై ఆటంకాలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అధికార యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. నియోజకవర్గ ప్రగతిపై అధికారులతో చర్చించి... నియోజకవర్గంను మరింత అభివృద్ధి దిశగా కృషి చేయాలని, ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. విధులలో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ ధ్యేయం

తుగ్గలి (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, కార్యదర్శులు బత్తిన వెంకట్రాముడు, తిమ్మయ్య చౌదరి అన్నారు. తుగ్గలి నాగేంద్ర స్వగృహంలో విలేక రుల సమావేశంలోమాట్లాడుతూ... గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని కూడా వైసీపీ చేయలేదని, టీడీపీ వచ్చిన ఏడు నెలల్లోపే అభివృద్ధి పనులను చేస్తున్నామ న్నారు. పోలవరం, అమరావతితో పాటు గ్రామాలన్నీ అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు ధ్యేయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే శ్యాంబాబు కృషి చేస్తున్నారని, ఫ్యాక్టరీల ఏర్పాటుకు ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి పందికోన రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతల ద్వారా నీటి సమస్య రాకుండా చేస్తామన్నారు. అభివృద్ధి జరగలే దని వైసీపీ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. టీడీపీ గురించి మాట్లాడే ముందు మీ ప్రభుత్వంలో ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. వెంకటస్వామి, చంద్రశేఖర్ యాదవ్, సర్పంచులు ఓబులేసు, రవి, మాజీ సర్పంచ్ లింగమయ్య ఉన్నారు.

# ఒక సమస్యను ప్రపంచంలో ఏ స్థాయికైనా తీసుకెళ్లే శక్తి జర్నలిస్టులకే ఉంది

- **సమాజంలో జరిగిన ప్రతి విషయానికి రెండో కోణాన్ని చూపించేది వారే**
- **ఏపీయూడబ్ల్యూజే జిల్లా సదస్సులో పరిటాల శ్రీరామ్**
- **ఏపీయూడబ్ల్యూజేకి లక్ష రూపాయలు విరాళం అందించిన శ్రీరామ్**




ఒక సమస్యను ప్రపంచంలో ఏ స్థాయికైనా తీసుకెళ్లే శక్తి జర్నలిస్టులకు మాత్రమే ఉందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం శివారులోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా విస్తృత స్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. మంత్రి సత్యకుమార్, జనసేన నేత మధుసూదన్ రెడ్డితో పాటు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎక్కడైనా ఒక సంఘటన జరిగితే మనం ఒక కోణంలో మాత్రమే దాన్ని చూస్తామని.. కానీ అన్ని కోణాల్లో చూసి వాస్తవాన్ని ప్రజలకు చెప్పేది ఒక్క జర్నలిస్టు మాత్రమేనన్నారు. ఏ సమస్యనైనా ప్రపంచంలో ఎక్కడి వరకైనా వారు తీసుకెళ్తారన్నారు. ప్రజలు తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకునేందుకు ఒక వేదిక కావాలని.. ఆ వేదిక ప్రెస్ క్లబ్ అయితే బాగుంటుందన్నారు. రాజకీయ నాయకులు, పోలీసులు, అధికారులైతే తమ కార్యాలయాల్లో మీడియా సమావేశాలు నిర్వహిస్తుంటారని.. అదే సామాన్యుడు తన సమస్య వినిపించాలంటే సరైన వేదిక ఉండదన్నారు. అందుకే అన్ని ప్రాంతాల్లో ప్రెస్ క్లబ్ ఉండాలన్నారు. ఇందుకు అవసరమైన స్థలం ఇతర వాటికి తన సహకారం ఉంటుందన్నారు. నిస్వార్థంగా ప్రజలకోసం నిలబడి పని చేస్తున్న జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమాజం కోసం పని చేసే ప్రతి జర్నలిస్టుకు సొంతిల్లు ఉండాలన్నారు. ఇందు కోసం తన సహకారం ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు. ఏపీయూడబ్ల్యూజేకి శ్రీరామ్ లక్ష రూపాయల విరాళం అందజేశారు. కార్యక్రమం అనంతరం శ్రీరామ్ ను జర్నలిస్టులు ఘనంగా సత్కరించారు. జర్నలిస్టుల కోసం సాయం అందించిన శ్రీరామ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# 16న ఢిల్లీ బీజేపీ శాసనసభా పక్ష సమావేశం

## - అదే రోజు ముఖ్యమంత్రి అభ్యర్థి ఖరారు




దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి ఐదు రోజులైనా ఇంకా నూతన ముఖ్యమంత్రి ఎవరనే దానిపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. దీనిపై పార్టీ అధినాయకత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. ఈ నెల 16న బీజేపీ శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటుచేశారు. ఈ భేటీలో పార్టీ జాతీయ నాయకత్వం నుంచి ఇద్దరు సీనియర్ సభ్యులు కూడా హాజరుకానున్నారు. ఈ సమావేశంలోనే తదుపరి ముఖ్యమంత్రిని ఎన్నుకోనున్నట్లు పార్టీ వర్గాలు తాజాగా వెల్లడించాయి.

ఇక, ఉప ముఖ్యమంత్రి పదవిని ఇద్దరికి ఇచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ప్రస్తుతం బీజేపీ పాలిత రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, యూపీ, రాజస్థాన్లో ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉన్న సంగతి తెలిసిందే. సామాజిక సమీకరణాలకు అనుగుణంగా ఢిల్లీలోనూ అదే ఫార్ములాను అనుసరించాలని బీజేపీ అగ్రనాయకత్వం యోచిస్తున్నట్లు సమాచారం. మరోవైపు, 'మినీ ఇండియా'ను ప్రతిబింబించేలా కొత్త కేబినెట్ ఎంపిక ఉండనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఇలాఉంటే ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మాజీ సీఎం కేజ్రీవాల్‌ను ఓడించిన జాట్ వర్గానికి చెందిన పర్వేశ్ వర్మ ముందంజలో ఉన్నారు. ఆయనతో పాటు సతీశ్ ఉపాధ్యాయ్, విజయేందర్ గుప్తా, ఆశిష్ సూద్, పవన్ శర్మ వంటి పలువురు నేతల పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. పూర్వాంచల్ నేపథ్యం కలిగిన ఎమ్మెల్యే, సిక్కు లేదా మహిళను సైతం పరిగణనలోకి తీసుకొనే అవకాశం ఉండొచ్చని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

ప్రస్తుతం ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన స్వదేశానికి చేరుకున్న తర్వాతే సీఎం ఎంపిక, ప్రమాణస్వీకారం ఉండనుంది. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు గాను బీజేపీ 48 స్థానాల్లో విజయఢంకా మోగించి తన 27 ఏళ్ల కలను సాకారం చేసుకుంది. ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితం కాగా.. కాంగ్రెస్ ఖాతా తెరవలేక చతికిలపడిన విషయం తెలిసిందే.

# 35 లగ్జరీ కార్లతో కాన్వాయ్‌గా స్కూల్ ఫేర్‌వెల్‌కి

## సన్‌రూఫ్‌పై ప్రమాదకరంగా స్టంట్లు - కేసు నమోదు చేసిన పోలీసులు





ఓ స్కూల్లో నిర్వహించిన ఫేర్‌వెల్ పార్టీకి 35 లగ్జరీ కార్లలో కాన్వాయ్‌గా వెళ్తూ హంగామా చేసిన విద్యార్థులపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడంతోపాటు 22 కార్లను సీజ్ చేశారు. మిగతావాటి కోసం గాలింపు చేపట్టారు. గుజరాత్‌లోని సూరత్‌లో ఓ పాఠశాల విద్యార్థుల తీరుపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వ్యక్తమైన విషయం తెలిసిందే.

సూరత్‌లోని ఓల్పాడ్ ప్రాంతంలో ఉన్న ఓ స్కూల్లో ఇటీవల ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. ఇందులో పాల్గొనేందుకు పలువురు 12వ తరగతి విద్యార్థులు మొత్తం 35 లగ్జరీ కార్లను సిద్ధం చేసుకున్నారు. బీఎండబ్ల్యూ, బెంజ్, మసెరాటి, పోర్ష్ వంటి కార్లు ఇందులో ఉన్నాయి. కొందరు విద్యార్థులు కార్లు నడుపుతుండగా మరికొందరు డోర్లపై ప్రమాదకరంగా కూర్చోగా, మరికొందరు సన్‌రూఫ్‌పై స్మోక్‌గన్లు పట్టుకొని స్టంట్లు చేస్తూ వెళ్లారు. వీటికి సంబంధించిన డ్రోన్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీనిపై నగరవాసుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో చర్యలకు ఉపక్రమించిన పోలీసులు.. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటివరకు ఆరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. మొత్తం 35 కార్లలో 26 కార్లను గుర్తించగా, వాటిలో ఇప్పటివరకు 22 వాహనాలను సీజ్ చేశారు. వాటి యజమానులకు నోటీసులు జారీ చేశారు. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, స్టంట్లు చేసిన, కార్లు నడిపిన డ్రైవర్లపైనా కేసులు నమోదు చేసినట్లు సూరత్ పోలీసులు వెల్లడించారు.

# పరిధులు దాటుతున్న ఆన్‌లైన్ కంటెంట్‌కు కళ్లెం

## - కఠిన నిబంధనలకు పార్లమెంటరీ ప్యానెల్ సిద్ధం




పరిధులు దాటుతున్న ఆన్‌లైన్ కంటెంట్‌కు కళ్లెం వేసేందుకు అడుగులు పడుతున్నాయి. ఇండియాస్ గాట్ లాటెంట్ వేదికగా యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు అంతటా తీవ్ర దుమారం రేపాయి. పలువురు ప్రముఖులు ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కంటెంట్ నియంత్రణపై ప్రభుత్వం దృష్టిసారించే అవకాశాలు కనిపిస్తున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా చట్టాలు పటిష్టంగా ఉండాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ దిశగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి చెందిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ.. కేంద్రానికి లేఖ రాయాలని భావిస్తున్నట్లు సమాచారం.

ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని అతని తల్లిదండ్రుల గురించి, శృంగారం గురించి ప్రశ్నించి వివాదాల్లో చిక్కుకున్న ప్రముఖ యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియా చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోంది. ఆయన వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. కామెడీ కంటెంట్ పేరుతో పరిమితులు దాటడం ఆమోదయోగ్యం కాదు. ఒక వేదికలో మీకు అవకాశం వచ్చిందంటే.. అక్కడ ఏదైనా మాట్లాడవచ్చని కాదు. రణవీర్‌కు వేలల్లో ఫాలోవర్లు ఉన్నారు. అనేకమంది రాజకీయ నాయకులు అతడి పాడ్కాస్ట్‌లో పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతానని ఎంపీ ప్రియాంకా చతుర్వేది తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే.

ఇదిలా ఉంటే, ఇప్పటికే మహారాష్ట్ర సైబర్ విభాగం ఈ షో సభ్యులపై కేసు నమోదు చేసింది. దానిలో భాగంగా రణవీర్ పోలీసుల ముందు హాజరుకావాల్సి ఉంది. అయితే ఇంటి దగ్గర తన వాంగ్మూలం రికార్డు చేయాలని అతడు పోలీసులను అభ్యర్థించాడు. కానీ అందుకు అనుమతి లభించలేదు. అతడి గైర్హాజరీతో రెండోసారి సమన్లు జారీ అయ్యాయి. ఇక అసోంలోనూ కేసు నమోదైంది. ఇదిలాఉంటే, రణవీర్ ఇప్పటికే క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే. నేను చేసిన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయి. వాటిలో ఎలాంటి హాస్యం లేదు. ఈవిధంగా నా ఛానల్‌కు ప్రచారం తెచ్చుకోవాలని నేను అనుకుంటున్నట్లు చాలామంది భావిస్తున్నారు. కానీ నా ఉద్దేశం అది కాదు. నేను చేసిన వ్యాఖ్యలను సమర్థించుకోవాలనుకోవడం లేదు. నన్ను క్షమించండి.. అని పోస్టు పెట్టాడు. తానింకా మెరుగ్గా పనిచేయాల్సిన అవసరాన్ని ఈ అనుభవం నేర్పిందని పేర్కొన్నాడు.

# దలైలామాకు జెడ్ కేటగిరీ భద్రత



టిబెటన్ల ఆధ్యాత్మిక గురువు దలైలామా (89)కు భారత హోం మంత్రిత్వశాఖ జెడ్ కేటగిరి భద్రతను ఏర్పాటు చేసింది. చైనా మద్దతు దారుల నుంచి ఆయనకు ముప్పు ఉందని ఇంటెలిజెన్స్ నుంచి సమాచారం అందడంతో కేంద్రప్రభుత్వం అప్రమత్తమైనట్లు సమాచారం. అందువల్లే ఆయనకు ఈ భద్రతను ఏర్పాటు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఉన్న దలైలామా నివాసం వద్ద భద్రతా ఉంటుంది. దీంతో పాటు అదనంగా శిక్షణ పొందిన డ్రైవర్లు, నిఘా సిబ్బంది ఉంటారు. కాగా.. చైనా పాలనను వ్యతిరేకించిన దలైలామా 1959 నుంచి భారత్‌లోనే ఉంటున్న సంగతి తెలిసిందే. భౌగోళిక రాజకీయాల ఉద్రిక్తతల అంశాన్ని దృష్టి పెట్టుకున్న భారత ప్రభుత్వం ఆయనకు జెడ్ ప్లస్ భద్రతను ఏర్పాటు చేసింది.

అంతేకాకుండా.. చైనా మద్దతు గల వ్యక్తులు, సంస్థలతో ఆయనకు ముప్పు ఉన్నట్లు అనుమానాలు కూడా ఉన్నాయి. ఇదిలా ఉండగా.. భిన్న సంప్రదాయాల ప్రాముఖ్యతను చైనా నాయకత్వం అర్థం చేసుకోలేదని గతంలో ఆయన విమర్శించారు. ముఖ్యంగా అక్కడ హాన్ వర్గ ఆధిపత్యం, నియంత్రణే ఎక్కువ ఉంటుందని.. అయితే, తోటి వ్యక్తిగా తనకు చైనా ప్రజలపై ఎటువంటి వ్యతిరేకత లేదని తెలిపారు. ఈ క్రమంలోనే హోంశాఖ ఆయనకు భద్రత ఏర్పాటు చేసింది.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో కేంద్రం 'రాష్ట్రపతి పాలన' విధించింది. ఇందుకు సంబంధించి కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ పరిణామం జరిగిన కొద్ది రోజుల వ్యవధిలోనే అక్కడ రాష్ట్రపతి పాలన విధించడం గమనార్హం. మణిపూర్ గవర్నర్ సమర్పించిన నివేదికతోపాటు ఇతర నివేదికల్లోని సమాచారాన్ని పరిశీలించిన అనంతరం.. అక్కడ రాజ్యాంగబద్ధ పాలన కొనసాగించే పరిస్థితి లేదనే అంచనాకు వచ్చాం. ఈ నేపథ్యంలోనే రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 అధికారాలు ఉపయోగించి మణిపుర్లో రాష్ట్రపతి పాలన విధిస్తూ నిర్ణయం తీసుకున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాల్లో పేర్కొన్నట్లు కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది.

ఇదిలాఉంటే, శాసనసభ సమావేశాలకు ముందే ముఖ్యమంత్రి పదవికి బీరేన్ సింగ్ రాజీనామా చేశారు. ఆ వెంటనే సమావేశాలను రద్దు చేస్తూ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ఆదేశాలిచ్చారు. అనంతరం తదుపరి ముఖ్యమంత్రిపై రాష్ట్ర బీజేపీ నేతలు పార్టీ అధిష్ఠానంతో సంప్రదింపులు జరిపారు. సీఎం అభ్యర్థిపై రాష్ట్ర పార్టీలో ఏకాభిప్రాయం రాని నేపథ్యంలో రాష్ట్రపతి పాలన వైపే కేంద్రం మొగ్గుచూపింది.

# బెంగళూరు మెట్రో టికెట్ ధరల తగ్గింపు

## - వెల్లువెత్తిన విమర్శల ఫలితం



బెంగళూరు వాసులకు మెట్రో ప్రయాణ అధిక ఛార్జీల నుంచి కాస్త ఊరట లభించింది. బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (BMRCL) టికెట్ ధరలను 30 శాతం తగ్గించేందుకు అంగీకరించింది. ఇటీవల ధరలను దాదాపు 50 శాతం వరకు పెంచడంతో ప్రజల నుంచి విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు బీఎంఆర్సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్వర్ రావు వెల్లడించారు. ఛార్జీలను 50 శాతానికి సవరించడంతో.. అంతకు ముందు గరిష్ఠంగా రూ.60 ఉన్న టికెట్ ధర రూ.90కి పెరిగింది. ఈ సవరణలపై నగర వాసుల నుంచి తీవ్ర విమర్శలు తలెత్తాయి. ఛార్జీల అంశంలో ప్రజల నుంచి అభిప్రాయాన్ని స్వీకరించాం. దీనిపై సంబంధిత బోర్డుతో బుధవారం సమావేశమయ్యాం. స్థిరీకరణ కమిటీ చేసిన సూచనలను పరిశీలించాం. అనంతరం 30 శాతానికి తగ్గించేందుకు నిర్ణయించామని ఆయన వివరించారు. కాగా.. ఫేర్ ఫిక్సేషన్ కమిటీ సిఫార్సుల మేరకు బీఎంఆర్సీఎల్ టికెట్ ధరలను సవరించిన సంగతి తెలిసిందే. ధరల పెంపుతో పాటు ఉబర్, ఓలా తరహాలో పీక్, నాన్ పీక్ అవర్స్ విధానాన్ని తీసుకొచ్చారు. వీటిని ఈ నెల 9 నుంచి అమల్లోకి తెచ్చారు. ఈ మార్పులతో బెంగళూరు వాసుల నుంచి సోషల్ మీడియా వేదికగా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. 'మెట్రో ప్రయాణాన్ని బహిష్కరించండి' అంటూ హ్యాష్ ట్యాగ్‌లు వెల్లువెత్తాయి. తీవ్ర విమర్శలు తలెత్తిన నేపథ్యంలో మెట్రో టికెట్ ధరల్లో సవరణలు చేశారు.

## యూఎస్‌లో 'నో ఎగ్స్' బోర్డులు!




అమెరికాలో కోడిగుడ్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇటీవల వీటి ధరలు 15శాతం పెరగ్గా.. ఈ ఏడాదిలో మరో 20శాతం పెరిగే అవకాశాలున్నట్టు అంచనా. దేశవ్యాప్తంగా వీటి లభ్యత భారీగా తగ్గడమే ఇందుకు కారణం. అనేక స్టోర్లలో 'లిమిటెడ్ స్టాక్' బోర్డులే కనిపిస్తుండగా.. కొన్నిచోట్ల 'నో ఎగ్స్' బోర్డులు దర్శనమిస్తుండటం గమనార్హం. దీంతో గుడ్ల విక్రయంపై పరిమితి విధిస్తున్న స్టోర్లు ఒక్కరికి గరిష్టంగా రెండు, మూడు ట్రేలు మాత్రమే ఇస్తున్నాయి.

అమెరికాలో కొంతకాలంగా బర్డ్ ఫ్లూ వ్యాప్తి పెరిగింది. దీంతో గతేడాది ఒక్క డిసెంబర్లోనే సుమారు 2.3 కోట్ల కోళ్లను వధించినట్టు అమెరికా వ్యవసాయశాఖ గణాంకాలు పేర్కొన్నారు. ఒహాయో, మిస్సోరీలలో దీని ప్రభావం అధికంగా కనిపిస్తోంది. అమెరికా లేబర్ బ్యూరో లెక్కల ప్రకారం.. గతేడాది జనవరిలో డజను కోడిగుడ్ల ధర 2.52 డాలర్లు ఉండగా.. ఇప్పుడది 7.34 డాలర్లుకు చేరింది. రానున్న రోజుల్లోనూ మరింత ప్రియమయ్యే సూచనలు కనిపిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

ధరలు పెరుగుతున్న దృష్ట్యా అధిక మొత్తంలో కొనుగోలు చేసేందుకు ప్రజలు ప్రయత్నిస్తున్నారు. దీంతో వీటి కొనుగోలుపై సూపర్ మార్కెట్లు పరిమితి విధించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ట్రేడర్ జోవంటి స్టోర్లు రోజుకు ఒకరికి డజను మాత్రమే ఇస్తుండగా.. హోల్ ఫూడ్స్‌వంటి సంస్థలు మూడు కార్టన్లు, క్రోగర్ స్టోర్ రెండు డజన్లు తీసుకునేందుకు మాత్రమే అనుమతిస్తున్నాయి. ఈ పరిస్థితి హోటళ్లపై పడినట్టు తెలుస్తోంది. వాఫిల్ హౌస్‌వంటి రెస్టారెంట్లు గుడ్లపై 50శాతం అదనపు రుసుం వసూలు చేస్తున్నాయి.

## మార్చిలో భూమిపైకి విలియమ్స్



అనుకోని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ ఎట్టకేలకు త్వరలో భూమికి చేరనున్నారు. ఆమెతోబాటు అక్కడే ఉన్న బుచ్ విల్మోర్ కూడా కిందకి రానున్నారు. మార్చి మధ్యలో వారిద్దరినీ భూమికి తీసుకువచ్చేందుకు స్పేస్‌ఎక్స్ సంస్థ వ్యోమనౌకను పంపనుందని మంగళవారం నాసా ప్రకటించింది. సునీత, విల్మోర్ అంతరిక్ష కేంద్రానికి చేరి గత వారానికి ఎనిమిది నెలలు పూర్తయ్యాయి.

## బ్లెయిర్‌లో మోదీ బస..



ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్ డీసీ చేరుకొన్నారు. అక్కడ అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి ఘనంగా స్వాగతం పలికింది. పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యమిస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలామంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు.

దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్ హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత.

ఇక్కడ మొత్తం 119 గదులున్నాయి. వీటిలో 14 బెడ్రూములు, 35 బాత్ రూములు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా ఉంది. ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యమిస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లెయిర్ 1837లో కొనుగోలు చేయడంతో, దీనికి ఆయన పేరు పెట్టారు.

రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేసేవారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం బ్లెయిర్ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ ఏడాది చివరినాటికి 1.56 లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది.

# టార్గెట్.. అణుస్థావరాలే

### - ఇజ్రాయెల్ సన్నాహాలు చేసుకుందంటున్న యూఎస్ ఇంటెలిజెన్స్

ఇరాన్‌లోని అణుస్థావరాలపై దాడికి వీలుగా ఇజ్రాయెల్ సన్నాహాలు చేసుకున్నట్టు అమెరికా నిఘా వర్గాలు నివేదికలు సమర్పించాయి. ఈ విషయాన్ని వాషింగ్టన్ పోస్ట్, వాల్ స్ట్రీట్ జర్నల్స్ కథనాలు ప్రచురించాయి. 2025 ఏడాది మధ్యలో ఈ ముందస్తు దాడులు జరగొచ్చని అంచనా. ఇజ్రాయెల్ దెబ్బకు ఇరాన్ అణు కార్యక్రమం కొన్ని రోజులు లేదా నెలలు వెనక్కి వెళ్లిపోయే అవకాశం ఉందన్నది కథనాల సారాంశం. ఈ దాడుల ప్రణాళికకు మద్దతివ్వాలని ప్రస్తుత ట్రంప్ కార్యవర్గానికి ఇజ్రాయెల్ విజ్ఞప్తి చేసే అవకాశమున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. దీనికి శ్వేతసౌధం నుంచి సానుకూల స్పందన వచ్చే అవకాశం కూడా ఉంది. అణుస్థావరాలపై దాడికి అవసరమైన ఆయుధాలు అమెరికా నుంచి ఇజ్రాయెల్‌కు అందే అవకాశం లేకపోలేదు. దీనికి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కార్యాలయం, సైన్యం, ఇటు శ్వేతసౌధం స్పందించేందుకు నిరాకరించాయి. వాషింగ్టన్ పోస్టుతో శ్వేతసౌధం ఎన్ఎస్సీ ప్రతినిధి బ్రియాన్ హ్యూస్ మాట్లాడుతూ ఇరాన్ అణ్వాయుధాలు తయారుచేయడాన్ని ట్రంప్ సర్కారు ఏమాత్రం ఆమోదించద న్నారు. కాకపోతే ఇరాన్‌తో చర్చలు జరపడానికే ఆయన ప్రయత్నిస్తారని.. సాధ్యం కాకపోతే మిగిలినవి ఆలోచిస్తారన్నారు. ఇటీవల ఫాక్స్ న్యూస్‌తో ట్రంప్ మాట్లాడుతూ ఇటువంటి వ్యాఖ్యలే చేశారు. తాను ఒప్పందానికి సిద్ధమైనా.. ఇరాన్ మాత్రం ఘర్షణనే ఇష్టపడుతుందని పేర్కొన్నారు.

ఇరాన్‌లోని ఫొద్వా, నటాంజ్ అణుస్థావరాలు లక్ష్యంగా దాడులు జరగొచ్చని జనవరి నెలలో అమెరికాకు ఇంటెలిజెన్స్ సమాచారం అందింది. ఇప్పటికే ఇజ్రాయెల్ అక్టోబర్‌లో జరిగిన బాంబింగ్‌లో టెహ్రాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. ఇప్పుడు ప్రత్యర్థులు చేసే గగనతల దాడులను వేగంగా గుర్తించే స్థితిలో ఇరాన్‌లేదని అమెరికా అధికారి ఒకరు చెప్పినట్లు వాషింగ్టన్ పోస్టు కథనంలో పేర్కొంది.




#### ఇజ్రాయెల్‌కు మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్..

మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్‌గా పేరున్న జీబీయూ 43లను ఇజ్రాయెల్‌కు అందించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈమేరకు ఇటీవల జర్మనీ పత్రిక కథనం ప్రచురించింది. 2000 సంవత్సరం నుంచి ఈ అతిపెద్ద బాంబును సంపాదించేందుకు టెల్ అవీవ్ యత్నాలు చేసింది. కానీ, జార్జిబుష్, ఒబామా, బైడెన్ అందుకు అంగీకరించలేదు. ట్రంప్ కూడా తన తొలివిడత పాలనలో విముఖత వ్యక్తంచేశారు. తాజాగా వీటిని ఇజ్రాయెల్‌కు ఇవ్వడంతో.. అమెరికాతో ఆ దేశ సైనిక సంబంధాలు మరో మెట్టు పైకెక్కినట్లైంది. ఇవి భూగర్భంలో ఉన్న ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేయడానికి సరైనవిగా నిపుణులు చెబుతున్నారు.

# డెడ్‌లైన్ దాటితే.. యుద్ధమే!

హమాస్ తన చెరలో ఉన్న బందీలను శనివారం నాటికి విడుదల చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ సైతం డెడ్‌లైన్ విధించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇజ్రాయెల్ మరో కీలక ప్రకటన చేసింది. ఈ వారాంతంలో తమ బందీలను విడుదల చేయకపోతే.. యుద్ధం తిరిగి ప్రారంభమవుతుందని హెచ్చరించింది. ఈ విషయాలను ఆ దేశ రక్షణ మంత్రి కాట్జ్ వెల్లడించారు. 'కొత్త యుద్ధం మొదలవుతుంది. బందీలందరినీ విడిచిపెట్టేవరకు అది ఆగదు. గాజా స్వాధీనంపై ట్రంప్ ప్రణాళికను అమలుచేస్తాం' అని కాట్జ్ పేర్కొన్నారు. ఖతర్, ఈజిప్టు మధ్యవర్తిత్వంతో గత నెల ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా.. హమాస్ తమ చెరలోని బందీలను విడుదల చేస్తుంది. ప్రతిగా తమ జైళ్లలో ఉన్న పాలస్తీనా పౌరులను ఇజ్రాయెల్ విడిచిపెడుతుంది. ఇప్పటివరకు పలు దఫాలుగా 21మంది బందీలను మిలిటెంట్ సంస్థ విడుదల చేయగా.. 730మంది పాలస్తీనా ఖైదీలను టెల్‌అవీవ్ విడిచిపెట్టింది. ఈక్రమంలో తదుపరి విడుదల ప్రక్రియ శనివారం నిర్ణయించగా హమాస్ అనూహ్యమైన ప్రకటన చేసింది. కాల్పుల విరమణను ఇజ్రాయెల్ ఉల్లంఘిస్తుందని ఆరోపిస్తూ.. బందీల విడుదలను ఆలస్యం చేస్తునట్టు ప్రకటించింది. ఈనేపథ్యంలో ట్రంప్, ఇజ్రాయెల్‌లు ఆ సంస్థకు డెడ్‌లైన్ విధించాయి. బందీల విడుదలను ఆపితే హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేవరకు తమ బలగాలు పోరాడతాయని నెతన్యాహు ఓ వీడియోలో పేర్కొన్నారు. గాజా లోపల, వెలుపల బలగాలను సమీకరించాలని ఐడీఎఫ్‌ను ఆదేశించినట్లు వెల్లడించారు. ఈక్రమంలో కాల్పుల విరమణకు బీటలు వారడంతో మధ్యప్రాచ్యంలో మళ్లీ ఉద్రిక్తతలు నెలకొంటాయనే ఆందోళన వ్యక్తమవుతుంది.



#### సంఘీభావ ర్యాలీకి పిలుపు..

గాజాను స్వాధీనం చేసుకోవడంతో పాటు.. నిరాశ్రయులైన పాలస్తీనియన్లు అక్కడినుంచి వెళ్లిపోవాలని ట్రంప్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా హమాస్ ప్రపంచవ్యాప్తంగా సంఘీభావ ర్యాలీకి పిలుపునిచ్చింది. ఈ మేరకు ఓ ప్రకటనలో పేర్కొంది. బలహీన కాల్పుల విరమణ ఒప్పందాన్ని అడ్డుపెట్టుకొని బందీలను విడుదల చేయాలని ఇజ్రాయెల్, అమెరికా తమను బెదిరిస్తున్నాయని తెలిపింది. వాటికి తలొగ్గమని స్పష్టం చేసింది.

### లక్ష టన్నుల చెత్తలో..

# 8.5వేల కోట్లు!



ఒక హార్డ్‌డ్రైవ్ పొరపాటున చెత్తలో పడిపోవడంతో దానిని గుర్తించేందుకు ఏకంగా చెత్తకుప్పనే కొనుగోలు చేయాలని డిసైడ్ అయ్యాడు బ్రిటన్‌కు చెందిన ఓ టెకీ. చెత్తకుప్పలో వెతికేందుకు కోర్టు నిరాకరించడంతో కొనుగోలు నిర్ణయానికొచ్చాడు. ఆ డ్రైవ్‌లో రూ. వేల కోట్లు విలువ చేసే బిట్ కాయిన్ల డేటా ఉండటమే అందుకు కారణం. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. కంప్యూటర్ ఎక్స్‌పర్ట్ అయిన జేమ్స్ హోవెల్స్‌ది బ్రిటన్. 2013లో 8వేల బిట్ కాయిన్ల సమాచారాన్ని ఆయన ఒక హార్డ్ డ్రైవ్‌లో భద్రపరచుకున్నారు. వాటి విలువ సుమారు రూ.8,500కోట్ల పైమాటే. అయితే అతడి భాగస్వామి దానిని పొరపాటున చెత్తలో పారేశాడు. దాంతో కొన్నేళ్లుగా దానికోసం వివిధ మార్గాల్లో హోవెల్స్ వెతుకుతూనే ఉన్నాడు. తాను ఉండే ప్రాంతంలోని చెత్తనంతా సౌత్‌వేల్స్‌లోని చెత్తకుప్పలో పోస్తారు. అయితే ఆ సైట్‌ను మూసివేయనున్నట్టు ఇటీవల స్థానిక యంత్రాంగం న్యూపోర్ట్ సిటీ కౌన్సిల్ ప్రకటించింది. అలాగే ఆ భూమిలో కొంతభాగాన్ని సోలార్ పామ్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. దాంతో అక్కడ తన హార్డ్ డ్రైవ్ కోసం వెతకడం ఇక వీలుపడదని గుర్తించిన హోవెల్స్ కోర్టును ఆశ్రయించారు.

"దానిని ఇప్పట్లో మూసివేయరన్న ఆలోచనలో ఉన్న నాకు ఈ ప్రకటన షాకింగ్ అనిపించింది. అక్కడ వెతకడం వల్ల దగ్గర్లోని ప్రజలపై తీవ్ర ప్రభావం ఉంటుందని హైకోర్టు నా అభ్యర్థనను తిరస్కరించింది. దాంతో ఆ సైట్ మొత్తం కొనాలనే ఆలోచన వచ్చింది. న్యూపోర్ట్ సిటీ కౌన్సిల్ నుంచి యథాతథంగా దానిని కొనడానికి ఆసక్తిగా ఉన్నాను. దీనిపై నా భాగస్వాములతో కూడా చర్చించాను" అంటున్నాడు హోవెల్స్. కాగా, అతడి బిట్ కాయిన్ వాలెట్ వివరాలు ఆ హార్డ్ డ్రైవ్‌లో ఉన్నాయి. ఒకవైపు బిట్ కాయిన్ రేటు రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ తరుణంలో ఆ లక్ష టన్నుల చెత్తలో అది ఎక్కడుందో, అసలు ఉందో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. హోవెల్స్ ప్రయత్నాలు ఫలిస్తాయో లేదో చూడాలి. క్రిప్టో కరెన్సీకి అనుకూల వైఖరిని ప్రదర్శిస్తోన్న డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రావడంతో బిట్ కాయిన్ విలువ అమాతం పెరిగింది. ఒక దశలో దాని విలువ 100,000 డాలర్లకు చేరగా.. ప్రస్తుతం 96వేల డాలర్లకు పైనవుంది.

# నేటి నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ 2025!




మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2025 సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఈ రోజు జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్ తలపడనున్నాయి. వడోదర వేదికగా రాత్రి 7 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. టీమిండియా స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన ఆర్‌సీబీకి సారథ్యం వహిస్తుండగా.. ఆస్ట్రేలియా స్టార్ ఆష్లీ గార్డ్‌నర్ గుజరాత్ జెయింట్స్‌ను నడిపించనుంది.

***టోర్నీ ఫార్మాట్..***

డబ్ల్యూపీఎల్‌లో మొత్తం ఐదు జట్లు డబుల్ రాబిన్ ఫార్మాట్‌లో తలపడనున్నాయి. లీగ్ దశలో ప్రతీ జట్టు తమ ప్రత్యర్థితో రెండేసి మ్యాచ్‌లు ఆడుతాయి. పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచిన టీమ్ నేరుగా ఫైనల్ మ్యాచ్ ఆడనుండగా.. రెండు, మూడో స్థానంలో నిలిచిన జల్లు ఎలిమినేటర్ ఆడుతాయి. ఇందులో గెలిచిన జట్టు ఫైనల్ చేరుతోంది. మొత్తం నాలుగు వేదికల్లో ఈ టోర్నీ జరగనుంది. వడోదరలోని కోటాంబి స్టేడియం, బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం, లక్నోలోని ఎకానా స్టేడియం, ముంబైలోని బ్రాబౌర్న్ స్టేడియం ఈ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

***ఫ్రీగా ఎలా చూడాలంటే..?***

డబ్ల్యూపీఎల్ 2025 సీజన్‌కు జియోసినిమా, స్పోర్ట్స్ 18 నెట్ వర్క్ అధికారిక బ్రాడ్‌కాస్టర్‌గా వ్యవహరిస్తున్నాయి. స్పోర్ట్స్ 18 ఛానెల్ పాటు జియోసినిమాలో ఈ మ్యాచ్‌లు ప్రత్యక్షప్రసారం కానున్నాయి. మొత్తం 8 భాషాల్లో కామెంట్రీ అందుబాటులో ఉండనుంది. జియోసినిమాలో ఈ మ్యాచ్‌లను ఉచితంగా వీక్షించవచ్చు. స్పోర్ట్స్ 18 ఛానెల్‌ను మాత్రం సబ్‌స్క్రిప్షన్ చేసుకోవాల్సి ఉంటుంది.

**ఐదు జట్ల వివరాలు: 1. ఆర్‌సీబీ**

స్మృతి మంధాన(కెప్టెన్), సబ్బినేని మేఘన, రిచా ఘోష్, ఎల్లిస్ పెర్రీ, జార్జియో వేర్‌హమ్, శ్రేయంక పాటిల్, ఆషా శోభనా, సోఫీ డివైన్, రేణుకా, జోషిత(రూ.10 లక్షలు,) రాఘవి బిస్త్(రూ.10 లక్షలు), జాగ్రవి పవార్(రూ. 10లక్షలు), ప్రేమ రావత్(రూ. 1.20 కోట్లు)

***2. ముంబై ఇండియన్స్***

అమంజోత్ కౌర్, అమేలియా కెర్, క్లో ట్రయాన్, హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), హేలీ మాథ్యూస్, జింటిమణి కలిత, నాట్ స్కివర్-బ్రంట్, పూజా వస్త్రాకర్,సైకా ఇషాక్,యాస్తికా భాటియా, షబ్నిమ్ ఇస్మాయిల్, ఎస్ సజన, అమన్‌దీప్ కౌర్, కీర్తన బాలకృష్ణన్,జి కమలిని(రూ.1.60కోట్లు), నాడిన్ డి క్లర్క్(రూ.30లక్షలు), అక్షితా మహేశ్వరి(రూ. 20 లక్షలు), సంస్కృతి గుప్తా(రూ. 10 లక్షలు)

***3. ఢిల్లీ క్యాపిటల్స్***

అలిస్ క్యాప్సే, అరుంధతి రెడ్డి, జెమిమా రోడ్రిగ్స్, జెస్ జోనాస్సెన్, మారిజానే కప్ప్, మెగ్ లానింగ్, మిన్ను మణి, రాధా యాదవ్, షఫాలీ వర్మ, శిఖా పాండే, స్నేహ దీప్తి, తానియా భాటియా, టిటాస్ సాధు, అన్నాబెల్ సదర్లాండ్, ఎన్. చరణి(రూ. 55 లక్షలు), నందిని కశ్యప్(రూ. 10 లక్షలు), సారా బ్రైస్(రూ. 10 లక్షలు), నికి ప్రసాద్(రూ.10 లక్షలు)

***4.యూపీ వారియర్స్***

అలిస్సా హీలీ, అంజలి సర్వాణి, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్, కిరణ్ నవ్‌గిరే, చమరి అతపత్తు, రాజేశ్వరి గయాక్‌వాడ్, శ్వేతా సెహ్రావత్, సోఫీ ఎక్లెస్టోన్, తహ్లియా మెక్‌గ్రాత్, బృందా దినేష్, పూనమ్ ఖేమ్నార్, సైమా థాకనా, సైమా థాకనా, అలానా కింగ్(రూ. 30 లక్షలు), అరుషి గోయెల్(రూ. 10 లక్షలు), క్రాంతి గౌడ్(రూ. 10 లక్షలు)

***5. గుజరాత్ జెయింట్స్***

ఆష్లీ గార్డ్‌నర్, బెత్ మూనీ, దయాళన్ హేమలత, హర్లీన్ డియోల్, లారా వోల్వార్డ్, షబ్నమ్ షకీల్, తనూజా కన్వర్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్, మేఘనా సింగ్, కష్వీ గౌతమ్, ప్రియా మిశ్రా, మన్నత్ కశ్యప్, సయాలీ సత్‌గారే, సిమ్రాన్ షేక్(రూ. 1.90 కోట్లు), డియాండ్రా డాటిన్(రూ. 1.70 కోట్లు), డేనియల్ గిబ్సన్(రూ. 30 లక్షలు), ప్రకాశిక నాయక్(రూ. 10 లక్షలు)

# ఆర్‌సీబీ కెప్టెన్‌గా రజత్ పాటిదార్!




ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) తమ కొత్త సారథిగా రజత్ పాటిదార్‌ను ఎంపిక చేసింది. టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మళ్లీ సారథ్య బాధ్యతలు చేపడుతాడని భావించినా.. అతను నిరాకరించడంతో కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసింది. ఈ మేరకు గురువారం సోషల్ మీడియా వేదికగా రజత్ పాటిదార్ తమ కొత్త కెప్టెన్ అని ప్రకటించింది.

విరాట్ కోహ్లీ అనంతరం ఫాఫ్ డుప్లెసిస్ ఆర్‌సీబీ సారథ్య బాధ్యతలు చేపట్టగా.. అతను ఐపీఎల్ 2024 సీజన్ వరకు జట్టులో కొనసాగాడు. కానీ ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్‌సీబీ అతన్ని వేలంలోకి వదిలేసింది. దాంతో కొత్త సారథిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఆర్‌సీబీకి ఏర్పడింది.

**సీనియర్లను కాదని..**

జట్టులో కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్ వంటి సీనియర్ ఆటగాళ్లున్నా.. ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ రజత్ పాటిదార్‌కే సారథ్య బాధ్యతలు అప్పగించింది. ఐపీఎల్ 2021లో అనూహ్యంగా ఆర్‌సీబీలోకి వచ్చిన రజత్ పాటిదార్ ఇప్పటి వరకు 27 మ్యాచ్‌లు ఆడి 34.74 సగటుతో 799 పరుగులు చేశాడు. మిడిలార్డర్‌లో కీలక బ్యాటర్‌గా మారాడు. ఆర్‌సీబీ తరఫున అద్భుత ప్రదర్శనతో గతేడాదే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు.

ఇప్పటి వరకు మూడు టెస్ట్‌లు, ఒక్క వన్డే మాత్రమే ఆడాడు. అంతర్జాతీయ టీ20ల్లో మాత్రం అతనికి అవకాశం దక్కలేదు. ఆర్‌సీబీ సారథ్య బాధ్యతలు చేపట్టిన 8వ ప్లేయర్‌గా రజత్ పాటిదార్ నిలిచాడు. 8 మంది కెప్టెన్లు మారినా ఆర్‌సీబీ ఇప్పటి వరకు టైటిల్ గెలవలేదు. 2009, 2016 సీజన్లలో ఫైనల్ చేరిన ఆ జట్టు తృటిలో టైటిల్ చేజార్చుకుంది.

***ఆర్‌సీబీ కెప్టెన్ల జాబితా ఇదే..***

- **రాహుల్ ద్రవిడ్(2008)**
- **కెవిన్ పీటర్సన్(2009) (తాత్కలిక సారథి)**
- **అనిల్ కుంబ్లే (2009-10)**
- **డానియల్ వెటోరీ: 2011-12**
- **విరాట్ కోహ్లీ 2011-2021, 2023(స్టాండ్ ఇన్ కెప్టెన్)**
- **షేన్ వాట్సన్: 2017(తాత్కలిక సారథి)**
- **ఫాఫ్ డుప్లెసిస్: 2022-24**

# ఆ విరామం.. నాకు కలిసొచ్చింది: శ్రేయస్ అయ్యర్




భారత జట్టుకు దూరంగా ఉండటమే తనకు కలిసొచ్చిందని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తెలిపారు. దేశవాళీ క్రికెట్ ఆడుతున్నప్పుడు మధ్యలో దొరికిన విరామంలో తన టెక్నిక్‌పై ఫోకస్ పెట్టానని, ముఖ్యంగా డ్రాప్-ఇన్ షాట్స్‌తో సింగిల్స్ తీయడం నేర్చుకున్నానని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. తొలి వన్డేలో విరాట్ కోహ్లీ మోకాలికి వాపు రావడంతో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన బ్యాటింగ్‌తో నెంబర్ 4స్థానాన్ని పదిలం చేసుకున్నాడు.

**దుమ్మురేపిన అయ్యర్..**

తొలి వన్డేలో 59 పరుగులు చేసిన అయ్యర్.. రెండో వన్డేలో 44 పరుగులు.. మూడో వన్డేలో 78 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ అనంతరం తన బ్యాటింగ్‌పై మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. దేశవాళీ క్రికెట్ సందర్భంగా ప్రతీ బంతి కట్, ఫుల్ షాట్స్ ఆడకుండా.. స్ట్రైక్ రొటేట్ చేయడం ఎంత ముఖ్యమో తెలుసుకున్నానని చెప్పాడు. ముఖ్యంగా శరీరానికి దగ్గరగా వచ్చే బంతులను సింగిల్స్‌గా మల్చడం సంతృప్తినిచ్చిందని చెప్పాడు.

'తొలి వన్డేలో వరుసగా రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత ధాటిగా ఆడి మూమెంటమ్ తీసుకురావాలనుకున్నాను. బంతిని క్లీన్‌గా హిట్ చేసే ప్రయత్నం చేశాను. నా బలాలను నమ్ముకొని పరుగులు రాబట్టే ప్రయత్నం చేశాను. రెండో వన్డేలో మ్యాచ్‌ను ముగించాలనే ఆలోచనతో బ్యాటింగ్ చేశాను. చివరి మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ అద్భుతమైన ప్లాట్‌ఫామ్ సెట్ చేశారు. అది నాకు ఉపయోగపడింది. అయితే ఈ మ్యాచ్‌లో నేను సెంచరీ చేస్తే బాగుండేది.

**నా టెక్నిక్‌ను మెరుగైంది..**

దేశవాళీ క్రికెట్ ఆడే సమయంలో దొరికిన విరామాన్ని నా టెక్నిక్‌ను మెరుగుపరుచుకునేందుకు ఉపయోగించుకున్నాను. ముఖ్యంగా డ్రాప్-ఇన్ షాట్స్‌తో సింగిల్స్ తీయడం నేర్చుకున్నాను. ఎప్పుడూ కట్స్, పుల్ షాట్స్ ఆడటం కాకుండా సింగిల్స్ తీయడం కూడా ముఖ్యమనే విషయాన్ని తెలుసుకున్నాను. శరీరానికి దగ్గరగా వచ్చే బంతులను సింగిల్స్‌గా మలుస్తుండటం నాకు సంతృప్తినిస్తోంది.

డ్రెస్సింగ్ రూమ్ అంతా మంచి జోష్‌లో ఉంది. జట్టులో ప్రతీ ఆటగాడు సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఈ సిరీస్‌ను గెలిచి ఛాంపియన్స్ ట్రోఫీకి ఈ ఉత్సాహాన్ని తీసుకెళ్లడం గొప్ప విషయం. ఈ మూడు వన్డేల్లో ప్రతీ ఆటగాడు ఎలా బాధ్యత తీసుకున్నారో చూడవచ్చు. కీలకమైన పరుగులు చేయడం.. వికెట్లు తీయడం చాలా ముఖ్యం. ఈ సిరీస్‌లో జట్టుగా మేం రాణించాం. టీమ్‌గా మరింత మెరుగయ్యేందుకు ప్రయత్నిస్తాం. సిరీస్‌లో ఉత్తమ ఫీల్డర్‌గా అవార్డును నేను పొందుతానని ఆశిస్తున్నాను. ఈ సిరీస్‌లో బెస్ట్ ఫీల్డర్ అవార్డ్ నాకే దక్కుతుందనే ఆశిస్తున్నాను.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి అంతా సెట్?!

## - టోర్నీలో ఆడనున్న 8 జట్ల ప్లేయర్లు వీరే




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. మంగళవారంతో తుది జట్టులో మార్పులు, చేర్పులకు ఐసీసీ ఇచ్చిన గడువు ముగిసింది. ఆటగాళ్లు గాయాల బారిన పడటం వల్ల భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ సహా పలు జట్లలో మార్పులు, చేర్పులు జరిగాయి. రెండుసార్లు ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా అత్యధికంగా 5మార్పులు చేసింది. టీమిండియా రెండు మార్పులతో బరిలోకి దిగుతోంది.

**రెండు గ్రూపులుగా జట్లు**

ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే 8జట్లను రెండు గ్రూపులు విభజించారు. ప్రతి గ్రూప్ నుంచి టాప్-2గా నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ ఉన్నాయి. గ్రూప్-బీలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, అఫ్గానిస్థాన్ ఉన్నాయి. మార్పుల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే 8జట్ల స్క్వాడ్‌లపై ఓ లుక్కేద్దాం.

### టీమిండియా

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్ మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ , రిషభ్ పంత్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్ దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ షమీ, అర్షదీప్ సింగ్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి

### *పాకిస్థాన్ జట్టు*

మొహమ్మద్ రిజ్వాన్ (కెప్టెన్), బాబర్ అజామ్, ఫకర్ జమాన్, కమ్రాన్ గులాం, సౌద్ షకీల్, తయ్యబ్ తాహిర్, ఫహీమ్ అష్రఫ్, ఖుష్దిల్ షా, సల్మాన్ అలీ ఆఘా, ఉస్మాన్ ఖాన్, అబ్రార్ అహ్మద్, హారిస్ రౌఫ్, మహ్మద్ హస్నైన్, నసీమ్ షా, షాహీన్ షా అఫ్రిదీ

### *న్యూజిలాండ్ జట్టు*

మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), మైకెల్ బ్రేస్ వెల్, మార్క్ చాప్ మన్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, టామ్ లాథమ్, డారిల్ మిచెల్, విల్ , గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, బెన్ సియర్స్, నాథన్ స్మిత్, కేన్ విలియమ్సన్, విల్ యంగ్

### *బంగ్లాదేశ్ జట్టు*

నజ్ముల్ హొస్సేన్ శాంటో (కెప్టెన్), సౌమ్య సర్కార్, తంజిద్ హసన్, తౌహిద్ హృదయ్, ముష్ఫికర్ రహీమ్, ఎండీ మహ్మదుల్లా, జాకర్ అలీ అనిక్, మెహదీ హసన్ మిరాజ్, రిషద్ హుస్సేన్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజర్ రెహమాన్, పర్వేజ్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, తంజిమ్ హసన్ సాకిబ్, నహిద్ రాణా

### *ఆస్ట్రేలియా జట్టు*

స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, అలెక్స్ క్యారీ, బెన్, నాథన్ ఎల్లీస్, జేక్ ఫ్రెజర్ మెక్‌గుర్క్, ఆరోన్ హార్డీ, ట్రావిస్ హెడ్, జోశ్ ఇంగ్లీష్, స్పెన్సర్ జాన్సన్, మార్నస్ లబుషేన్, గ్లెన్ మాక్స్ వెల్, తన్వీర్, మాథ్యూ షార్ట్, ఆడమ్ జంపా

### *ఇంగ్లాండ్ జట్టు*

జోస్ బట్లర్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, కార్స్, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, జామీ స్మిత్, లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, జో రూట్, సాకిబ్ మహ్మద్, ఫిల్ సాల్ట్, మార్క్ ఉడ్

### *అఫ్గానిస్థాన్ టీమ్*

హష్మతుల్లా షాహిది (కెప్టెన్), ఇబ్రహీం జద్రాన్, రహ్మానుల్లా గుర్బాజ్, సెదికుల్లా అటల్, రహ్మత్ షా, ఇక్రమ్ అలీఖిల్, గుల్బాదిన్ నయీబ్, అజ్మతుల్లా ఉమర్జాయ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, నాంగ్యాల్ ఖరోటి, నూర్ అహ్మద్, ఫజల్హాక్ ఫరూఖీ, ఫరీద్ మాలిక్, నవీద్ జద్రాన్

### *సౌతాఫ్రికా టీమ్*

టెంబా బవుమా (కెప్టెన్), టోనీ డి జోర్జీ, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, కేశవ మహారాజ్, మార్ క్రమ్, డేవిడ్ మిల్లర్, వియాన్ ముల్డర్, లుంగి ఎంగిడి, కగిసో రబాడ, ర్యాన్ రికెల్టన్, తబ్రేజ్ షంశీ, స్టబ్స్, వాన్ డెర్ డస్సెన్, కార్బిన్ బాష్

చైతన్యరథం

## బ్లో అప్



అనన్య నాగళ్ల

# ‘కోర్ట్..’నుంచి వస్తోన్న లవ్ సాంగ్



న్యాచురల్ స్టార్ నాని తన సొంత బ్యానర్‌పై ప్రొడ్యూస్ చేస్తున్న చిత్రం ‘కోర్ట్ –స్టేట్ వర్సెస్ ఏ నోబడి’. ఇప్పటికే షూటింగ్ ముగించుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది. పూర్తి కోర్టు డ్రామా మూవీగా రానున్న సినిమాను రామ్ జగదీష్ డైరెక్ట్ చేస్తున్నారు. ప్రియదర్శి ఈ సినిమాలో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ప్రేమికుల రోజు కానుకగా ఈ సినిమా నుంచి ఓ రొమాంటిక్ సాంగ్ రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే వెల్లడించారు. అయితే, తాజాగా ఈ పాటకు సంబంధించిన ప్రోమోను రిలీజ్ చేశారు. అజయ్ బుల్గనిన్ సంగీతం అందించిన ఈ సాంగ్ మెలోడీ ట్యూన్‌తో ప్రేక్షకులకు ఇన్‌స్టంట్‌గా కనెక్టవుతోంది. ఇక ఈ పాటను శుక్రవారం సాయంత్రం రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ సినిమాలో హర్ష్ రోషన్, శ్రీదేవి అపళ్ల, శివాజీ, సాయికుమార్, రోహిణి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. మార్చి 14న చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్టు చిత్ర యూనిట్ వెల్లడించింది.

# పట్టుబట్టి ‘శివుడ్ని’ చేశాడట



మంచు విష్ణు నటిస్తున్న ప్రెస్టీజియస్ మైథలాజికల్ మూవీ ‘కన్నప్ప’. టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న క్రేజీ చిత్రాల్లో ఇదొకటి. ఈ సినిమాను దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తుండగా మోహన్ బాబు అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇక సినిమాలో భారీ తారాగణం నటిస్తున్న సంగతి తెలిసిందే. వారిలో బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ కూడా ఉన్నారు. కన్నప్ప చిత్రంలో అక్షయ్ కుమార్ శివుడి పాత్రలో నటిస్తున్నాడు. సినిమా కోసం విష్ణు అండ్ టీమ్ ఆయన దగ్గరకు వెళ్ళినప్పుడు ఆయన ‘నో’ చెప్పాడట. ఒకటి కాదు రెండుసార్లు అక్షయ్ కుమార్ ఈ సినిమాకు నో చెప్పాడని.. అయితే, ఓ బాలీవుడ్ డైరెక్టర్ సూచనతో అక్షయ్ –కన్నప్ప మూవీలో నటించేందుకు ఒప్పుకున్నాడని మంచు విష్ణు తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈతరం ప్రేక్షకులకు శివుడిగా అక్షయ్ కుమార్‌నే చూపెట్టాలని తాను భావించానని.. అందుకే పట్టువదలకుండా అక్షయ్ కుమార్‌ను ఈ సినిమాలో నటించేందుకు ఒప్పించానని విష్ణు చెప్పాడు. ఇక ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, మోహన్‌బాబు వంటి స్టార్ క్యాస్ట్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 25న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతుంది.

# ఫౌజీ సెట్స్‌పైకి ఖేర్..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే దర్శకుడు మారుతి డైరెక్షన్‌లో ‘ది రాజా సాబ్’ చిత్రంలో నటిస్తున్న ప్రభాస్, మరో డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలోనూ మరో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు ఫౌజీ అనే టైటిల్ పెట్టనున్నట్టు తెలుస్తోంది. ఇక ఈ సినిమాను పీరియాడిక్ వార్ అండ్ లవ్ స్టోరీగా దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్నాడు. అయితే, ఈ సినిమాలో ప్రభాస్ ఓ సైనికుడి పాత్రలో నటిస్తున్నాడని తెలుస్తోంది. కాగా, తాజాగా ఫౌజీ మూవీలోని ప్రభాస్ లుక్ రివీలైంది. ఈ సినిమాను పాన్ ఇండియా మూవీగా దర్శకుడు హను రాఘవపూడి రూపొందిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ కూడా ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు. దీనికి సంబంధించి ఆయన తాజాగా ఫౌజీ సెట్స్‌లో జాయిన్ అయ్యారు. ఫౌజీ సెట్స్‌నుంచి అనుపమ్ ఖేర్ కొన్ని ఫోటోలను తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్ట్ చేశారు. ఇందులో ప్రభాస్, దర్శకుడు హను రాఘవపూడి, డీవోపీ సుదీప్ చటర్జీ కూడా ఉన్నారు. దీంతో ప్రభాస్ అభిమానులు ఈ ఫోటోలను నెట్టింట వైరల్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# తండేల్.. వాట్ నెక్స్ట్?



అక్కినేని నాగచైతన్య నటించిన లేటెస్ట్ మూవీ ‘తండేల్’ ఇటీవల విడుదలై బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాను దర్శకుడు చందూ మొండేటి డైరెక్ట్ చేయగా అందాల భామ సాయిపల్లవి హీరోయిన్‌గా నటించింది. సినిమా పూర్తి లవ్ స్టోరీగా ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విజయం సాధించింది.

ఇక ఈ సినిమాతో నాగచైతన్య తన కెరీర్‌లోనే హయ్యెస్ట్ కలెక్షన్స్ సాధించాడు. తండేల్ త్వరలోనే రూ.100 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇవ్వనుంది. అయితే, ఇప్పుడు నాగచైతన్య నెక్స్ట్ ఎలాంటి సినిమాతో వస్తాడా? అనేది హాట్ టాపిక్‌గా మారింది. తండేల్ ఇచ్చిన బూస్ట్‌తో చైతూ తన నెక్స్ట్ మూవీని చాలా జాగ్రత్తగా సెలెక్ట్ చేసుకోవాలని చూస్తున్నాడు. అంతేగాక, తండేల్‌లాంటి లవ్ స్టోరీ ఏకంగా తన కెరీర్ బెస్ట్ కలెక్షన్స్ రాబట్టినప్పుడు సరైన కథను సెలెక్ట్ చేసుకుంటే, చైతూ ఇలాంటి వసూళ్లు ముస్ముందు కూడా చూడొచ్చని అభిమానులు సూచిస్తున్నారు. మరి చైతూనుంచి ‘తండేల్’ తర్వాత నెక్స్ట్ ఏం రాబోతుందో వేచి చూడాలి.



# వైజాగ్‌కు ‘కింగ్‌డమ్’?

విజయ్ దేవరకొండ నటిస్తున్న లేటెస్ట్ మూవీ కింగ్‌డమ్ ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న సినిమా టైటిల్, టీజర్ ఇప్పటికే రిలీజైంది, ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్సూ దక్కించుకుంది. ఇక ఈ సినిమాలో విజయ్ దేవరకొండ లుక్స్ మొదలుకొని, ఆయన పర్ఫార్మెన్స్‌ను చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఉన్నారు.

సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం సినిమా లాస్ట్ షెడ్యూల్‌ను వైజాగ్‌లో ప్లాన్ చేసేందు కు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. ఈ క్రమంలోనే విజయ్ దేవరకొండ తాజాగా వైజాగ్‌లో అడుగుపెట్టాడు. ఈ షెడ్యూల్‌తో మూవీ షూటింగ్ కంప్లీట్ అవుతుందని చిత్ర యూనిట్ చెబుతోంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న చిత్రంపై అంచనాలు నెక్స్ట్ లెవెల్‌కు చేరాయి. ఇక ఈసినిమాలో అందాలభామ భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్‌గా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# ఆ కల ఇంకా నెరవేరలేదు

మలయాళ సినిమాలో నటించాలన్న తన కల ఇంకా నెరవేరలేదని మీనాక్షి చౌదరి అన్నారు. కానీ, మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ సరసన నటించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తన కొత్త సినిమా ‘సంక్రాంతికి వస్తున్నాం’ మంచి విజయం అందుకున్న సందర్భంగా ఓ మీడియా సంస్థతో జరిగిన చిట్ చాట్‌లో ఆమె పలు విశేషాలు పంచుకున్నారు. తాను కలిసి నటించిన హీరోల గురించి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ సంగతులు ఆమె మాటల్లోనే..

‘మలయాళ ఇండస్ట్రీ వాళ్ల పని విధానం పూర్తి భిన్నంగా ఉంటుంది. వర్కింగ్ స్టైల్ నన్ను ఆకర్షిస్తుంటుంది. నేను ఇంకా లక్కడ సినిమాలు చేయకపోయినా దుల్కర్‌తో కలిసి ‘లక్కీ భాస్కర్’లో నటించడం ఆనందంగా ఉంది. ఎప్పుడూ ప్రతి సన్నివేశాన్ని ఇంకాస్త బెటర్‌గా చేయాలనుకుంటాడు దుల్కర్.

ఆయననుంచి నేను నేర్చుకున్నది అదే. తెలుగులో తన సినిమాలకు తనే డబ్బింగ్ చెప్పడం విశేషం. అదే స్ఫూర్తితో సంక్రాంతికి వస్తున్నాం’లోని నా పాత్రకు నేనే డబ్బింగ్ చెప్పా, ‘లక్కీ భాస్కర్’లో తల్లి పాత్ర కావడంతో ప్రేక్షకులు నన్ను అంగీకరిస్తారో లేదోనని కాస్త టెన్షన్ పడేదాన్ని. కానీ సుమతి పాత్రను ఆడియన్స్ బాగా ఆదరించారు’.